


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 77

బుధవారం | 10 జనవరి 2024 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ ఛతుర్దశి రా.7.43, మూల రా.7.37 వ్యర్థం రా.6.07 నుండి 7.39 వరకు తిరిగి తె.4.57 నుంచి 6.30
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.11.48 నుంచి 12.32 వరకు

## విధేయతతో ఉండండి

# దూకుడు వద్దు



2 లో

● అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ తేదీ సమీపిస్తోన్న వేళ ● మంత్రులకు మోడీ సూచనలు ● పార్టీ గౌరవాన్ని పెంచేలా నేతలు మసలుకోవాలని హితవు

ఉత్తర్రపదేశ్ లోని అయోధ్య ఆలయంలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సమయంలో మంత్రులకు ప్రధాని మోదీ పలు కీలక సూచనలు చేశారని తెలుస్తోంది. గత కేబినెట్ సమావేశంలో ఈ ప్రస్తావన వచ్చిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మంత్రులంతా విధేయతా, భక్తిభావంతో మసలుకోవాలని, దుందుడుకు ప్రవర్తనకు దూరంగా సంయమనంతో వ్యవహరించాలని మోదీ పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం వేళ.. ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. పార్టీ గౌరవం ఇనుమడింపజేసేలా నడుచుకోవాలన్నారు.

## చంద్రుడిపైకి అమెరికా

# ల్యాండర్ విఫలం


● నిర్దేశిత క్రమంలో పనిచేయని ల్యాండర్ థ్రస్టర్లు
● ఇంధన లీక్ కారణని తెలిపిన ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ
● ప్రస్తుతం పునఃసమీక్షించే పనిలో ఉన్నట్లు వెల్లడి

అమెరికా నుంచి దాదాపు 50 ఏళ్ల తర్వాత చందమామపైకి ఒక ల్యాండర్ పంపాలని చేసిన ప్రయోగం దాదాపు విఫలమైంది! పెరిగ్రిన్ వ్యోమనౌకను చంద్రుడిపై దింపాలని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని విరమించుకుంటున్నట్లు దాన్ని అభివృద్ధి చేసిన ప్రైవేటు కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ ప్రకటించింది.



2 లో

## ఇండోనేషియాను కుదిపేసిన భారీ భూకంపం



2 లో

● టలౌడ్ ద్వీపంలో 6.7 తీవ్రతతో భూకంపం ● భూమికి 80 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ● దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోగా, 200 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు ● న్యూ ఇయర్ రోజున జపాన్‌లో పెను నష్టం

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● 31 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 32 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● ఒకానొక సమయంలో 72 వేల ● పాయింట్లను అధిగమించిన సెన్సెక్స్

## ఓ సంస్థ లబ్ధి కోసమే ఫార్ములా ఈ రేసింగ్




3 లో

● తెలంగాణకు ఎలాంటి ఉపయోగం లేదు ● సెక్రటేరియేట్ బిజినెస్ రూల్స్ ప్రకారం ఈ-రేస్‌కు అనుమతి లేదు ● గత ప్రభుత్వ తప్పిదాలను కచ్చితంగా సరిచేస్తాం ● ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు నోటీసులు ● తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు ● ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## అది మోసాల

# యాత్ర



2 లో

● రాతియుగం వైపు వెళతారా... నాతో స్వర్ణయుగం వైపు వస్తారా? ● నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో రా కదలిరా సభ ● జనసునామీ చూసి తాడేపల్లి పిల్లి వణుకుతోందని వ్యంగ్యం ● అనర్హులను అందలం ఎక్కించి బాధలు పడుతున్నామని వెల్లడి ● వచ్చే ఎన్నికలతో అందరి కష్టాలు తీరతాయని స్పష్టీకరణ ● ఆళ్లగడ్డ బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

వైసీపీ మంత్రులది సామాజిక యాత్ర కాదని, మోసాల యాత్ర అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. వైసీపీది రాతియుగమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రజలపై భస్మాసురుడి హస్తం పెట్టాడని మండిపడ్డారు. స్వర్ణయుగం వైపు నడుస్తారో..రాతి యుగం వైపు నడుస్తారో ఆలోచించాలని ప్రజలను చంద్రబాబు కోరారు. నందికొట్కూరులో విత్తనాల సరఫరా యూనిట్‌ను, ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పార్కును జగన్ ధ్వంసం చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పెట్టుబడులకు తెలంగాణ

# సానుకూలం

● రాష్ట్రం అత్యంత అనుకూలమైన ప్రాంతం ● ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారాలు ● పెట్టుబడులు పెడితే సర్కారు అన్ని విధాల అండ ● కంపెనీల విస్తరణకు బోలెడు అవకాశాలు ● రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీతో సీఎం చర్చలు



3 లో

పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం అత్యంత అనుకూలమైన ప్రాంతం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సులువైన పారిశ్రామిక పాలసీని అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

### అంతా ఇంతే!




అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఆయనలో అయిపోవాలని శపిస్తారేమో సార్

## ఓటమి భయంతోనే వైసీపీ

# దొంగ ఓట్ల అక్రమాలు

● వాలంటీర్లను విధుల్లో ఉంచి ఎన్నికలను అపహాస్యం చేస్తారా? ● మీడియాతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి కేంద్ర ఎన్నికల సంఘానికి ఓటరు జాబితా అక్రమాలపై ఫిర్యాదు



3 లో

ఓటరు జాబితాలో ఎప్పుడూ లేనన్ని అవకతవకలు చోటు చేసుకున్నాయి. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది..అది చూసే దొంగఓట్లు చేర్చుతున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో

# సత్తా చాటుదాం

● కాంగ్రెస్ వారిని బూటకపు వాగ్దానాలు ● కెసిఆర్ తోనే తెలంగాణకు న్యాయం ● ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదు ● సీఎం అనే రెండక్షరాల కన్నా కేసీఆర్ అనే మూడు అక్షరాలే పవర్ ఫుల్ ● భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



3 లో

## మంత్రి పొంగులేటికి 'సూర్య' అభినందనలు



ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించి రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖలకు మంత్రిగా నియమించబడ్డ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించిన నేటి దినపత్రిక సూర్య అధినేత నూకారపు సూర్యప్రకాశ రావు



## దొంగ ఓట్లపై ఫిర్యాదు చేసేందుకు వెళుతూ దొంగ ఓటరును వెంట తీసుకెళ్లారు

కేంద్ర ఎన్నికల సంఘం ఇవాళ విజయవాడలో నిర్వహించిన సమావేశానికి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఏపీలో ఓట్ల అక్రమాలు జరుగుతున్నాయని సీఈసీకి ఫిర్యాదు చేశారు. వారివెంట తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి కూడా దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో, ఏపీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో స్పందించారు. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి, శాసనసభకు రానటువంటి ప్రధాన ప్రతిపక్ష నేత ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం వద్దకు వెళ్లి కొన్ని విషయాలు వివరించారు. ఆ సమావేశం అనంతరం వారు బయటికి వచ్చి వైసీపీని విమర్శిస్తూ మాట్లాడారు. మేం (వైసీపీ) అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నామని, దొంగ ఓట్లను ప్రోత్సహిస్తున్నామని ఆరోపణలు చేశారు. చాలా చిత్రమైన విషయం ఏమిటంటే... చంద్రబాబు ఈ సమావేశానికి... ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీని మోసం చేసి, డబ్బు తీసుకుని టీడీపీకి ఓటేసిన తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవిని వెంటబెట్టుకుని వెళ్లారు. దొంగ ఓట్లపై ఫిర్యాదు చేయడానికి దొంగ ఓటరును వెంటబెట్టుకుని వెళ్లారు. ఇది ఎంత దుర్మార్గమో నాకు అర్థం కావడంలేదు.
వైసీపీలో ఫ్యాన్ గుర్తుపై గెలిచి, మొన్న జరిగిన శాసనమండలి ఎన్నికల్లో టీడీపీకి అమ్ముడుపోయి, చంద్రబాబు చెప్పిన మేరకు టీడీపీకి ఓటేసిన శ్రీదేవి వంటి వారిని వెంటబెట్టుకుని వెళ్లి మాపైనే ఫిర్యాదు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్నట్టుగా నటిస్తున్నారు.

# చంద్రుడిపైకి అమెరికా ల్యాండర్ ప్రయోగం విఫలం!

**● నిర్దేశిత క్రమంలో పనిచేయని ల్యాండర్ థ్రస్టర్లు ● ఇంధన లీక్ కారణని తెలిపిన ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ ● ప్రస్తుతం పునఃసమీక్షించే పనిలో ఉన్నట్లు వెల్లడి**



వాషింగ్టన్: అమెరికా నుంచి దాదాపు 50 ఏళ్ల తర్వాత చందమామపైకి ఒక ల్యాండర్ పంపాలని చేసిన ప్రయోగం దాదాపు విఫలమైంది! పెరిగ్రిన్ వ్యోమనౌకను చంద్రుడిపై దింపాలని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని విరమించుకుంటున్నట్లు దాన్ని అభివృాద్ధి చేసిన ప్రైవేటు కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ ప్రకటించింది. ఈ మిషన్ లక్ష్యాలను ప్రస్తుతం పునఃసమీక్షించే పనిలో ఉన్నట్లు వెల్లడించింది.
ఇంధన లీక్ కారణంగా వ్యోమనౌక కీలక ప్రొపెల్లెంట్‌ను కోల్పోయిందని ఆ సంస్థ తెలిపింది. సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి పెరిగ్రిన్‌ను నింగిలోకి ప్రయోగించిన విషయం తెలిసిందే. ఏడు గంటల తర్వాత ఈ వ్యోమనౌకలో ఇబ్బంది తలెత్తింది. ల్యాండర్‌కు సంబంధించిన సౌరఫలకం.. సూర్యుడికి అభిముఖంగా లేదని ఇంజినీర్లు గుర్తించారు. ప్రొపెల్లెంట్ కోల్పోవడం వల్లే ఈ సమస్య తలెత్తినట్లు వెల్లడించారు. దీనివల్ల పెరిగ్రిన్ బ్యాటరీల ఛార్జింగ్ కోసం కావాల్సిన విద్యుదుత్పత్తి జరగడం లేదని చెప్పారు. బ్యాటరీల సమస్యను ఎట్టకేలకు శాస్త్రవేత్తలు పరిష్కరించారు. కానీ, ప్రొపెల్లెంట్ కోల్పోవడం వల్ల తలెత్తిన అసలు సమస్యను మాత్రం సరి చేయలేకపోయామని వెల్లడించారు.
పెరిగ్రిన్ దిశను సమయానుకూలంగా మార్చే యాటిట్యూడ్ కంట్రోల్ సిస్టమ్‌లోని థ్రస్టర్లు ఇంధన లీక్ కారణంగా నిర్దేశిత క్రమంలో పనిచేయడం లేదని ఆస్ట్రోబోటిక్ ప్రకటించింది. అవి గరిష్ఠంగా మరో 40 గంటలు మాత్రమే పనిచేసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఆ తర్వాత సూర్యుడికి అభిముఖంగా వ్యోమనౌక దిశను మార్చడం కుదరదని.. ఫలితంగా విద్యుదుత్పత్తి నిలిచిపోతుందని వివరించింది. ఆలోపే పెరిగ్రిన్‌ను చంద్రుడికి వీలైనంత దగ్గరగా తీసుకెళ్లడమే తమ ప్రస్తుత లక్ష్యమని వెల్లడించింది. అంటే చంద్రుడిపైకి చేరుకోవాలన్న లక్ష్యం దాదాపు విఫలమైనట్లే!
పెరిగ్రిన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు ఆస్ట్రోబోటిక్‌తో.. అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా ఒప్పందం కుదుర్చుకుంది.
ఈ వ్యోమనౌక ఎత్తు ఆరు అడుగులు. ఇందులో.. జాబిల్లిపై నీటి తీరుతెన్నులను శోధించే పెరిగ్రిన్ అయాన్ మాస్ స్పెక్ట్రోమీటర్ సహా పలు సైన్స్ పరికరాలు ఉన్నాయి. ఇంకా అనేక వస్తువులను భూమి నుంచి మోసుకెళ్లింది.
వాటిలో.. ఎవరెస్టు పర్వతం నుంచి సేకరించిన రాతి తునక, చిన్న రోవర్లు, మెక్సికోకు చెందిన చక్రాల రోబోలు, వికీపీడియా ప్రతి, ఒక బిట్‌కాయిన్, కొన్ని ఫొటోలు, డ్రాయింగ్స్, ఆడియో రికార్డింగ్‌లు ఉన్నాయి. అమెరికా మాజీ అధ్యక్షులు జాన్ ఎఫ్ కెనెడీ, జార్జ్ వాషింగ్టన్, ఐజన్‌హోవర్, స్టార్ ట్రెక్ టీవీ ధారావాహిక సృాష్టికర్త జీన్ రాడన్‌బెర్రీ, ప్రముఖ సైన్స్ కాల్పనిక సాహిత్య రచయిత ఆర్థర్ సి క్లార్క్‌కు సంబంధించిన అవశేషాలు, డీఎన్ఏనూ ఈ వ్యోమనౌక వెంట తీసుకెళ్లింది.

## రాష్ట్ర చరిత్రలో ప్రజాసంకల్ప యాత్ర నిలిచిపోతుంది



అమరావతి : వైయస్ జగన్ ప్రజాసంకల్ప యాత్రకు నేటికి ఐదేళ్ళు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. వేడుకలకు మంత్రి జోగి రమేష్, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు చంద్రశేఖరరెడ్డి, పార్టీ అధికార ప్రతినిధులు నారాయణమూర్తి, కాకుమాను రాజశేఖర్, పలువురు పార్టీ నేతలు, కార్పోరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ వైయస్ జగన్ చేసిన పాదయాత్ర రాష్ట్ర చరిత్రని తిరగరాసిందన్నారు. ప్రజాసంకల్పయాత్రతో జగన్ ప్రజలతో మమేకం అయ్యారు. ప్రజాసమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి మార్గం చూపారన్నారు. నాలుగు సంవత్సరాల పది నెలల్లో ఎన్నో అద్భుతమైన పథకాలను జగన్ అమలు చేశారని తెలియచేశారు. వైయస్ జగన్ బటన్ నొక్కి అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందేలా చేస్తున్నారని వివరించారు. ఆయా పథకాల ద్వారా ప్రతి ఇంట్లోనూ సంక్షేమం అందుతోందని తెలిపారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం రాష్ట్రంలో అమలవుతోందని, ప్రతి గ్రామంలోనూ ప్రజల వద్దకే పరిపాలన చేరిందని తెలియచేశారు. జనరల్ స్థానాలలో సైతం బీసీలు, ఎస్సీ ఎస్టీ మైనారిటీ లకు అవకాశం కల్పించారని తెలిపారు. వైయస్ జగన్ ప్రజల గుండెల్లో ఉన్నందున ఓడించటానికి అన్ని పార్టీలు ఏకమై వస్తున్నాయని అయితే వాటి ఆటలు సాగవని తెలియచేశారు. యుద్ధంలోకి రాకముందే చంద్రబాబు అస్త్రసన్యాసం చేశారని ఎద్దేవా చేశారు. ఎల్లోమీడియాలో అడ్డగోలుగా వార్తలు రాయించుకున్నా కూడా వైయస్ జగన్ ను ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్ర రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి ఏ మార్గాన్ని చూపిందన్నారు.

# విధేయతతో ఉండండి..దూకుడు వద్దు

**● అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ తేదీ సమీపిస్తోన్న వేళ ● మంత్రులకు మోడీ సూచనలు ● పార్టీ గౌరవాన్ని పెంచేలా నేతలు మసలుకోవాలని హితవు**



అయోధ్య ..ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య ఆలయంలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సమయంలో మంత్రులకు ప్రధాని మోదీ పలు కీలక సూచనలు చేశారని తెలుస్తోంది. గత కేబినెట్ సమావేశంలో ఈ ప్రస్తావన వచ్చిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.
మంత్రులంతా విధేయతా, భక్తిభావంతో మసలుకోవాలని, దుందుడుకు ప్రవర్తనకు దూరంగా సంయమనంతో వ్యవహరించాలని మోదీ పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం వేళ.. ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. పార్టీ గౌరవం ఇనుమడింపజేసేలా నడుచుకోవాలన్నారు. తమ నియోజకవర్గాల్లో సామరస్యపూరిత వాతావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని కోరారు. రామాలయ ప్రారంభోత్సవం తర్వాత తమ నియోజకవర్గాలకు చెందిన ప్రజలు అయోధ్యను సందర్శించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రులకు సూచించారు.
జనవరి 22న అయోధ్య భవ్య రామమందిరంలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠాపన జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ( )తో పాటు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, వేలాది మంది సాధువులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో భక్తులు తరలిరానున్నారు. అందుకోసం అధికారులు తగిన ఏర్పాటు చేస్తున్నారు.

## కేశినేని భవన్‌కు ఉన్న చంద్రబాబు ఫ్లెక్సీలు, ఫొటోల తొలగింపు



విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నానికి ఈసారి టికెట్ లేదని పార్టీ అధిష్ఠానం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేశినేని నాని తీవ్ర అసంతృాప్తికి గురయ్యారు. ఆయన కూతురు కేశినేని శ్వేత టీడీపీ కార్పొరేటర్ పదవికి రాజీనామా చేశారు. కేశినేని నాని కూడా లోక్ సభ స్పీకర్ ను కలిసి తన రాజీనామా లేఖను అందజేస్తానని చెప్పారు. స్పీకర్ అపాయింట్ మెంట్ ను కోరానని తెలిపారు. ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తానని చెప్పారు. ఢిల్లీకి చేరుకోవడానికి ఒక ఫ్లైట్ మిస్సయితే మరో ఫ్లయిట్ ఉంటుందని... అది కూడా లేకపోతే ప్రైవేట్ జెట్ లో వెళ్లొచ్చని నాని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. దీంతో, ఆయన పార్టీ మారబోతున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. మరోవైపు, విజయవాడలోని కేశినేని భవన్ వద్ద టీడీపీ అధినేత చంద్రబాబు ఫ్లెక్సీలు, ఫొటోలను తొలగించారు.

# అది మోసాల యాత్ర

**● రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం రావాలి ● జగన్ పాలనలో ఎవరికి రక్షణ లేదు ● ఆళ్లగడ్డ బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు**




నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నుంచి ' సూర్య ' ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ మంత్రులది సామాజిక యాత్ర కాదని, మోసాల యాత్ర అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. వైసీపీది రాతియుగమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రజలపై భస్మాసురుడి హస్తం పెట్టాడని మండిపడ్డారు. స్వర్ణయుగం వైపు నడుస్తారో..రాతి యుగం వైపు నడుస్తారో ఆలోచించాలని ప్రజలను చంద్రబాబు కోరారు. నందికొట్కూరులో విత్తనాల సరఫరా యూనిట్‌ను, ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పార్కును జగన్ ధ్వంసం చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 325 కోట్లతో జైన్ ఇరిగేషన్‌ను స్థాపించాను. 15 నెలల్లో ఓర్వకల్లు ఎయిర్ పోర్టును పూర్తి చేసిన ఘనత టీడీపీదే. 6 వేల కోట్లతో ఓర్వకల్లులో ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్కు ఏర్పాటు చేశాను. జగన్ స్నేక్ లా కుట్టి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. రాయలసీమను రత్నాల సీమ కావాలని ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మిస్తే నిరుద్యోగం సమస్య ఉండదు. టీడీపీ అధికారంలోకి రాగానే అలగనూరును పూర్తి చేస్తాను. ఎన్ఎసీజీ భద్రతతో అంగళ్ల దగ్గర పర్యటిస్తుంటే నేను దాడి చేశానని నాపై కేసు పెట్టారు. రాయలసీమకు నీరు ఇవ్వాలని ముచ్చుమర్రి లిఫ్ట్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశాను. సీమకు నీళ్లు ఇవ్వని జగన్ రాయలసీమ ద్రోహి. 350 టీఎంసీలు రాయలసీమకు ఇవ్వాలని నా కల. గోదావరి నీళ్లు బానకచెర్ల హెడ్ రెగ్యులేటర్ తీసుకురావాలని నా ఆలోచన. గోదావరి నీళ్లు బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్ కు తీసుకొచ్చి అక్కడ నుంచి రాయలసీమకు తరలిస్తే సీమ సస్యశ్యామలం అవుతుంది. భూమి పాసు పుస్తకాలపై జగన్ బొమ్మలు. జగన్ బొమ్మల పిచ్చోడు. మీ ఆస్తికి మీరే వారసులు. కానీ జగన్ భూ రికార్డులు తారుమారు చేసి భూములు కొట్టేయాలని చూస్తున్నాడు. ఆటో మొబెల్ హబ్ గా చేయాలని చూశాను. కడపలో స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేస్తాను. నిరుద్యోగంలో మనం చివర్లో ఉన్నాం. మూడు నెలలు టీడీపీ జనసేన జెండాలు పట్టి జన చైతన్యం తీసుకురండి. మీ భవిష్యత్తుకు నాది గ్యారెంటీ. వైసీపీ ఎమ్మెల్యేలు దోపిడీ దొంగలుగా మారారు. జగన్ పాలనలో అన్ని వర్గాలు నాశనమయ్యాయని చంద్రబాబు విమర్శించారు.



**జగన్ పాలనలో ఎవరికి రక్షణ లేదు :** బీసీ బిడ్డను పెట్రోలు పోసి తగల బెట్టారు. నంద్యాలలో అబ్దుల్ సలాం వేధింపులు తాళలేక రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకుంటే జగన్ కనీసం పరామర్శించలేదు. జగన్ పాలనలో ఎవరికి రక్షణ లేదు. సామాజిక కేటరైజేశన్ ను ప్రధాని కూడా సమర్థించారు. జనం వదిలిన బాణం ఎక్కడ తిరుగుతోంది. వైఎస్ రాజశేఖరరెడ్డి నా మిత్రుడు. గతంలో ఇద్దరు కలసి తిరిగాం. 1983లో రాజకీయ విరోధులం అయ్యాం. వైఎస్ రాజశేఖరరెడ్డి, వివేకానంద రెడ్డి రామలక్ష్మనులుగా ఉండేవారు. సునీత తన తండ్రిని చంపారని కేసులు పెట్టారు. షర్మిల రాజ శేఖర్ రెడ్డిని చంపారని కేసులు పెట్టినా ఆశ్చర్య పోవాల్సిందే. రిలయన్స్ వాళ్లు చంపారని రిలయన్స్ ఆస్తులపై దాడులు చేయించారు. ఆ తర్వాత నన్ను విమర్శించారు. ఇప్పుడు వాళ్ళకు కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి మంచి నగరంగా తీర్చుదిద్దుతా. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొచ్చే బాధ్యత నాది. అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించి ఉద్యోగాలు తీసేస్తాడంట. మీరేమీ భయపడకండి. మీకు అండగా ఉంటానని భరోసా ఇస్తున్నా. పాన్యం ఎమ్మెల్యే జగన్నాథ గట్టును కొల్లగొట్టారు. నంద్యాల సండే ఎమ్మెల్యే హైవేను మార్చేసి తన భూముల ధరలు పెంచుకున్నాడు. శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వెంచర్ల రెడ్డిగా మారారు డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజేందర్నాథ్ రెడ్డి పాత సినిమాల్లో నాగభూషణం లాగా పిట్ట కథలు చెప్పి జనాన్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఇలాంటి వాళ్లు ప్రజలకు అవసరమా? అని అన్నారు.
**పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తా :** టీడీపీ అధికారంలో రాగానే ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తా. రా కదలిరా ప్రోగ్రాంకు వచ్చిన జనాన్ని చూస్తుంటే 25 ఏళ్ల క్రితం ఆళ్లగడ్డలో జరిగిన బహిరంగ సభ గుర్తుకొస్తుంది.

## ఇండోనేషియాను కుదిపేసిన భారీ భూకంపం



ఇటీవల తరచూ సంభవిస్తున్న భూకంపాలతో అతలాకుతలం అవుతున్న ఇండోనేషియాను భూకంపం మరోమారు కుదిపేసింది. టలౌడ్ ద్వీపంలో ఈ ఉదయం 6.7 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ కారణంగా సంభవించిన ఆస్తి, ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. జాతీయ భూకంప కేంద్రం (ఎన్‌సీఎస్) ప్రకారం భూకంపం భూమి ఉపరితలానికి 80 కిలోమీటర్ల లోతులో సంభవించింది. ఇదిలావుంచితే, నూతన సంవత్సరం ప్రారంభం రోజున జపాన్‌లో 7.6 తీవ్రతతో సంభవించిన భూకంపం పెను నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోగా, 200 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. గత ఎనిమిదేళ్లలో జపాన్లో సంభవించిన భారీ భూకంపాల్లో ఇదొకటి.

## దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా కొనసాగించాలి



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : మతం మారినా ఏమాత్రం మారని దుర్భర పరిస్థితుల మధ్య బతుకుతున్న దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కొనసాగించాలని దళిత క్రిస్టియన్లను ఎస్సీ కులాల్లో చేర్చాలన్న అంశంపై జాతీయ స్థాయిలో ఏర్పాటైన జస్టిస్ బాలక్రిష్ణన్ కమిషన్ ను కలిసి విజ్ఞప్తి చేసామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. రాష్ట్రంలో ఎస్సీల అభివృాద్ధి కోసం చేపడుతున్న పథకాలను కమిషన్ ఈ సందర్భంగా ప్రశంసించిందని తెలిపారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా ఇవ్వాలన్న విషయంగా ఏర్పాటైన జస్టిస్ కేజీ బాలక్రిష్ణన్ ఇద్దరు సభ్యులతో కూడిన కమిషన్ మంగళవారం రాష్ట్రానికి వచ్చి రాష్ట్ర సచివాలయంలో విచారణ చేపట్టింది. మంత్రి నాగార్జున కమిషన్ ను కలిసి దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు. నవరత్నాలు, ఇతర పథకాల ద్వారా గత ఐదేళ్ల కాలంలో 1 కోటీ 23 లక్షలా 11 వేల 910 మంది ఎస్సీ లబ్దిదారులకు రూ.57 వేలా 828 కోట్ల రుపాయలను అందించడం జరిగిందని తెలిపారు. ఇది కాకుండా గడచిన ఐదేళ్ల కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ (ఎస్సీ కాంపొనెంట్) ద్వారా రూ.62 వేలా 270 కోట్ల రుపాయలను ఎస్సీల సంక్షేమం కోసం ఖర్చు చేసామని వెల్లడించారు. **క్రిస్టియన్లుగా మారిన దళితులకు ఎస్సీ హోదా :** ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ఎస్సీ కుటుంబాలకు సాయం అందించడంలోనూ, ఎస్సీ విద్యార్థులకు అత్యధికంగా పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులు మంజూరు చేయడంలోనూ, భారీ సంఖ్యలో ఎస్సీ మహిళా గ్రూపులకు ఆర్థిక సహాయం అందించడంలోనూ ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని గతంలో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం జరిగిందని ఆయన గుర్తు చేసారు. ప్రస్తుతం రాష్ట్రంలో 59 కులాలు షెడ్యూల్ కులాల జాబితాలో ఉన్నాయని చెప్పారు. ఎస్సీలుగా సమాజంలో వివక్షకు గురవుతున్న పరిస్థితుల్లో సామాజిక మార్పు కోసం ఎస్సీలు మతం మారారని అభిప్రాయపడ్డారు. మతం మారినా కూడా ఎస్సీల జీవన స్థితిగతులు మారని నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో ఇప్పటి వరకూ సిక్కుమతం, బౌద్ధ మతంలోకి మారిన ఎస్సీలను మళ్లీ ఎస్సీ కులాల్లో కొనసాగించడం జరిగిందని నాగార్జున వెల్లడించారు. అదే విధంగా క్రిస్టియన్ మతం లోకి మారిన దళితులను కూడా ఎస్సీలుగా కొనసాగించాలని కోరామన్నారు. అవే దీన పరిస్థితుల మధ్య బతుకుతున్న ఎస్సీల బతుకుల్లో, వారి జీవన విధానాల్లో, సాంప్రదాయాల్లో ఏ మాత్రం మార్పు రాలేదని తమ ప్రభుత్వం గుర్తించడం జరిగిందని తెలిపారు.

# ఓటమి భయంతోనే వైసీపీ దొంగ ఓట్ల అక్రమాలు

**● వాలంటీర్లను విధుల్లో ఉంచి ఎన్నికలను అపహాస్యం చేస్తారా? ● ఓటరు జాబితాలో ఎన్నడూ లేని విధంగా అక్రమాలు ● మీడియాతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి కేంద్ర ఎన్నికల సంఘానికి ఓటరు జాబితా అక్రమాలపై ఫిర్యాదు**



విజ్యాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఓటరు జాబితాలో ఎప్పుడూ లేనన్ని అవకతవకలు చోటు చేసుకున్నాయి. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది..అది చూసే దొంగఓట్లు చేర్చుతున్నారు. టీడీపీ-జనసేన శ్రేణులపై బైండోవర్ కేసులు పెట్టి, ఎన్నికల్లో పనిచేసుకోనివ్వకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలను అపహాస్యం చేసేలా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లను విధుల్లో పాల్గొనేలా చేస్తారా.? ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజీలేకుండా పోరాడతాం అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజయవాడలోని నోవాటెల్ లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో కలిసి ఓట్ల అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.
***హోల్ సేల్ గా ఓటరు జాబితా మార్పు :*** నా సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా రాష్ట్రంలో అచాకాలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తునారు. మాపై కేసులు విపరీతంగా పెట్టి పని చేయనీయకుండా చేస్తున్నారు. రాజకీయ పార్టీలు, కార్యకర్తలు పని చేసుకోనివ్వకపోవడమే కాకుండా వ్యవస్థలను సర్వనాశనం చేయాలని ప్రయత్నించారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉండే తిరుగుబాటు చూశాక హోల్ సేల్ గా ఓటర్ల జాబితాను మార్చుతున్నారు. ఎలాగైనా గెలవాలనే దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారు. ఒక్క చంద్రగిరి నియోజకవర్గంలోనే ఫామ్ 6 కింద 1.15 లక్షల ఓట్లు చేర్చారు..అందులో 33 వేల ఓట్లు ఆమోదించారు. పనుల నిమిత్తం ఇతర నియోజకవర్గాలకు వెళ్లిన వారి ఓట్లు తొలగించారు. ఎన్నికల అధికారులే రక్షణ కోరే పరిస్థితి : ఒక ఛీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి ఎన్నికల కమిషన్ గా ఉంటే కేంద్రాన్ని రక్షణ కోరే పరిస్థితి రాష్ట్రంలో ఉంది. ఎన్నికల విధులకు పంపే అధికారులను ఎంపిక విధానంలో కాకుండా దేశం మొత్తంమీద విధులు ఉత్తమంగా నిర్వహించిన వారిని తీసుకోవాలి. దేశంలో టీచర్లు, ప్రభుత్వ అధికారులు, అనుభవం ఉన్న వారిని ఎన్నికల విధుల్లో ఉపయోగించుకుంటారు.. కానీ రాష్ట్రంలో మాత్రం వాళ్లను ఎన్నికల విధులకు ఇవ్వలేమని ప్రభుత్వం చెప్తోంది. నామినేటెడ్ చేసిన వాలంటీర్లను పెట్టుకుని తప్పుడు పనులు చేయాలని చూస్తున్నారు. బీఎల్వోలుగా గతంలో ప్రభుత్వ అధికారులు మాత్రమే ఉండేవారు..దీంతో ఎక్కడా ఒక్క తప్పు జరిగేది కాదు. పొరపాటు సరిగా నిర్వహించకపోతే యాక్షన్ తీసుకునే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు 2,600 మంది మహిళా పోలీసులను బీఎల్వోలుగా పెట్టారు..ఇది ఆశ్చర్యకర అంశం. 83 నియోజకవర్గాల్లో బిఎల్వోలుగా మహిళా పోలీసులను పెట్టారు..ఎన్నికల విధానాలు వాళ్లకు ఎలా తెలుస్తాయి.?.
***స్పెషల్ సెల్ ఏర్పాటు చేయాలి :*** ప్రభుత్వ కార్యక్రమంలాగా వై ఏపీ నీడ్స్ జగన్ కు కలెక్టర్లు కూడా ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు చేసిన అరాచకం చాలక మళ్లీ రాతియుగంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. టీడీపీ-జనసేన శ్రేణులపై 7 వేల కేసుల దాకా పెట్టారు. ఒక్క పుంగనూరులో 250 మందిపై కేసులు పెట్టి జైలుకు పంపారు. తెలంగాణలో ఎన్నికలు సజావుగా జరిగాయి. ఓటరు జాబితా పర్యవేక్షణలో అవకతవకలు, బీఎల్వోల తప్పులు లేకుండా జరిగాయి. కానీ చరిత్రలో ఏనాడూ లేని విధంగా ఏపీలో ఇప్పుడు పరిస్థితులు ఉన్నాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడతాము, మీరే చూస్తారు అని కేంద్ర ఎన్నికల అధికారి హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో అవసరమైతే కేంద్ర పోలీసు పరిశీలులను పంపాలి.. స్పెషల్ సెల్ ఏర్పాటు చేయాలి.

పర్యావరణాన్ని మనం కాపాడితే , అది మనలను కాపాడుతుంది. దీర్ఘంగా అనావృష్టి, అతివృష్టి, వరదలు, భూతాపం, అధిక చలి వంటి పర్యావరణ విపత్తులు తగ్గడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది.మన చుట్టూ ఉండే పర్యావరణం ఎంత ఆరోగ్యంగా ఉంటే మనం శారీరకంగా , మానసికంగా అంత ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటాం.ఒక నిర్దిష్ట ప్రాంతం యొక్క రసాయన, భౌతిక, సాంస్కృతికల వాతావరణాన్ని ఆ ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యం అని అంటారు. జీవం ఉన్న మనుష్యులు, జంతువులు, మొక్కలతో పాటుగా, జీవం లేని గాలి, నీరు, నేల , వాతావరణాల సమాహారాన్నే పర్యావరణం అని అంటారు. ఇది ఆ ప్రాంతం యొక్క కాలుష్య స్థాయి, జీవావరణంలో వైవిధ్యం, పరిశుభ్రమైన త్రాగునీరు అందుబాటు , పారిశుధ్యం యొక్క పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత మీద ఆధారపడి ఉంటుంది. మానవాళి జీవనానికి పర్యావరణానికి దగ్గర సంబంధం ఉంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. పర్యావరణ ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమస్యల కారణంగా ప్రతి సంవత్సరం ఒక కోటి అరవై లక్షలు

## ఉచితాలు వద్దు ఉపాధి కావాలి

పైగా మరణాలు సంభవించడమే గాక, 100 కంటే ఎక్కువ అనారోగ్యాలు నేరుగా పర్యావరణ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటాయని మరియు కనీసం 155 దేశాలు తమ పౌరులకు జాతీయ చట్టం లేదా అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కలిగి ఉన్నా కూడా భూమి , వాయు, జల మరియు రసాయనిక కాలుష్యం వంటి పర్యావరణ ప్రమాదాలతో ముడిపడి ఉన్న సమస్యలతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం మరణాలలో 23 శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలో నివేదించింది. పర్యావరణంలో మార్పులు ప్రజల జీవనోపాధి మరియు ఆహార భద్రతకు ముప్పు తెస్తుంది. గత పది సంవత్సరాలు నుండి చూస్తే వాతావరణం వేడి పెరుగుతూ వస్తుంది. శిలాజ ఇంధనాల వాడకం పెరిగిన కారణంగా భూతాపం పెరుగుతోంది. ఈ యేడు ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెంటీ గ్రేడ్ పెరిగింది. అడవులు తగలబడడం, అకాల వరదలు , తుఫానులు సాధారణం అయిపోయాయి. పర్యావరణంలో మార్పులు సూక్ష్మజీవుల మనుగడను ప్రభావితం చేయడమే కాకుండా వైరస్ ల వ్యాప్తిని సులభతరం చేస్తుంది. 180 దేశాల పర్యావరణ పనితీరుకు సంబంధించి యేల్, కొలంబియా విశ్వ విద్యాలయాలు 40 సూచీల ప్రామాణికంగా ఆయా దేశాల యొక్క ర్యాంకులను ప్రపంచ పర్యావరణ పనితీరు సూచీ ( ఎన్విరాన్మెంటల్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ - ఇ.పి.ఐ ) 2022 ను ప్రకటించాయి. ఈ నివేదికలో మొదటి ఐదు స్థానాలలో డెన్మార్క్ 77.90 స్కోరుతో మొదటి స్థానంలో నిలువగా యునైటెడ్ కింగ్డమ్, ఫిన్లాండ్, మాల్టా మరియు స్వీడన్ దేశాలు తరువాత వరస నాలుగు స్థానాలలో నిలిచాయి. ఆయా దేశాల స్కోర్లు 72.70 నుండి 77.90 మధ్యలో ఉన్నాయి. ఇండియా 18.9 స్వల్ప స్కోరుతో చిట్ట చివర స్థానాన్ని పొందింది. మన ముందు మయన్మార్ 179 , వియత్నాం 178 , బంగ్లాదేశ్ 177 పాకిస్తాన్ 176 వ స్థానాలలో ఉన్నాయి.మే 2023 నాటికి వాతావరణములో కార్బన్డైఆక్సైడ్ 420 పార్ట్స్ పర్ మిలియన్ ఉంది. ఇది గ్లోబల్ వార్మింగ్కు దారి తీస్తుంది. అంటార్కిటికాలో ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువ పెరిగాయి. ఆర్కిటిక్ ప్రాంతాలలో మంచు కరుగుతుంది. క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు మరియు ఉభయచరాల సంఖ్య 1970 మరియు 2016 మధ్య సగటున 68 శాతం క్షీణించాయని ప్రపంచ వన్యప్రాణి నిధి ( వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ) ఇటీవల ఒక నివేదికలో తెలిపింది.వీటి తగ్గుదల వలన జీవ వైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. పట్టణీకరణ, పంటలు, పశువుల పెంపకానికి , కాగితాలు తయారు చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 1 కోటి హెక్టార్లకు పైగా చెట్లను నరకడం వలన అటవీ ప్రాంతం తగ్గుతుంది. ప్రతి గంటకు, 300 ఫుట్బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇది ఇలా కొనసాగితే 2030 నాటికి, ఇప్పుడున్న అడవులలో 10% మాత్రమే కలిగి ఉండవచ్చు. ఇది ఇలా కొనసాగితే రాబోయే 100 సంవత్సరాలలోపు అడవులన్నీ నాశనమయ్యే ప్రమాదం ఉంది. పర్యావరణ సమస్యలలో వాయు కాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుండి 70 లక్షలు మంది మరణిస్తున్నారు. ప్రతీ 10మందిలో తొమ్మిది మంది అధిక స్థాయి కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. సముద్రాలు ఇప్పుడు సంవత్సరానికి సగటున 3.2 మిమీ మట్టం పెరుగుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి వీటి మట్టం దాదావు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల తీరప్రాంత ముంపునకు కారణమై అక్కడ నివాస ముండే 34 నుండి 48 కోట్ల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలుకు వలస వెళ్ళడం జరుగుతున్నది. దీని కారణాన వీరు వెళ్ళే ప్రాంతాలలో జనాభా పెరగడమే కాకుండా, అక్కడ ఉండే వనరులు అధిక వినియో గానికి గురవుతున్నాయి. మహాసముద్రాలు భూమి యొక్క వాతావరణం లోకి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్లో 30 శాతాన్ని గ్రహిస్తున్నాయి. వాతావరణంలోని అధిక కార్బన్ డయాక్సైడ్ వలన సముద్ర జలాలు ఆమ్లీకరణ అవడం వలన జలచరాలకు ముప్పుతో పాటుగా 2050 నాటికి పగడవు దిబ్బలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు పరిశోధనలలో తేల్చారు. దీనివలన సముద్రాలలో మార్పులు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3-6% సేంద్రీయ పదార్థం ఉంటుంది. అయితే ప్రపంచంలో దాదావు ప్రతిచోటా ఉండవలసిన దాని కంటే చాలా తక్కువగా ఈ పదార్థం ఉంది. ఇది నేల కోతకు సంకేతం. నేల కోత వలన నేల కాలుష్యం ఏర్పడుతుంది.వాహనాలకు వాడే పెట్రోలులో ఇథనాల్ శాతం పెంచాలి. విద్యుత్ ఆధారిత వాహనాలను విరివిగా వాడాలి. హరిత వాయువుల విడుదలకు కారణమయ్యే పరిశ్రమలను మూసివేయాలి. పరిశ్రమలనుండి వచ్చే వాయు కాలుష్య కారకాలను తగ్గించేటట్లు చూడాలి. పరిశ్రమలపై కార్బన్ పన్నులు విధించాలి. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి. పరిమితికి మించి గనులు త్రవ్వకూడదు. మొక్కలను పెంచాలి. అడవుల నిర్మూలను అడ్డుకోవాలి. కాగితం వాడకం తగ్గించి డిజిటల్ రంగానికి మారాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి. నదులు అనుసంధానం చేయడం వలన వరదలు తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజలలో చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణ పై విస్తృత ప్రచారం కొనసాగించాలి. మనమందరం సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచుదాం.

# ఏటవాలు గెలుపు పర్వతాన్ని ప్రతిపక్షాలు ఎక్కుతాయా?

- మోడీ 400 సీట్లు టార్గెట్ ని తగ్గించగలరా?
- బ్లేమ్ గేమ్ ఆడే కంటే బెటర్ గేమ్ ప్లాన్ చేయాలి
- హిందుత్వవాదాన్ని న్యూట్రలైజ్ చేయాల్సిందేనా?
- స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాలనీ కొందరు సూచన
- బీజేపీలో చాలా విభజనలు, చాలా భిన్నమైన పొత్తులు

బి.వి.రమణ
9440740015

వ్యూహాలు రచించినా.. ఒక్కోసారి క్షేత్ర స్థాయిలో పరిస్థితులు సహకరించాల్సి ఉంటుంది. మరి కాంగ్రెస్ పార్టీకి ఆ పరిస్థితులు సహకరిస్తున్నాయా? రాష్ట్రాల్లో లెక్కలు ఏం చెబుతున్నాయి? ఒక వైపు మోడీ 400 సీట్లు టార్గెట్ అంటుంటే.. దాన్ని తగ్గించడంలో కాంగ్రెస్కు సహకరించే అంశాలు ఏమున్నాయి?

ఇటీవలి సిఓటర్ ఒపీనియన్ పోల్తో పాటు ఇతర విశ్వసనీయ డేటా విశ్లేషణ ప్రకారం, 2024 పోరాటంలో ప్రతిపక్షాలు ఏటవాలుగా ఉన్న పర్వతాన్ని ఎక్కాల్సి ఉంటుందన్నది స్పష్టం. అయితే, బీజేపీ గెలవాలని అనుకుంటున్న 400 నియోజకవర్గాల్లో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థులు ఎలాంటి వ్యూహాలు చేపట్టాలనే అంశం గురించి రాజకీయ విశ్లేషకులు చర్చలు చేస్తున్నారు. అలాగే, 50% కంటే ఎక్కువ మంది ఓటర్లు బిజెపికి ఓటు వేయకుండా ఉండటానికి, కాంగ్రెస్ పార్టీ కొంత వరకూ హిందుత్వవాదాన్ని న్యూట్రలైజ్ చేయాల్సి ఉందని చెబుతున్నారు. దీనితో పాటు, కాంగ్రెస్ నేతృత్వంలో ఉన్న ఇండియా భాగస్వామ్య పక్షాలు ప్రధాని మోడీని పూర్తిగా విస్మరించి, స్థానిక సమస్యలపై దృష్టి పెట్టాలనీ కొందరు సూచిస్తున్నారు.

ఇప్పటికే తమదైన పంథాలో పనితీరు కనబరుస్తున్న బీజేపీ ఎంపీల ఏకపక్ష భావనలను తూర్పారబట్టాలని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, దీనికి మద్దతునిస్తూ.. డిఎంకె నాయకులు మరొక కొత్త వ్యూహాన్ని అందిస్తున్నారు. బీజేపీ హిందూ మతాన్ని దుర్వినియోగం చేస్తోందనీ ఉత్తర భారతీయులను మతత్వవాదులుగా చాలా క్రూరంగా చూపిస్తోందనే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగితే, వారు ప్రతిపక్ష కూటమికి ఓటు వేయడానికి ప్రయత్నించవచ్చని కొత్త మార్గాన్ని సూచిస్తున్నారు. అయితే, క్షేత్ర స్థాయిలో ఈ వ్యూహాల అమలులో సున్నితత్వాన్ని పాటించాలి. దీని కోసం ప్రతిపక్ష పార్టీలు ఎలాంటి పదజాలాన్ని, ప్రయోగాలను, ఉదాహరణలన వాడుతుంది అనేది చూడాల్సి ఉంది.

అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీకి ఉన్న ప్రజాదరణను బట్టి ప్రతిపక్ష కూటమి అనుకున్నది సాధించడానికి ఒకే ఒక మార్గం అందుబాటులో ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదో ఒకవిధంగా బిజెపిని 260 కంటే తక్కువ సీట్లకు లేదా 250 కంటే తక్కువ సీట్లకు తగ్గించడమే ఇప్పుడు వారి ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అటల్ బిహారీ వాజ్పేయి కంటే నరేంద్ర మోడీ భిన్నమైన వ్యక్తి. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా పనిచేసిన 23 ఏళ్లలో మోడీ తిరుగులేని నాయకుడిగా ఎదిగిన మాట వాస్తవం. దూకుడుగా, అనాలోచితంగా కాకుండా ఈ విగ్రహాన్ని ఎదురించడానికి తెలివిగా ప్రయత్నించాల్సి ఉంటుంది. దీని కోసం న్యూట్రల్ ఓటర్లతో పాటు హిందూవాద ఓట్లను కూడా ఆకర్షించగలగాలి. భారత జాతియత అనేది మతానికంటే ఎక్కువగా దేశానికి సంబంధించినదనే భావనను భారీగా తీసుకురావాల్సి ఉంది. దీని కోసం, బ్లేమ్ గేమ్ ఆడే కంటే బెటర్ గేమ్ ప్లాన్ చేయాలని రాజకీయ విశ్లేషకులు కాంగ్రెస్ పార్టీకి సూచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, దీని కోసం కాంగ్రెస్ ఎలాంటి స్టెప్స్ తీసుకుంటుందో అనేది మరో కొన్ని రోజుల్లో అర్థమవుతుంది. అయితే, అంతకుమించిన సవాళ్లు ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షానికి పరీక్షగా ఉంది.

లోక్సభలో మెజారిటీ కోసం బీజేపీ పార్టీ దాని మిత్రపక్షాలపై ఆధారపడవలసి వస్తే, అది నరేంద్ర మోడీ ఇకపై అత్యున్నత నాయకుడు కాలేరనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. అలాకాక, బీజేపీకి 250 సీట్లు దాటితే, కాంగ్రెస్ 100 దాటలేకపోతే బీజేపీ కూల్గా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదు. కానీ మిగిలిన 25 సీట్లను తీసుకొచ్చే బీజేపీ మిత్రపక్షాలు చాలా భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది. దాని కంటే ఎక్కువగా ఈ సంకీర్ణ ప్రభుత్వానికి అధిపతిగా మోడీ ప్రాభల్యం భారతదేశంలో తగ్గడం మొదలవుతుంది.

గతంలో భారతీయులు ఇందిరా గాంధీని సంకీర్ణ నేతగా ఊహించలేక పోయారు. ఇకపోతే, నిస్సందేహంగా 2014, 2019 లోక్సభ విజయాల తర్వాత ఎన్డిఎలో భాగంగా బీజేపీకి తోడుగా ఉన్న అనేక మిత్రపక్షాలు దూరమయ్యాయి. అయితే, వారిని వెనక్కి రప్పించేందుకు బీజేపీ అగ్రనేతలు ఎలాంటి గట్టి ప్రయత్నాలు చేసినట్లు ఎప్పుడూ కనిపించలేదు. ఈ నేపథ్యంలో ఈసారి బీజేపీ గతంలో తెచ్చుకున్న సీట్ల కంటే తగ్గితే జరిగేది ఇదే అవుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అందుకే, కాంగ్రెస్ వ్యూహంలో 275 సీట్లు కీలకంగా మారాయి. దీని కోసం ఇండియా కూటమి నుండి బలమైన పోటీ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ సగం మెట్లు దిగడానికి సిద్ధపడిందన్నది స్పష్టమవుతోంది.

2019లో గెలిచిన 303 సీట్లతో బీజేపీ సౌకర్యవంతంగానే ఉంది. 2024లో ఆ సంఖ్యను పెంచుకోవడంపై ఇప్పుడు దృష్టి సారించింది. అయితే, ఇక్కడ విపక్షాల దృష్టి సరిగ్గా వ్యతిరేకంగా కనిపిస్తోంది. బీజేపీని మెజారిటీ మార్కు కంటే చాలా దిగువకు తీసుకెళ్లగలగడం ఇప్పుడు వారి ముందు ఉన్న అతిపెద్ద సవాలు. దీని కోసం, మోడీ ప్రభావాన్ని తగ్గించడానికి, బీజేపీని తారుమారు చేయడానికి 2019 లెక్కల నుండి కనీసం 40 నుండి 50 సీట్ల మధ్య ఆ పార్టీని ఓడిపోయేలా చేయాలి. దీనికి ఊతమిస్తూ, ఇటీవల వచ్చిన

స ఒపీనియన్ పోల్ ఉంది. దీని ప్రకారం, బీజేపీ సొంతంగా పోటీ చేస్తుంటే సాధారణంగా దాని మెజారిటీ తగ్గుతుందని అంచనా వేయబడింది.

ఈ దశాబ్ద కాలంలో బిజెపి అంతంతమాత్రంగా ఉన్న రాష్ట్రాల్లో కూడా తన ఓట్ల షేరును మెరుగుపరుచుకున్నప్పటికీ, అది ఆ స్థానాల్లో గెలవలేదని పోల్ సూచిస్తుంది. ఇక, వెస్ట్ బెంగాల్లో మమతా బెనర్జీ, ఒడిశాలో నవీన్ పట్నాయక్ వంటి కొందరు ప్రాంతీయ నాయకులు వారి సొంత కోటల్లో ప్రజాదరణ పొందిన నాయకులుగా ఉన్నారు. ఆ మేరకు, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో బిజెపి గణనీయమైన సంఖ్యలో సీట్లను పొందడం సాధ్యం కాదు. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో పరిస్థితి చెప్పనవసరం లేదు. తెలంగాణలో ఘోరమైన ఓటమిని చవిచూసిన బీజేపీ అక్కడి నుండి సీట్లు ఆశించలేదు. మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో అవకాశం రాదు. ఇకపోతే, మిగిలిన రాష్ట్రాల్లో బీజేపీ పరిస్థితి ఏంటీ?

2023 నాటి సంఘటనల ఆధారంగా పశ్చిమ బెంగాల్, బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర అనే నాలుగు రాష్ట్రాలలో బిజెపి చాలా బలహీనంగా ఉందని తెలుస్తూనే ఉంది. 2019లో 28 స్థానాలకు గాను 25 స్థానాలను గెలుచుకుని, 2024లో కూడా అదే పని చేస్తుందని అంచనా వేసిన కర్ణాటకతో ప్రారంభిస్తే. బీజేపీ గెలువు సంఖ్య 25 నుండి 18 స్థానాలకు పడిపోయింది. అంటే 7 సీట్ల నష్టం. ఇక, పశ్చిమ బెంగాల్లో చూస్తే 2021 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బిజెపి మద్దతుదారులు చాలా తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొన్నారు. చాలా మంది భయంతో ఓటు వేయడానికి కూడా వెళ్ళకపోవచ్చని క్షేత్ర స్థాయి నివేదికలు చెబుతున్నాయి. కాబట్టి, అక్కడ బిజెపి సంఖ్య 2019లో 18 నుండి 2024 నాటికి 10కి పడిపోయినట్లు తెలుస్తోంది. దీంతో బీజేపీకి 18 సీట్లు తగ్గాయి.

ఇటువైపు, మహారాష్ట్రను తీసుకుంటే. ఇక్కడ బీజేపీలో చాలా విభజనలు, చాలా భిన్నమైన పొత్తులు ఉన్నాయి. దీని కారణంగా అక్కడ పార్టీ పరిస్థితి గందరగోళంలో ఉంది. కాగా, మహారాష్ట్రలో బీజేపీకి గడ్డు పరిస్థితులు ఎదురవుతాయని సీవోటర్ పోల్ సూచిస్తోంది. అయితే, ఈ రాష్ట్రంలో 2019లో సాధించిన 23 సీట్ల నుంచి 2024లో 16కి బీజేపీ పడిపోతుందని అనుకుంటే రాబోయే లోక్సభ ఎన్నికల్లో బీజేపీకి ఏకంగా 25 స్థానాలు తగ్గుతాయి. 2019లో బీజేపీ సొంతంగా 303 సీట్లు గెలుచుకోగా ఇప్పుడు అందులో 25 స్థానాలు తగ్గితే, ఈ ఎన్నికల్లో బీజేపీ 278 సీట్లు సాధించే అవకాశం ఉంటుంది.



మరోవైపు, బీహార్లో వామపక్షాలు, కాంగ్రెస్, ఆర్జేడీ, జేడీయూలు బలీయమైన కూటమిని కలిగి ఉన్నాయి. 2019లో ఇక్కడ బీజేపీ 17 సీట్లు గెలుచుకుంది. ఇక, 2024లో బీజేపీ సంఖ్య 12కి పడిపోతుందని అనుకుంటే ఇప్పుడు బీజేపీ ఏకంగా 30 సీట్లను కోల్పోయింది. దీన్ని బట్టి బీజేపీకి గతంలో వచ్చిన 303కు 30 తగ్గితే, 273 వరకూ సర్దుకోవాల్సి ఉంటుంది.

అయితే, బీజేపీ ఛాన్స్ ఇంకా సజీవంగానే ఉంది. ఇప్పటికీ 273 స్థానాల్లో మెజారిటీ సాధిస్తోంది. ఏది ఏమైనా కర్నాటక, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో బీజేపీకి ఇన్ని సీట్లు పడిపోయే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని కొందరు నిపుణులు భావిస్తున్నారు. కానీ హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాలలో పార్టీ వాస్తవంగా అన్నింటినీ కైవసం చేసుకునే అవకాశాలు లేకపోలేదు. అయితే, వాస్తవం ఏమిటంటే, ఇప్పటికీ ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్ల మధ్య ప్రత్యక్ష ముఖాముఖి పోటీ అలాగే ఉంది. ఈ ప్రాంతాల్లో మరో పార్టీకి ఎటువంటి ఆశ లేదు. కనీసం 2024కి కూడా వస్తుందనే నమ్మకం లేదు. కాబట్టి, కాంగ్రెస్ మద్దతుదారుల అభిప్రాయం ప్రకారం 80 మంది ఎంపీలను పంపే ఉత్తరప్రదేశ్లో మాయావతి-అఖిలేష్ యాదవ్ కూటమిని ప్రభావం తక్కువని అనుకోలేము. 2019లో ఇక్కడ బీజేపీ 62 సీట్లు గెలుచుకున్నారు. అయితే, 2024లో దానికంటే ఎక్కువ గెలుస్తారని కచ్చితంగా చెప్పలేము. ఇలా, ప్రతి రాష్ట్రంలో ఈసారి పెను మార్పులు సాధ్యమవుతాయనే నమ్మకంతో కాంగ్రెస్ వ్యూహాలు నడుస్తున్నాయి. దీనితో, 2024 ఎన్నికలు 2004ను పునరావృతం చేస్తాయా అనే సందేహం అందరిలోనూ నెలకొంది.

ఇంతకీ, 2004లో ఏం జరిగింది? బీజేపీ, ఎన్డిఎ ఫ్లాప్ షోకి మూలకారణం రెండు తప్పిదాలుగా కనిపించింది. మొదటిది డీఎంకేను మిత్రపక్షంగా కోల్పోయి, ఆ తర్వాత టీడీపీ ఒత్తిడికి తలొగ్గి ముందస్తు ఎన్నికలకు పిలుపునివ్వడం. రెండు రాష్ట్రాల్లో, దాదావు 80 సీట్లతో, ఎన్డీఏ తుడిచిపెట్టుకుపోయింది. దీనితో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కంటే 31 సీట్లు ఎక్కువ తెచ్చుకుంది. పశ్చిమ బెంగాల్లో మరో ఎన్డీఏ మిత్రపక్షం టీఎంసి 42 సీట్లలో కేవలం ఒక్క సీటు మాత్రమే సాధించింది. కాగా, 2004ని 2014, 2019 ఎన్నికలతో పోల్చి చూస్తే, ఈ మూడు రాష్ట్రాలు లేకుండా బీజేపీ సొంతంగా మెజారిటీ సాధించేది.

2019లో పశ్చిమ బెంగాల్లో 18 సీట్లు గెలవడం విశేషం. వాజ్పేయి హయాంలో ఎన్డీయే మిత్రపక్షాలు పరాజయం పాలైనప్పుడు బీజేపీ పరాజయం పాలైంది. అయితే, ఇప్పుడు అదే పరిస్థితి వస్తుందని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే, మోడీ హయాంలో బీజేపీ నిస్సందేహంగా మరో స్థాయికి చేరుకుంది. 2014ను దాటి 2019 ఎన్నికలు దాన్ని స్పష్టం చేశాయి. అయితే, 2024లో మార్పు మోత మోగుతుందా అనేది వేచి చూడాలి. రాహుల్ గాంధీ జోడో యాత్రలతో వచ్చి ఇండియా ఊపుకు, ఇప్పుడు రాబోయే న్యాయ యాత్ర ఎంత ఆజ్యం పోస్తుందో చూడాలి. పావులారిటీకే ప్రధాన ప్రాధాన్యతనిస్తూ కొనసాగుతున్న అధికార పక్షం క్షేత్ర స్థాయిలో ఉన్న వ్యతిరేకతను ఎలా ఎదుర్కుంటుందో గమనించాలి. మొత్తానికి, హస్తం పార్టీ వ్యూహం ఫలించి, ప్రాంతీయ పార్టీలు కూడా సహకరిస్తే 2004 పునరావృతం కాకపోదనే అభిప్రాయాలు గట్టిగానే వినిపిస్తున్నాయి.

# వైసిపీలో సంపూర్ణ ప్రక్షాళన షురూ

- తొలి రెండు జాబితాలలో దాదాపు 35 మందికి చెక్
- రెండో సారి అధికారమే లక్ష్యంగా కొత్తవారికి సీట్లు, పలువురికి బదిలీలు
- తమపైకి వేరొకరిని రద్దవద్దంటూ ఎక్కడి కక్కడ నిరసనలు
- తాడేపల్లి నుంచి ఫోన్ అంటేనే భయపడిపోంతున్న సిటింగ్లు
- మరోవైపు బుజ్జగింపులు కొనసాగింపు

కలివరపు మణికంఠ శ్రీనివాస్
విశాఖపట్నం



సిట్టింగులు, ఇన్చార్జుల మార్పులు చేర్పుల వ్యవహారం అధికార వైసీపీలో చిచ్చు పెట్టింది. ఆ అసంతృప్తి మంటలు చిలికి చిలికి గాలి వానలా మారి.. పార్టీ ఓటమికి దారితీస్తుందా.. లేక టార్గెట్ వన్ సెవెంటీఫైవ్ రీచ్ అవుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. అయితే పార్టీ అధ్యక్షుడు జగన్పైనే సొంత పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేల ధిక్కార స్వరం వినిపించడం దేనికి సంకేతం. ఇన్నాళ్లు స్వామి భక్తి చూపించిన నేతలే ఇప్పుడు నీకో దండం సామీ అంటున్నారు. మరి ఇది రేవు విడుదల అయ్యే థర్డ్ లిస్ట్లో ఎక్కడికి వెళ్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎన్నికల నోటిఫికేషన్ కాదు కదా.. షెడ్యూల్ కూడా రానేలేదు. కానీ ఈలోగానే ఎన్నికల టైంలో ఎలాంటి హడావిడి జరగాలో అంతకంటే ఎక్కువే జరుగుతోంది ఏపీలో. అందుకు కారణం అధికార పార్టీ అధినాయకుడి తీరు అని చెప్పాలి. రెండోసారి అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు సంవత్సరం ముందు నుంచే గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేశాడు. దాన్ని.. ఆరు నెలల ముందు నుంచే ఇంప్లిమెంట్ చేయడం మొదలుపెట్టాడు.అందులోభాగంగానే ఎడా పెడా అభ్యర్థులను మార్చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను మరొక చోటికి మారుస్తున్నారు. కొందరికి టిక్కెట్లను కూడా ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. అందుతున్న సర్వేల ప్రకారం అభ్యర్థులను మార్చేసి జగన్ రెండోసారి గెలవాలని భావిస్తున్నారు. అందుకోసం ఎవరినీ లెక్క చేయడం లేదు. ఈ క్రమంలోనే కొందరి మనసులు నొచ్చుకుంటున్నాయి. తాము హర్ట్ అయ్యామని చెప్పకనే చెబుతున్నారు. ఇన్ని రోజులు జగనన్న ఎలా చెబితే అలా.. ఇప్పుడు అన్న అయినా అలా చెబితే కుదరదు అంటున్నారు.వైసీపీ అధినేత, సీఎం జగన్ అందరికీ ముందుగానే చెప్పారు. వై నాట్ 175 నినాదంతో ముందుకు వెళుతున్నాం. అందుకే రాజకీయంగా ప్రత్యర్థులపై పై చేయి సాధించాలని భావిస్తున్నారు. అయితే గెలవాలంటే అభ్యర్థులను మారిస్తేనే సాధ్యమా? అన్న ప్రశ్న పార్టీలో తలెత్తుతోంది. అందుకే టికెట్ దక్కనివారు.. దక్కదనుకున్న వారు కూడా అధినేతపై ధిక్కారస్వరం వినిపిస్తున్నారు.ధికార వైఎస్సార్సీపీలో కాకరేగింది. ఇంతకాలం సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి లాంటి నేతల ముందు కూడా గట్టిగా మాట్లాడ లేని ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇప్పుడు నేరుగా ముఖ్యమంత్రి ముందే కుండబద్దలు కొడుతున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం అంటూ ఇల్లిల్లూ తిరిగాం. చెప్పిందల్లా చేశాం. అయినా ఇప్పుడు పనితీరు బాగోలేదంటూ టికెట్లు ఇవ్వ కుంటే ఎలా అని కొందరు నేరుగా సీఎంని, మరికొందరు పార్టీ పెద్దలను నిలదీస్తున్నారు ఇన్నాళ్లు పార్టీలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామంటూ కొత్తరాగాలు బయటకు తీస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి శింగనమల ఎమ్మెల్యే పద్మావతి వచ్చి చేరారు. దళిత ఎమ్మెల్యే అయిన తననుదుకు చిన్నచూపు చూస్తున్నారని నిరసన గళం వినిపించారు. ఫేస్బుక్ వేదికగా సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నియోజకవర్గంలో సాగునీటి కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. పరోక్షంగా మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు గుప్పించారు.విజయనగరం జిల్లా శృంగవరపు కోటలో వైసీపీ నేతల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటికి పంచాయితీ చేరింది. రఘురాజు, కడుబండి వర్గాల మధ్య కొన్నాళ్లుగా పచ్చగండి వేయకుండానే భగ్గు మంటోంది. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావుకు మళ్లీ టికెట్ ఇస్తే ఓడిపోవడం ఖాయమని, పార్టీకి తీరని నష్టం కలుగుతుందని ఎమ్మెల్సీ రఘురాజు వర్గం అంటోంది. అటు.. వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు కూడా ఎమ్మెల్యేపై గుర్రుగా ఉన్నారు.శృంగవరపు కోట పంచాయితీలో తలదూర్చేందుకు మంత్రి బొత్స ఇష్టపడ లేదు. దీంతో ఆయన భార్య ఝాన్సీకి ఫిర్యాదు చేశారు ఎమ్మెల్సీ వర్గీయులు. పార్టీ అధిష్టానం అందరితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తుందని బొత్స ఝాన్సీ సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఎమ్మెల్యే టికెట్ వస్తుందా? రాదా? పార్టీలో ఉండాలా? వేరే దారి వెతుక్కోవాలా? చాలా నియోజకవర్గాల్లో వైసీపీ నేతల మధ్య ఈ చర్చ జరుగుతోంది. శృంగవరపు కోటలోను ఇదే పరిస్థితి కనిపిస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు టికెట్ ఇవ్వొద్దంటూ ఓవైపు అసమ్మతి వర్గం అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తుంటే.. తానే బరిలో ఉంటానని ఎమ్మెల్యే చెవుతున్నారు.ఇన్నిరోజులు పార్టీ అధినేత ఏం చెబితే అది చేసిన వాళ్లు ఇప్పుడు సడెన్గా ఎందుకు తమ స్వరం మారుస్తున్నారు. పార్టీ టికెట్ రాదని ముందుగానే గ్రహించి కొందరు విమర్శలు చేసేవారైతే.. మరికొందరు తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్లివచ్చాకే జగన్ పై విమర్శలు చేస్తున్నారనేది స్పష్టంగా అర్థమవుతుంది.ఇదే కోవకు వస్తారు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు. ఈయన కూడా వైసీపీలో కేవలం దళితుల సీట్లు మారుస్తున్నారని.. అగ్రకులాల ఎమ్మెల్యేల సీట్లు మార్చడం లేదని ఆరోపించారు. అంతేకాదు.. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఓసీ ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నా, వారిని ఎందుకు మారచ్చడం లేదని జగన్ను ప్రశ్నించారు. 2019లో సర్వే రిపోర్టు ఆధారంగా కాకుండా డబ్బు ఆధారంగానే సీట్లు ఇచ్చారని సంచలన ఆరోపణలు కూడా చేశాడు.

జగన్ వరుసగా ఎమ్మెల్యేలను మారుస్తూ కొందరికి సీట్లు ఇవ్వకపోతుండటంతో అందరి గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి. ఇందులో జగన్ ఏ మాత్రం రాజీ పడే ప్రసక్తి లేదని చెబుతున్నారు. అందుకే ముందుగానే ఎమ్మెల్యేలను పిలిపించి తాను ఎందుకు టిక్కెట్లు ఇవ్వలేకపోతున్న విషయం చెబుతున్నారు. అయితే మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే మరో కీలకమైన పదవి ఇస్తామని భరోసా ఇస్తున్నారు. మరికొందరికి ఎమ్మెల్సీ పోస్టులను ఆఫర్ చేస్తున్నారు. అయినప్పటికీ మార్చిన నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు కొత్త అభ్యర్థులకు సహకరిస్తారన్న గ్యారంటీ లేదు. తమ నియోజకవర్గంలో వేరే వారు గెలిచేందుకు ఎవరు మాత్రం ఇష్టపడతారు? అందుకే తమ దారి తాము చూసుకుంటున్నారు.జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు ఈసారి టిక్కెట్ ఇవ్వలేమని చెప్పడంతో ఆయన పార్టీలో ఉంటారో లేదో కూడా తెలియని పరిస్థితి. ఇప్పటికే ఆయన జనసేన నేతలతో టచ్లోకి వెళ్లారని తెలుస్తోంది. ఇక రీసెంట్గా రాయదుర్గం ఎమ్మెల్యే కావు రామచంద్రరెడ్డికి టిక్కెట్ ఇవ్వలేదని చెప్పడంతో ఆయన పార్టీకి రాజీనామా చేశేశారు. తనను నమ్మించి నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, తన భార్య రాయదుర్గం, కళ్యాణ దుర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి.. గెలిచి చూపిస్తామని జగన్కు సవాల్ విసిరారు.వాస్తవానికి రాయదుర్గం ఎమ్మెల్యే కావు రామచంద్రరెడ్డి వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహిత నేత. జగన్తో మొదటి నుంచి ఉన్న ఎమ్మెల్యే. 2009లో రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎమ్మెల్యేగా గెలిచి ఆ తర్వాత జగన్ కోసం నిలబడ్డ అతికొద్ది మంది వ్యక్తుల్లో ఆయన ఒకరు. జగన్కు అత్యంత ఆప్తుడైన గాలి జనార్ధన్ రెడ్డికి ఒకప్పుడు కావు రామచంద్రరెడ్డి వ్యాపార భాగస్వామి కూడా. అయితే ఇటీవల కాలంలో కావు రామచంద్రరెడ్డికి గాలి జనార్ధన్ రెడ్డితో విభేదాలు, వివాదాలు తలెత్తాయని ప్రచారం ఉంది. ఆ ఎఫెక్టే ఇప్పుడు రామచంద్రరెడ్డి మీద పడిందని వినికిడి.వైఎస్ కుటుంబాన్ని నమ్మితే గొంతు కోస్తారా? మీకో దండం అంటూ సీఎం బంగ్లా వైపు తిరిగి సెల్యూట్ చేసి రాయదుర్గం ఎమ్మెల్యే కావు రామచంద్రరెడ్డి వెళ్లిపోయారు. రాయదుర్గం, కళ్యాణదుర్గంలోనూ పోటీచేసి తీరతామంటూ జగన్కు సవాలు విసిరారు. ప్రకాశం జిల్లా దర్శిలో సిటింగ్ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణు గోపాల్ స్థానంలో ఈసారి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లికి టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై వేణు గోపాల్ సీఎంను కలిసి మాట్లాడారు. టికెట్ ఇవ్వకపోతే ఎం చేయాలో ఆలోచిస్తానని బయటకొచ్చాక ఆయన తేల్చి చెప్పారు.

ఇప్పటికే వైసీపీలో అరకు పంచాయితీ జోరుగా నడుస్తోంది. అరకు ఎంపీగా ఉన్న మాధవికి అరకు అసెంబ్లీ ఇంచార్జ్ ఇవ్వడంపై ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. సిట్టింగ్ ఎంపీ మాధవికి అసెంబ్లీ సీటు ఇవ్వద్దంటూ ఉత్తరాంధ్ర ఇంచార్జ్ వైవీ సుబ్బారెడ్డికి దగ్గర పంచాయితీ పెట్టారు. స్థానికులకే సీటు ఇవ్వాలని నియోజకవర్గం నేతలు డిమాండ్ చేస్తున్నారు.లోకల్ నాయకులకు ఎవ్వరికి సీటు ఇచ్చినా గెలిపిస్తామంటున్నారు. వైవీ సుబ్బారెడ్డితో పంచాయితీ తెగకపోవడంతో మంత్రి బొత్సను కలిశారు. తమ గోడును జగన్కు వినిపించాలంటున్నారు. లేనిపక్షంలో పార్టీలోనే ఉంటూ.. అభ్యర్థిని దారుణంగా ఓడిస్తామని హెచ్చరిస్తున్నారు.వాస్తవారిని వైసీపీలో గాజువాక నియోజకవర్గంతో ఈ ప్రళయం మొదలైందని చెప్పుకోవాలి. రామచంద్రరావును ఆ నియోజకవర్గ ఇంచార్జ్గా ప్రకటించడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డి, ఆయన కుమారుడు దేవన్రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. వైవీ సుబ్బారెడ్డి వారితో మాట్లాడితే తండ్రి కాస్త మెత్తబడ్డప్పటికీ దేవన్ రెడ్డి మాత్రం తగ్గేదేలే అన్నాడు. అటు వైజాగ్ ఈస్ట్లో ప్రస్తుత ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కు టికెట్ ఇవ్వొద్దని బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్ రావు వర్గం డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్సీ వంశీకృష్ణ కూడా పార్టీని వీడి జనసేనలో చేరిపోయాడు.వైఎస్సార్సీపీకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచిన రాజ్యసభ సభ్యుడొకరు ఇప్పుడు లోక్సభకు పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. అయితే, మూడు అసెంబ్లీ స్థానాల్లో ఆయన అడిగిన మార్పులు చేసేందుకు సీఎం అంగీకరించలేదు. దీనిపై ఆయనా ప్రత్యామ్నాయ మార్గం చూస్తున్నా రని, ఒకవేళ ఆయన వస్తానంటే తాను తప్పుకొని, ఆయనకు అవకాశం ఇస్తానని మాజీమంత్రిని కలిసిన ఎంపీ చెప్పారు. ప్రతిపక్ష నేతలను తిట్టనని చెప్పిన ఎమ్మెల్యే కూడా పార్టీ మారేందుకు సమాయత్తమవుతున్నట్లు సమాచారం.ఒక ఎంపీ శుక్రవారం హైదరాబాద్లో ఉన్న ముఖ్యమంత్రి బంధువైన మాజీ మంత్రిని కలిశారు. తన టికెట్ విషయంలో ఆ మాజీ మంత్రి కూడా అసంతృప్తితో ఉన్నారు. ఆయన్ను కలిసిన ఎంపీ కూడా తన టికెట్ విషయంలో ఆగ్రహంతో ఉన్నారు. వారిద్దరూ కలిసి రాజకీయ భవిష్యత్తుపై చర్చించారు. ప్రత్యర్థి పార్టీ తరవున తాను, తన కుమారుడు ఎంపీలుగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. అందుకు ఆ మాజీమంత్రి కూడా తన టికెట్ విషయం తేలకపోతే తానూ అదే దారిలో వస్తానని చెప్పినట్లు తెలిసింది.మొత్తంగా నేతలు వెళ్లిపోయినా సరే జగన్ మాత్రం అనుకున్న పద్ధతిలోనే వెళ్లేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి బలంగా ఉండటంతో గెలువు గుర్రాలనే నిలపాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు తనకు అందిన సర్వే నివేదికలను అనుసరించి కఠిన నిర్ణయాలు తీసుకుంటుండటంతో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా చేష్టలుడిగి చూస్తున్నారు. వారికి వేరే దారి లేకపోవడంతో ఇక జగన్ చెప్పినట్లే వినాల్సిన పరిస్థితులు అత్యధిక మందిలో ఉన్నాయి. మరికొందరు మాత్రం నువ్వు కాకపోతే ఏంటి అనే స్థితికి చేరుకున్నారు. ఇన్నిరోజులు జగన్ మాటను జవదాటని వీరంతా ఇప్పుడు ఎందుకు అంతలా రెచ్చిపోతున్నారనేది మాత్రం తెలియాల్సి ఉంది. అంటే ఒకరకంగా జగన్ ఈ ఎన్నికల్లో గెలవలేరని వారు గ్రహించారా.. లేక టికెట్ దక్కలేదనే కోపంతోనే రెబల్గా మారుతున్నారా అనేది భవిష్యత్లో తెలుస్తుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**సెన్సెక్స్ 31 పాయింట్లు, నిఫ్టీ 32 పాయింట్ల మేర లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం తీవ్ర ఊగిసలాటకు గురయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో ఈ ఉదయం ఉత్సాహంగానే ప్రారంభమైన సూచీలు.. ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఫలితంగా ఆరంభ లాభాల్లో చాలా వరకు కోల్పోయిన సూచీలు.. ఫ్లాట్గా ముగిశాయి. ఉదయం 71,770.91 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ () ఒకదశలో 72వేల మార్క్ పైన ట్రేడ్ అయ్యింది. అయితే, చివరి గంటల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒత్తిడికి గురైన సూచీ 71,307 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 30.99 పాయింట్ల స్వల్ప లాభంతో 71,386.21 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 31.85 పాయింట్ల లాభంతో 21,544.85 వద్ద ముగిసింది. డాలర్తో రూపాయి మారకం విలువ 3 పైసలు పెరిగి 83.11గా స్థిరపడింది. హీరో మోటార్స్, అదానీ పోర్ట్స్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో హాస్పిటల్స్, అదానీ ఎంటర్ప్రైజెస్ షేర్లు రాణించగా.. నెస్లే ఇండియా, బ్రిటానియా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్సర్వ్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.





## ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ 5వ బెస్ట్‌షాప్ ఆరంభం

దేశంలోని ప్రముఖ వినియోగదారుల మన్నికైన బ్రాండ్ ఎల్జీ ఎలక్ట్రానిక్స్, 2024 సంవత్సరానికి హైదరాబాద్లో తన ప్రారంభ బెస్ట్ షాప్ను ఆవిష్కరించడం ఆనందంగా ఉంది, ఇది ఈ ప్రాంతంలో ఐదవ స్థాపనకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది ఇండియన్ బ్యాంక్, తిరుమలగిరి, సమీపంలో ఈ బెస్ట్ షాప్ను రీజనల్ బిజినెస్ హెడ్ శశి కిరణ్ రావు, బ్రాంచ్ మేనేజర్ మిస్టర్ జీవన్ మరియు మిస్టర్ ప్రశాంత్. నేతృాఎత్వంలో ప్రారంభించారు. ఎల్జీ ఇండియా రీజనల్ బిజినెస్ హెడ్ శశి కిరణ్ రావు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఐదవది అయిన హైదరాబాద్లో మా మొదటి బెస్ట్ షాప్ 2024ని ప్రారంభించడం కేవలం రిటైల్ స్థలాన్ని మాత్రమే సూచిస్తుంది. ఇది ఎల్జీ అస్థిరతకు నిదర్శనం. ఉత్పత్తులు మరియు సేవలలో శ్రేష్ఠతను అందించడానికి నిబద్ధత. మేము ఆవిష్కరణలకు తలుపులు తెరిచినప్పుడు, మేము కమ్యూనిటీని ఎల్జీ అత్యుత్తమ అనుభూతిని పొందేందుకు స్వాగతిస్తున్నాము, సాంకేతిక పురోగతి మరియు కస్టమర్ కేంద్రీకృాఎత ఆవిష్కరణలతో నిండిన సంవత్సరానికి వేదికను ఏర్పాటు చేస్తామన్నారు.

### 2024-మోస్ట్ అవైటెడ్
## ఇండియన్ మూవీస్‌ను ప్రకటించిన ఐఎండీబీ




ము ంబై : సినిమాలు, టీవీ షోలు మరియు ప్రముఖులపై సమాచారం కోసం ప్రపంచంలోని అత్యంత ప్రాచుర్యం పొందిన ఐఎండీబీ ప్రపంచ వ్యాప్తంగా ఐఎండీబీకి వందల మిలియన్ల నెలవారీ సందర్శకుల ద్వారా నిర్ణయించబడిన 2024 అత్యంత ఆత్రుతతో ఎదురుచూసిన ఇండియన్ మూవీస్ జాబితాను ఆవిష్కరించింది. ఈ సంవత్సరంలో మొదటి స్థానంలో నిలిచిన ఫైటర్ (2024 మోస్ట్ అవైటెడ్ మూవీ) ప్రధాన నటుడు హృాఎతిక్ రోషన్ మాట్లాడుతూ, ఐఎండిబి లో ఫైటర్ 2024 మోస్ట్ అవైటెడ్ ఇండియన్ మూవీ నిలవడం చాలా పాజిటివ్ అప్డేట్. ఫైటర్ టీజర్ మరియు పాటలకు గొప్ప స్పందన వచ్చింది. జనవరి 25, 2024 న మా ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని అందించాలని మేము ఆశిస్తున్నాము. ఈ రిపబ్లిక్ డే సందర్భంగా మా సినిమాలో కలుద్దాం అన్నారు. 2024- మోస్ట్ అవైటెడ్ ఇండియన్ మూవీస్ లిస్ట్ .. 1. ఫైటర్, 2. పుష్ప: ది రూల్-పార్ట్ 2, 3. వెల్కం టు ది జంగిల్, 4. సింగం అగైన్, 5. కల్కి 2898 ఎ.డి, 6. బఘీరా, 7. హనుమాన్, 8. బడే మియాన్ ఛోటే మియాన్, 9. కంగువ, 10. దేవర పార్ట్ 1, 11. చావా 12. గుంటూరు కారం 13. మలైకోట్టై వాలిబన్ 14. మేరీ క్రిస్మస్ 15. కెప్టెన్ మిల్లర్ 16. తంగలాన్ 17. ఇండియన్ 2 18. యోధ 19. మెయిన్ అటల్ హూన్ , 20. జిగ్రా

### అంతర్జాతీయ పెట్టుబడిదారుల సమావేశంలో
## రామ్‌రాజ్ కాటన్ ఒప్పందం




చెన్నై ట్రేడ్సెంటర్లో అంతర్జాతీయ పెట్టుబడిదారుల సమావేశం నిర్వహించబడింది. తమిళనాడు ముఖమంత్రి స్టాలిన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రామ్రాజ్ కాటన్ తరవున ఐదు సంవత్సరాలలో 1,000 కోట్ల రూపాయల పారిశ్రామిక ఎట్టుబడి, 5,000 మందికి ఉద్యోగ అవకాశాలు, చేనేత ప్రాసెసింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకైన ఒప్పందం సంతకం చేయబడింది. ఈ అవగాహన ఒప్పందాన్ని రామర్జ్ కాటన్ వ్యవస్థాపకులు కె.ఆర్. నాగరాజన్, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్కు అందజేశారు. సదరు అవగాహన ఒప్పందాన్ని గురించి రామర్జ్ కాటన్ వ్యవస్థాపకులు కె.ఆర్. నాగరాజన్, తమిళనాడు ప్రభుత్వంతో కలసి అమలుచేయబడనున్న పారిశ్రామిక పెట్టుబడుల ద్వారా ఎంతోమంది చేనేత కార్మికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అదేవిధంగా పారిశ్రామిక ప్రగతిలో తమిళనాడును మరింత అభివృాఎద్ధి పథంవైపుకు తీసుకెళ్ళేందుకు ఇదొక గొప్ప అండగా ఉంటుంటుందిఅని వివరించారు.

## లైఫ్ 108 హెల్త్‌కేర్‌లో నిహార్ ఇన్ఫో గ్లోబల్ మెజారిటీ వాటా

హైదరాబాద్ దేశంలోని బిఎస్ఈ లిస్టెడ్ కంపెనీ ఇ-కామర్స్ కంపెనీ అయిన నిహార్ ఇన్ఫో గ్లోబల్ లిమిటెడ్ మెజారిటీ వాటాను అంటే 51% లేదా అంతకంటే ఎక్కువ ఈక్విటీని కొనుగోలు చేయబోతున్నట్లు ఈరోజు ప్రకటించింది. లైఫ్ 108 హెల్త్కేర్ ప్రైవేట్ లిమిటెడ్, హెల్త్కేర్ స్టార్టప్ కంపెనీ, తద్వారా కంపెనీని దాని అనుబంధ సంస్థగా మార్చింది. లైఫ్ 108 హెల్త్కేర్ ప్రైవేట్ లిమిటెడ్ 2021 డిసెంబర్ 22వ తేదీన అధీకృాఎత షేర్ క్యాపిటల్ రూ. 14, 00,000/- లైఫ్ 108 హెల్త్కేర్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్త్కేర్ మరియు లైఫ్స్టైల్కు సంబంధించిన వివిధ ఉత్పత్తులలో డీల్ చేస్తుంది. కంపెనీ రిటైల్, హోల్సేల్, బి2బి, అమెజాన్, ఫ్లిప్కార్ట్ ఇ-కామర్స్ మార్కెట్ప్లేస్ల వంటి వివిధ ఛానెల్ల ద్వారా మరియు దాని స్వంత డి2సి పోర్టల్ ద్వారా విక్రయిస్తుంది. కంపెనీ వివిధ హెల్త్కేర్ బ్రాండ్లతో భాగస్వామ్యం కలిగి ఉంది మరియు దాని స్వంత హెల్త్కేర్ ఉత్పత్తులను ప్రారంభించే ప్రక్రియలో కూడా ఉంది. కంపెనీ రిటైల్ మరియు హోల్సేల్ కోసం డ్రగ్ లైసెన్స్ కోసం కూడా దరఖాస్తు చేసింది. నిహార్ ఇన్ఫో గ్లోబల్ లిమిటెడ్ రాబోయే 12 నెలల్లో లైఫ్ 108 హెల్త్కేర్ ప్రైవేట్ లిమిటెడ్లో మెజారిటీ వాటాను కొనుగోలు చేయడం ద్వారా దాని టర్నోవర్లో గణనీయమైన వృాఎద్ధిని ఆశిస్తోంది.

### అదరగొట్టిన బజాజ్ ఆటో..
## రూ.2లక్షల కోట్లు దాటిన మార్కెట్ విలువ

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ బజాజ్ ఆటో అదరగొట్టింది. షేర్ల బైబ్యాక్ ప్రకటించడంతో మంగళవారం నాటి ట్రేడింగ్లో ఈ కంపెనీ షేర్లు రాణించాయి. దీంతో మార్కెట్ విలువ రూ. 2లక్షల కోట్ల మార్కు దాటింది. నేటి ట్రేడింగ్లో బజాజ్ ఆటో షేర్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. బీఎస్ఈలో షేరు విలువ ఒక దశలో 6.21శాతం పెరిగి 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 1.55శాతం లాభంతో రూ. 7,093.75 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీలో షేరు విలువ 1.76శాతం లాభంలో రూ. 7,107గా ముగిసింది. దీంతో మార్కెట్ విలువ అరుదైన మైలురాయిని అధిగమించింది. నేటి మార్కెట్ ముగిసే సమయానికి సంస్థ మార్కెట్ విలువ రూ. 2,00,880.64కోట్లుగా ఉంది. బజాజ్ ఆటో రూ. 4,000 కోట్ల విలువైన షేర్ల బై బ్యాక్ని సోమవారం ప్రకటించింది. రూ. 10 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరును రూ. 10,000 చొప్పున కొంటామని తెలిపింది.

# టాటా 1 ఎంజితో చేతులు కలిపిన విటోనిక్స్ యుకే




న్యూఢిల్లీ, : భారతదేశం డిజిటల్ హెల్త్కేర్ ప్లాట్ఫారమ్ టాటా 1 ఎంజి మొదటి-రకం ఆఫర్ను తీసుకురావడానికి, హెల్త్ అండ్ వెల్నెస్ ఇన్నోవేషన్లో ప్రముఖ కంపెనీ విటోనిక్స్ యుకేతో చేతులు కలిపింది. సంయుక్తంగా, వారు ఇటీవల విటమిన్ సబ్లింగువల్ స్ప్రేల యొక్క అద్భుతమైన శ్రేణిని పరిచయం చేశారు. ఈ సబ్లింగ్యువల్ స్ప్రే నేరుగా నాలుక కింద వర్తించబడుతుంది, తద్వారా విటమిన్లు మరియు సప్లిమెంట్లు చాలా గొప్ప రక్త సరఫరాను కలిగి ఉన్న నోటిలోని శ్లేష్మ పొర ద్వారా నేరుగా గ్రహించబడతాయి.

టాటా 1ఎంజి వైస్ ప్రెసిడెంట్ - కేటగిరీ మేనేజ్మెంట్ సౌరభ్ గోయెల్, ఈ గేమ్-మారుతున్న సహకారం పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు: టాటా 1ఎంజి వలె, మా ప్రాథమిక దృాఎష్టి ఎల్లప్పుడూ మా కస్టమర్ల శ్రేయస్సుపైనే ఉంది. మేము ఆవిష్కరణ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నాము ఆరోగ్య సంరక్షణ, లో విటోనిక్స్ యుకే విస్తృాఎతమైన పరిశోధన మరియు అభివృద్ధి ప్రయత్నాలను నిశితంగా పరిశీలించిన తర్వాత, ఈ విటమిన్ సబ్లింగువల్ స్ప్రేలు వ్యక్తులు తమ ఆరోగ్యాన్ని కొత్త మరియు అనుకూలమైన రీతిలో బాధ్యత వహించేలా చేయగలవని మేము విశ్వసిస్తున్నాము.

అని అన్నారు. విటోనిక్స్ యుకే మేనేజింగ్ పార్ట్నర్ సతీష్ సుబ్రమణి మాట్లాడుతూ, టాటా 1ఎంజి భాగస్వామ్యంతో మా అత్యాధునిక విటమిన్ సబ్లింగువల్ స్ప్రేలను భారతదేశానికి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ సహకారం భారతీయ మార్కెట్కు వినూత్నమైన వాటిని అందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. సమర్థవంతమైన మరియు అనుకూలమైన ఆరోగ్య పరిష్కారాలు. భారతదేశం యొక్క విశ్వసనీయ డిజిటల్ హెల్త్కేర్ బ్రాండ్ టాటా 1ఎంజితో మా భాగస్వామ్యం, మా ఉత్పత్తుల నాణ్యత మరియు విశ్వసనీయత గురించి గొప్పగా తెలియజేస్తుందని అన్నారు.

# ఈటీఎస్ ఇండియాతో ఫిజిక్స్ వాలా ఒప్పందం



హైదరాబాద్ : భారత్లో అతిపెద్ద విద్యా వేదిక అయిన ఫిజిక్స్ వాలా (పీడబ్ల్యూ), ప్రముఖ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు సంపూర్ణ మార్గదర్శకత్వం మరియు మద్దతును అందించడానికి మరియు గ్రీ ఎ మరియు టోఈఎఫ్ఎల్ ఎ పరీక్షలకు సిద్ధం కావడానికి వారికి సహాయపడటానికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ ఎడ్యుకేషనల్ అసెస్మెంట్, రీసెర్చ్ అండ్ మెజర్మెంట్ ఆర్గనైజేషన్ అయిన యుఎస్ -ఆధారిత ఈటీఎస్ అనుబంధ సంస్థ ఈటీఎస్ ఇండియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. పీడబ్ల్యూ అధికార ప్రతినిధి గౌరవ్ గులారియా మాట్లాడుతూ, ఈటీఎస్ ఇండియాతో మా భాగస్వామ్యం విద్యార్థులను బలోపేతం చేయడం మరియు ప్రపంచ స్థాయి విద్యకు తగిన అవకాశాలు లేని వారి కోసం ప్రపంచ వేదికను సృాఎష్టించడం మా మిషన్లో ఒక పరివర్తనాత్మక ముందడుగు. మన దేశం యొక్క సరిహద్దుల లోపల లేదా అంతర్జాతీయ పరిధులలో అయినా, ఇది విద్యార్థుల ఆకాంక్షలను పెంపొందించడానికి మరియు వారి కలలను కొనసాగించడంలో సహాయపడటానికి నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ప్రతి విద్యార్థి సరైన మార్గదర్శకత్వానికి అర్హుడని మేము విశ్వసిస్తున్నాము మరియు విద్యార్థుల అకడమిక్ ఎక్సలెన్స్ కోసం కొత్త ప్రపంచ అవకాశాలను తెరవాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము... అని అన్నారు.

ఈ భాగస్వామ్యం పై ఈటీఎస్ ఇండియా దక్షిణాసియా కంట్రీ మేనేజర్ సచిన్ జైన్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ఔత్సాహికులకు వారి అంతర్జాతీయ ఉన్నత విద్య అవకాశాలను పెంచడానికి మెరుగైన గ్రీ మరియు టుఎఫ్ల్ పరీక్ష ప్రిపరేషన్ వనరులను అందిస్తుంది. ఫిజిక్స్ వాలా యొక్క టెస్ట్ ప్రిపరేషన్ నైపుణ్యం మరియు రీచ్ ద్వారా వారి అంతర్జాతీయ ఉన్నత విద్య మరియు ప్రపంచ కెరీర్ కలలను సులభతరం చేయడం ద్వారా భారతదేశం నుండి భవిష్యత్తు నాయకులను అభివృాఎద్ధి చేయడానికి మేము సంతోషిస్తున్నాము.

విదేశాల్లో చదువుకునే ఔత్సాహికులకు అందుబాటులో ఉండే, ఫస్ట్ -రేటు విద్యా సాధనాలను అందించడానికి మేము అంకితభావంతో ఉన్నాము అని అన్నారు.

### యూరోపియన్ యూనియన్‌కు
# వస్తువుల రవాణాలో భద్రత విధానాలలో మార్పులు



న్యూఢిల్లీ : యూరోపియన్ యూనియన్లో సముద్ర, అంతర్గత జలమార్గాలు, రోడ్డు, రైలు మార్గాల ద్వారా వస్తువుల తరలింపుకు నూతన ప్రక్రియగా కొత్త కస్టమ్స్ ప్రీ-అరైవల్ సెక్యూరిటీ, భద్రతా వ్యవస్థ - దిగుమతి నియంత్రణ వ్యవస్థ 2 ( - 3 జూన్ 2024 నాటి నుంచి జారీలోకి రానుంది. భద్రత, సురక్షతతో కూడిన డేటా రిపోర్టింగ్ అవసరాలను అన్ని రవాణా విధానాలకు విస్తరించే కొత్త వ్యవస్థలో ఇది మూడవ దశ లేదా రిలీజ్. వస్తువుల వాయు రవాణా కోసం ఇలాంటి అవసరాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. ఈ మూడవ రిలీజ్తో, సముద్ర, లోతట్టు జల మార్గాలు, రోడ్డు మరియు రైలు వాహకాలు తమ రాకకు ముందు యూరోపియన్ యూనియన్కు లేదా దాని ద్వారా పంపిన వస్తువులపై పూర్తి ఎంట్రీ సమ్మరీ డిక్లరేషన్ డేటాను అందించాలి. ఈ బాధ్యతలో ఈ రవాణా విధానాలను ఉపయోగించి వస్తువులను రవాణా చేసే పోస్టల్, ఎక్స్ప్రెస్ క్యారియర్లతో పాటు లాజిస్టిక్స్ ప్రొవైడర్ల వంటి ఇతర పార్టీలకు కూడా సంబంధించినది.

నిర్దిష్ట పరిస్థితులలో, యూరోపియన్ యూనియన్లో నెలకొల్పిన చివరిగా వాటిని అందుకునే వారు కూడా దిగుమతి నియంత్రణ వ్యవస్థ కి ఎంట్రీ సమ్మరీ డిక్లరేషన్ డేటాను సమర్పించవలసి ఉంటుంది. జాప్యాలు, రిస్కును నివారించేందుకు వ్యాపారులు రిలీజ్-3కి ముందుగానే సిద్ధం కావాలని గట్టిగా సలహా ఇస్తున్నారు. వ్యాపారంలో నష్టాలు ఎదుర్కొంటున్న వారు తమ క్లయింట్ల నుంచి కచ్చితమైన మరియు పూర్తి డేటాను సేకరిస్తున్నాయని, వారి ఐటి వ్యవస్థలు, కార్యాచరణ ప్రక్రియలను నవీకరించాలని, వారి సిబ్బందికి తగిన శిక్షణను అందించాలని నిర్ధారించుకోవడం అవసరం. వ్యాపారులు 11 డిసెంబర్ 2023 నుంచి 2కి అనుసంధానం అయ్యేందుకు ముందుగా స్వీయ-అనుకూలత పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలి. కస్టమ్స్ అధికారులతో సందేశాలను యాక్సెస్ చేయగల, మార్పిడి చేయగల సామర్థ్యాన్ని ధృాఎవీకరించాలి. దిగుమతి నియంత్రణ వ్యవస్థ 2 యూరోపియన్ యూనియన్లో ఎంట్రీ, చివరి గమ్య స్థానం మొదటి పాయింట్ వద్ద కస్టమ్స్ కార్యాలయాల మధ్య వస్తువుల కదలికను సులభతరం చేస్తుంది. అలాగే దిగుమతి నియంత్రణ వ్యవస్థ2 27 జాతీయ ఇంటర్ఫేస్లకు బదులుగా అన్ని యూరోపియన్ యూనియన్ కార్యకలాపాల కోసం అన్ని యూఈ సభ్య దేశాల కస్టమ్స్ అధికారులతో కమ్యూనికేట్ చేయడానికి ఒకే యాక్సెస్ పాయింట్ను అందిస్తుంది. వ్యాపారుల కోసం, దిగుమతి నియంత్రణ వ్యవస్థ2 అదనపు సమాచారం, కస్టమ్స్ అధికారులచే ముందస్తు రిస్క్ స్క్రీనింగ్ కోసం అభ్యర్థనలను క్రమబద్ధీకరిస్తుంది, తద్వారా వ్యాపారాలకు పరిపాలనాపరమైన భారాలు తగ్గుతాయి.




గాంధీనగర్ కృాఎత్రిమ మేధ ఆధారిత ఫిన్టెక్ కంపెనీ,ఇన్ఫీబీమ్ అవెన్యూస్ లిమిటెడ్ వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 2024 10వ ఎడిషన్లో భాగస్వామ్యం కోసం గుజరాత్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. రిటైలర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన చెల్లింపులు మరియు ప్లాట్ఫారమ్ల కోసం అత్యాధునిక విజన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -టెక్నాలజీని అభివృద్ధి చేయడానికి గుజరాత్ ప్రభుత్వంతో, దాని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్లో 2030 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 2000 కోట్ల పెట్టుబడిని ప్రతిపాదించింది. గాంధీనగర్లోని న్యూ సచివాలయలోని స్వర్ణిమ్ సంకుల్లో సంతకం కార్యక్రమం జరిగింది, దీనికి గుజరాత్ గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర ఆర్ పటేల్, ఇతర ప్రముఖ మంత్రులు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు అధ్యక్షత వహించారు. ఇన్ఫీబీమ్ అవెన్యూస్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ మెహతా మాట్లాడుతూ.. ఈ అవగాహన ఒప్పందంతో, మేము గుజరాత్ ప్రభుత్వంతో మా భాగస్వామ్యాన్ని పటిష్టం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము, వృాఎద్ధికి మార్గాలను తెరుస్తాము. దేశవ్యాప్తంగా చిల్లర వ్యాపారులు. ఏఐ సాంకేతికత యొక్క విలీనం రిటైలర్ల పోటీతత్వాన్ని పెంచడమే కాకుండా వేగంగా విస్తరిస్తున్న భారతీయ రిటైల్ రంగంలో వినూత్న పరిష్కారాల కోసం గుజరాత్ను ప్రముఖ ఏఐ హబ్గా ఉంచుతుంది. అన్నారు.

# వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 2024

# ఫైర్ బోల్ట్ ఆండ్రాయిడ్ రిస్ట్ ఫోన్ డ్రీమ్ లాంచ్



ప్రముఖ భారతీయ స్మార్ట్ వేరబుల్ బ్రాండ్ ఫైర్ బోల్ట్ వేరబుల్ టెక్నాలజీ యొక్క ల్యాండ్ స్కేప్ను పునర్నిర్వచించడానికి ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆండ్రాయిడ్ స్మార్ట్ వాచ్ అయిన డ్రీమ్ రిస్ట్ ఫోన్ ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఆండ్రాయిడ్ 8.1 ఓఎస్ ను చేర్చడం మరియు గూగుల్ ప్లే స్టోర్ సౌలభ్యంతో ఈ ఫోన్ స్మార్ట్ ఫోన్ యొక్క విస్తృాఎత సామర్థ్యాలను సొగసైన మరియు కాంపాక్ట్ స్మార్ట్ వాచ్ డిజైన్ లోకి మారుస్తుంది. రూ. 5,999 ధర కు ఈ ఫోన్ వినియోగదారుల కు ఫ్లిప్ కార్ట్ , ఫైర్బోల్ట్.కాం, పాన్ ఇండియా ఆఫ్ లైన్ స్టోర్స్ లో జనవరి 10వ తేదీ నుంచి కొనుగోలు చేయ వచ్చు. ఈ రిస్ట్ ఫోన్ 12 విభిన్న రంగులు మరియు స్ట్రాప్ డిజైన్లతో అందిస్తుంది. ఈ 4జీ ఎల్టీఈ నానో సిమ్ ఎనేబుల్డ్ రిస్ట్ఫోన్ 2.02 అంగుళాల ట్రూ వ్యూ డిస్ప్లే, 600 నిట్స్ బ్రైట్నెస్, స్మూత్ 60 హెర్ట్జ రిఫ్రెష్ రేట్తో వైబ్రెంట్ విజువల్స్ ను అందిస్తుంది.

వైఫై, జీపీఎస్ వంటి ఫీచర్లతో కనెక్టివిటీని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది. వినియోగదారులు నిరంతరాయంగా కనెక్ట్ అయి నావిగేట్ అయ్యేలా చేస్తుంది. కార్టెక్స్ క్వాడ్-కోర్ సిపియు 2జిబి ర్యామ్ మరియు 16 జిబి స్టోరేజ్ ద్వారా పవర్ను పొందుతుంది. ఇది బలమైన మరియు సమర్థవంతమైన వినియోగదారు అనుభవాన్ని అందిస్తుంది. ఈ పరికరం సాంకేతిక ఐపి 67 వాటర్ రెసిస్టెన్స్ తో మన్నికైనది.

# అమెజాన్‌లో సంక్రాంతి ఫెస్టివ్ స్టోర్

బెంగళూరు : అమెజాన్ప్రత్యేకంగా రూపొందించబడిన పొంగల్ మరియు సంక్రాంతి ఫెస్టివ్ స్టోర్ సమయంలో ఈ పండగ సీజన్ యొక్క ఉత్తేజభరితమైన డీల్స్ అందుకోండి. కస్టమర్స్ కోసం వివిధ రకాల శ్రేణుల్లో విస్తృాఎత శ్రేణి ఉత్పత్తులను అందిస్తోంది. ఈ ఏకైక గమ్యస్థానం ఎథ్నిక్ వేర్, ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు, హోమ్ డెకార్, ఫ్యాషన్ మరియు సౌందర్య అవసరాలు, యాక్సరీస్, తాజా పండ్లు, కూరగాయలు, పూలు మరియు ఇంకా ఎనో వాటితో సహా వివిధ ఉత్పత్తుల శ్రేణి పై డీల్స్ ను అందిస్తుంది. కస్టమర్స్ ఈ ఆఫర్స్ ను 18 జనవరి 2024 నుండి పొందవచ్చు మరియు తమ ఇంటి నుండి సౌకర్యవంతంగా షాపింగ్ చేస్తూనే భారీగా ఆదా చేయవచ్చు. వన్ ప్లస్, అసూస్, క్యాడ్బరీ, హప్పిలో, ఫిలిప్స్, జస్ట్ హెర్బ్స్, అమూల్, లైజాల్, అనర్వా, ఆశీర్వాద్, గోల్డ్ ఆర్ట్ ఇండియా, లిగ్నమ్ ఆర్ట్స్ వంటి ఆకర్షణీయమైన డీల్స్ ను కొన్ని ప్రముఖ బ్రాండ్స్ అందిస్తున్నాయి. విక్రేతలు నుండి ఆఫర్స్ తో అమెజాన్ పొంగల్ సంక్రాంతి ఫెస్టివ్ స్టోర్ నుండి కస్టమర్స్ కొన్ని ఉత్పత్తులు ఎంచుకోవచ్చు.

# రెనో 2024 మోడల్ కార్స్ లాంచ్
## ఫీచర్స్ అదుర్స్ - ధర ఎంతంటే?



ఫ్రెంచ్ ఆటోమొబైల్ కంపెనీ రెనో ఈ 2024 ప్రారంభంలోనే అప్డేటెడ్ కిగర్, ట్రైబర్, క్విడ్ కార్లను మార్కెట్లోకి తీసుకొచ్చింది. వీటిలో సరికొత్త ఫీచర్లను పొందుపరిచింది. అంతేకాదు ఈ మూడు కార్లను వివిధ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో అందిస్తోంది. వీటిలో అనేక ఫీచర్లను యాడ్ చేసింది. ఈ అప్డేటెడ్ కారుల్లో క్విడ్ అనేది ఒక కాంపాక్ట్ హ్యాచ్బ్యాక్; ట్రైబర్ ఒక కాంపాక్ట్ ఎంపీవీ కార్; కిగర్ ఒక కాంపాక్ట్ సెడాన్. వీటి రెనో క్విడ్ 2024 మోడల్ ఆర్ఎక్స్ఓ వేరియంట్ ఎఎంటి ట్రాన్స్మిషన్తో వస్తుంది. దీనిలో 8 అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ను అమర్చారు. ఈ క్విడ్ కారు 3 సరికొత్త డ్యూయెల్-టోన్ కలర్ ఆప్షన్లతో లభిస్తుంది రెనో క్విడ్ ధర రూ. 4.70 లక్షల నుంచి రూ. 6.12 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రైజ్ రేంజ్లో ఉంటుంది. : ఈ రెనో ట్రైబర్ కారును కొత్తగా స్టీల్త్ బ్లాక్ ఎక్స్టీరియర్ పెయింట్ స్కీమ్తో తీసుకువచ్చారు. దీనిలో డ్రైవర్ సీట్ ఆర్మ్రెస్ట్, పవర్డ్ వింగ్ మిర్రర్స్, ఏడు అంగుళాల టీఎఫ్టీ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్, వైర్లెస్ స్మార్ట్ఫోన్ ఛార్జర్ లాంటి అనేక కొత్త ఫీచర్లను పొందుపరిచారు. రెనో అప్డేటెడ్ ట్రైబర్ ఆర్ఎక్స్ఎల్ వేరియంట్లో రియర్ వైపర్, రివర్స్ పార్కింగ్ కెమెరా, రియర్ ఎయిర్కండిషనింగ్ వెంట్స్, పీఎమ్ 2.5 ఎయిర్ ఫిల్టర్లను అమర్చారు. ఈ ట్రైబర్ కారు, రెనోకు సంబంధించి భారతదేశంలోనే బెస్ట్ సెల్లర్గా ఉంది. మార్కెట్లో ఈ రెనో కిగర్ కారు ధర రూ. 6.50 లక్షల నుంచి రూ. 11.23 లక్షల వరకు ఉంటుంది. రెనో కంపెనీ వచ్చే మూడేళ్లలో న్యూ జనరేషన్ డస్టర్, ఒక 7 సీటర్ మిడ్సైజ్ ఎస్యూవీ సహా, ఒక లోకలైజ్డ్ ఎలక్ట్రిక్ కారును తెచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.

## మోటరోలా నుంచి మరో ఫ్రెండ్లీ 5జీ స్మార్ట్ ఫోన్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ34 5జీ ఫోన్ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 695 ప్రాసెసర్, 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వచ్చింది. ఈ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ. 10,999 పలుకుతుంది. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ. 11,999లకు అందుబాటులో ఉంటుంది. ఈ నెల 17 నుంచి ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ ఫ్లిప్ కార్ట్, మోటరోలా అధికార వెబ్ సైట్, ప్రధాన రిటైల్ స్టోర్లలో లభిస్తుంది. మోటో జీ 34 5జీ ఫోన్ రెండు స్టోరేజీ ఆప్షన్లలో అందుబాటులో ఉన్నది. 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్లలలో లభిస్తుంది. ఐస్ బ్లూ, చార్ కోల్ బ్లాక్, ఓషన్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో వస్తున్నది. గ్రీన్ కలర్ వేరియంట్ బ్యాక్ ప్యానెల్ వెగాన్ లెదర్ ఫినిష్ కలిగి ఉంటుంది. 120 హెర్ట్జ రీఫష్ రేట్తో 6.5-అంగుళాల హెచ్డీ+ డిస్ ప్లే (1600స720 పిక్సెల్స్ రిజొల్యూషన్) కలిగి ఉంటుంది. గరిష్టంగా 500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ అందిస్తుంది. 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాతో డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16 మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా కూడా ఇస్తారు. 20వాట్ల టర్బో చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ వస్తుంది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 695 ప్రాసెసర్తో అత్యంత వేగంగా పని చేస్తున్న 5జీ స్మార్ట్ ఫోన్ ఇది. 3.5 ఎంఎం ఆడియో జాక్, డేటా ట్రాన్స్ ఫర్, చార్జింగ్ కోసం యూఎస్బీ కేబుల్ సపోర్ట్ ఉంటుంది.

# ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్

వినియోగదారులకు ఫ్లిప్కార్ట్ శుభవార్త చెప్పింది. ఫ్లిప్కార్ట్ తర్వలో ఈ ఏడాది తన తొలి ప్రత్యేక సేల్ను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఫ్లిప్కార్ట్ రిపబ్లిక్ డే సేల్ జనవరి 14 నుంచి జనవరి 19 వరకు కొనసాగనుంది. ఇక ఈ సేల్లో ఫ్లిప్కార్ట్ ఐఫోన్15, ఐఫోన్ 14, ఐఫోన్ 13, ఐఫోన్ 12, పిక్సెల్ 7ఏ, శాంసంగ్ గెలాక్సీ ఎస్21 ఎఫ్ఈ 5జీ, మోటరోలా ఎడ్జ్ 40 నియో, శాంసంగ్ గెలాక్సీ ఎస్ 22 5జీ, పిక్సెల్ 8, వివో టీ2 ప్రో, ఒప్పో రెనో 10 ప్రో, వివో టీ2ఎక్స్, పోకో ఎక్స్ 5, రియల్ మీ 11, రెడ్మీ 12, శాంసంగ్ గెలాక్సీ ఎఫ్ 34 5జీ ఫోన్ల పై డిస్కౌంట్లు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇక ఐఫోన్ 15పై డిస్కౌంట్ ఇస్తుంది. ఈ ఫోన్ అసలు ధర రూ. 79,900 నుండి ఉండగా ఫ్లిప్కార్ట్ రూ. 72,999కే అమ్ముతుంది. విజయ్ సేల్స్ ఐఫోన్ 15 సిరీస్ 128జీబీ ఇంట్రర్నల్ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 70,900కి అమ్ముతుంది.

### క్రమంగా దిగివస్తున్న బంగారం ధరలు

దేశంలో బంగారం ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. వెండి ధరలు మాత్రం స్వల్పంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయంటే? . సోమవారం 10 గ్రాముల బంగారం ధర రూ. 64,468గా ఉండగా, మంగళవారం రూ. 195 తగ్గి రూ. 64,273కు చేరుకుంది. సోమవారం కిలో వెండి ధర 73,695 ఉండగా, మంగళవారం రూ. 112 పెరిగి 73, 807కు చేరుకుంది. హైదరాబాద్లో పది గ్రాముల బంగారం ధర రూ. 64,273కు చేరుకుంది. కిలో వెండి ధర రూ. 73,807గా ఉంది విజయవాడలో పది గ్రాముల పసిడి ధర రూ. 64,273కు తగ్గింది. కిలో వెండి ధర రూ. 73,807కు చేరుకుంది విశాఖప ట్నంలో 10 గ్రాముల పుత్తడి ధర రూ. 64, 273గా ఉంది. కిలో వెండి ధర రూ. 73, 8075గా ఉంది. ప్రొద్దుటూరులో 10 గ్రా ముల పసిడి ధర రూ. 64,273కు చేరుకుంది. కిలో వెండి ధర రూ. 73,807కు పెరిగింది.


BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా

NANDYAL - BYRMAL STREET

బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **09.04.2024** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd.**
D.NO:2-444-b-1-A3, GVS Plaza,
Ground Floor Near Madhumani Hospital,
Balaji Complex, Nandyal Town,
Nandyal District, Andhra Pradesh,
Pin – 518501.
Email id - mgbyr3659@muthootgroup.com

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

## 2030 నాటికి రూ.8 లక్షలకోట్ల ఎగుమతులు..?

ప్రపంచ దేశాలు ఆర్థిక మాంద్యంతో సతమతమవుతున్నాయి. భారత్ మాత్రం ఎగుమతుల జోరుతో ముందుకు సాగుతోంది. గత ఏడాదికన్నా ప్రస్తుత సంవత్సరంలో అధిక ఎగుమతులు సాధించింది. చాలా దేశాల ఆర్థిక వ్యవస్థల్లో ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ఇండియా ఎగుమతుల్లో ముందడుగు వేయడం కీలక పరిణామం.దేశీయ వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు రానున్న రోజుల్లో రెట్టింపు అవుతాయని అంచనా వేస్తున్నట్లు కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ భర్త్వాల్ చెప్పారు. ఇటీవల జరిగిన ఇండస్ఫుడ్ షో 2024 కార్యక్రమంలో భర్త్వాల్ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం రూ.4 లక్షలకోట్లుగా ఉన్న వ్యవసాయ ఎగుమతులు 2030 సంవత్సరానికల్లా దాదాపు రూ.8 లక్షలకోట్లకు చేరుతాయని భావిస్తున్నట్లు తెలిపారు. రెడీ-టూ-ఈట్ ఫుడ్ తదితర విభాగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, దిగుమతి దేశాల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక ప్రమాణాల్ని పెంచుకోవడంపై దృష్టి పెట్టాలని పరిశ్రమలకు సూచించారు. ఈ షోను ఆన్లైన్ ద్వారా ప్రారంభించిన వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ బియ్యం, గోధుమ, చక్కెర తదితర ఎగుమతులపై నియంత్రణలు విధించినప్పటికీ, వాటి ఎగుమతి పెరిగిందన్నారు.ప్రపంచ దేశాల్లో భారత్ ఎనిమిదో అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి దేశంగా ఉంది. 2022-23 మొదటి మూడు త్రైమాసికాల్లో ప్రధాన వ్యవసాయ దిగుబడులు, శుద్ధి చేసిన ఉత్పత్తుల ఎగుమతుల్లో 12శాతం వృద్ధి నమోదైంది. వీటి ఎగుమతుల్లో అమెరికా, యూఏఈ, చైనా మొదటి వరుసలో ఉన్నాయి. ప్రపంచ దేశాలు బియ్యం దిగుమతుల కోసం భారత్ నుంచి వివరాలు సేకరిస్తున్న సమయంలో కొత్తగా యూరప్ దేశాలతోపాటు ఈజిప్ట్ ఈ జాబితాలో చేరింది. ఈజిప్ట్ ఇప్పటి వరకు 25 వేల టన్నుల బియ్యం కోసం భారత్కు టెండరు కోరింది.



# భారత్‌కు మాల్దీవుల అధ్యక్షుడు..?



## లక్షద్వీప్ విషయంలో ఇరు దేశాల మధ్య దౌత్యపర విభేదాలు

న్యూఢిల్లీ: భారత ప్రధాని మోదీ పై, లక్షద్వీప్ పరిసరాలపై తమ మంత్రులు, ఎంపీలు చేసిన వ్యాఖ్యలతో మాల్దీవుల () ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఆయా మంత్రులపై వేటు వేసిన అక్కడి సర్కారు.. భారత్ ()తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలోనే ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు త్వరలోనే భారత పర్యటనకు రానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.

ప్రస్తుతం మాల్దీవుల అధికారులు.. అధ్యక్షుడి దిల్లీ పర్యటనకు షెడ్యూల్ ఖరారు చేస్తున్నట్లు సమాచారం. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటివారంలో ఆయన భారత్లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. అయితే, తాజా విభేదాలతో దీనికి ఎలాంటి సంబంధం లేదని, అంతకంటే ముందుగానే మాల్దీవుల ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సదరు కథనాలు వెల్లడించాయి. గతేడాది యూఏఈలో జరిగిన కాప్28 పర్యావరణ సదస్సులో భారత ప్రధాని మోదీతో ముయిజ్జు భేటీ అయ్యారు. ఆ సమయంలోనే ఆయన దిల్లీ పర్యటనపై చర్చ జరిగినట్లు సమాచారం.

ముయిజ్జు ప్రస్తుతం చైనా పర్యటనలో ఉన్నారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే. ఈ సందర్భంగా బీజింగ్ చేపట్టిన బీఆర్ఐ ప్రాజెక్టుపై ప్రశంసలు కురిపించారు. ముయిజ్జుకు డ్రాగన్కు అనుకూలమైన వ్యక్తిగా పేరుంది. ఇక, భారత్తో విభేదాల నేపథ్యంలో స్వదేశంలో ఆయనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆయనపై అవిశ్వాస తీర్మానం తీసుకురావాలని ప్రతిపక్షాలు యోచిస్తున్నాయి.

# బిల్కిస్ బానో కేసు

- సుప్రీం తీర్పు బీజేపీకి చెంపపెట్టు
- నేరగాళ్లకు మద్దతుగా నిలిచిన బీజేపీకి ఇది గుణపాఠం కావాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధిహైదరాబాద్: బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన కీలక తీర్పును అభినందిస్తూ, 11 మంది దోషులకు క్షమాభిక్ష ప్రసాదించే గుజరాత్ ప్రభుత్వ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కోర్టు నిర్ణయాన్ని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి న్యాయాన్ని సమర్థించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు, దేశంలో నేరగాళ్ల మద్దతుదారుగా బీజేపీ పాత్ర ఏపాటిదో సుప్రీం కోర్టు తీర్పు బయటపెట్టిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బిల్కిస్ బానో యొక్క దృఢ సంకల్పం బిజెపి ప్రభుత్వ పాలనపై న్యాయ పోరాటానికి ప్రతీక అని కొనియాడారు, న్యాయ ప్రక్రియ విజయం సాధించిందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తీర్పు బిజెపి మహిళా వ్యతిరేక విధానాలను బట్టబయలు చేసిందని, న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించిందని అన్నారు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బిల్కిస్ బానోను ఆమె స్థైర్యాన్ని ప్రశంసిస్తూ, మహిళల పట్ల బిజెపి ఉదాసీన వైఖరిని ఈ తీర్పు వెల్లడిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దేశంలో మతపరమైన లేదా కుల పరమైన అంశాలకు అతీతంగా న్యాయం జరగాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పి, నేరస్థులను చట్టవిరుద్ధంగా విడుదల చేయడాన్ని సమర్థించే వారికి మందలింపుగా ఈ నిర్ణయాన్ని ఆయన అభివర్ణించారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు బిల్కిస్ బానోకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కోర్టు ఫలితాలను హైలైట్ చేస్తూ పిటిషనర్ యొక్క విధానం చిత్తశుద్ధి లోపించిందని మరియు మోసపూరిత చర్యలకు మద్దతు ఇవ్వడంలో గుజరాత్ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఇది బిజెపి ప్రభుత్వానికి తీవ్ర మందలింపుగా ఆయన అభివర్ణించారు మరియు నేరస్థుల విడుదలకు దోహదపడే వారిని ఖండించినందుకు తీర్పును ప్రశంసించారు. బిల్కిస్ బానో బాధితురాలి నుండి ప్రాణాలతో బయటపడి పోరాట యోధుడిగా మారడం పట్ల ప్రశంసలు వ్యక్తం చేస్తూ, లైంగిక మరియు మత పరమైన నేరాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న దేశవ్యాప్త మహిళలకు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆమెను స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా పేర్కొన్నారు. రెండు దశాబ్దాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తూ, ఎట్టకేలకు న్యాయం బిల్కిస్ బానోకు చేరుతోందని, హేయమైన చర్యలను ఉపేక్షించకూడదని మరియు నేరస్థులు శిక్షించబడకుండా చూసుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.చట్టం మరియు న్యాయ వ్యవస్థ పట్ల బిజెపి ప్రభుత్వానికి గౌరవం లేకపోవడంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను ఆయన సమర్థించారు. దోషులకు ఉప శమనం మంజూరు చేయడం అనేది సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడానికి క్లాసిక్ కేసు అని కోర్టు చేసిన వాదనను పునరుద్ఘాటించారు. బిల్కిస్ బానోపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భారతదేశంలో మహిళా సాధికారతపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ యొక్క బూటకపు వాదనలను బయటపెట్టిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో రేపిస్టులకు ఈ తీర్పు ఒక గుణపాఠంగా నిలుస్తుందని, నిందితులకు అండగా నిలుస్తున్న బీజేపీ నేతలను ఖండిస్తూ, దోషుల విడుదలలో తమ పాత్రకు గుజరాత్, కేంద్ర బీజేపీ ప్రభుత్వాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచానికి కొత్తరూపం ఇద్దాం కదలిరండి

- రీడిజైన్ ద వరల్డ్ పుస్తకం తెలుగు అనువాదం విడుదల
- ఆవిష్కరించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం. పళ్లం రాజు



హైదరాబాద్ : 'రీడిజైన్ ద వరల్డ్' పుస్తకం తెలుగు అనువాదాన్ని బంజారా హిల్స్ లోని హోటల్ తాజ్ కృష్ణలో గల సఫైర్ బాంక్వెట్ హాల్ లో ఆవిష్కరించారు.శాం పిట్రోడా రాసిన ఈ పుస్తకాన్ని పోలదాసు నరసింహారావు తెలుగులోకి అనువదించగా, డాక్టర్ డి. చంద్రశేఖర్ రెడ్డి సంపాదకుడిగా వ్యవహరించారు. శాం పిట్రోడా ఈ కార్యక్రమంలో జూం కాల్ ద్వారా పాల్గొన్నారు. ముఖ్య అతిథులలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం. పళ్ళం రాజు ఉన్నారు. గౌరవ అతిథులుగా మాజీ ఎం.పి. మధు యాష్కీ గౌడ్, పరకాల ప్రభాకర్, మాజీ ఎం.పి. వుండవల్లి అరుణ్ కుమార్, ఎమ్మెల్యే మదన్ మోహన్ ఋఆవు, కేంద్ర మాజీ మంత్రి ఉమ్మరెడ్డి వెంకటేశ్వర్లు, ఐపీఎస్ వి.వి. లక్ష్మీనారాయణ, ఐపీఎస్ ఎన్. సాంబశివ రావు, ఐఏఎస్ కె.ఎన్.కుమార్ పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ సందర్భంగా క్వాడ్ జెన్ వైర్ లెస్ సొల్యూషన్స్ చైర్మన్ సీఎస్ రావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం, ఇలాంటి ఉన్నత నాయకులు, మేధావులతో వేదికను పంచుకోవడం గౌరవంగా భావిస్తున్నాను. 'రీడిజైన్ ది వరల్డ్' పుస్తకానికి ఈ తెలుగు అనువాదం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ పుస్తకం ప్రపంచక్రమం ఎలా, ఎందుకు మారాలి, హైపర్ కనెక్టివిటీ ప్రపంచాన్ని ఎలా మార్చగలదో సూచిస్తుంది. ఈ తెలుగు అనువాదాన్ని పి.ఎన్.రావు తన అద్భుతమైన కృషితో, హైదరాబాదుకు చెందిన ఎమెస్కో ప్రచురణ సంస్థ సహకారంతో చేశారు. ఇది ప్రజాదరణ పొందిన పుస్తకంగా మారుతుందని ఆశిస్తున్నాను. ప్రపంచ నిర్మాణం గురించి, భారతదేశ ఎదుగుదలపై దాని ప్రభావం గురించి రాసిన ఈ తెలుగు అనువాదాన్ని నిజమైన ఆందోళనలను చూపిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు మాట్లాడే ప్రజలు మనమంతా చదవడానికి అర్థమైనది అన్నారు. తనకు తెలుగు అనువాద హక్కులు ఇచ్చినందుకు శామ్ పిట్రోడాకు సి.ఎస్.రావు కృతజ్ఞతలు తెలియజేశారు. విజయ్ కుమార్ నేతృత్వంలోని ఎమెస్కో అనే అత్యంత ప్రజాదరణ పొందిన, చరిత్రాత్మకంగా స్థాపించిన తెలుగు ప్రచురణ సంస్థకు కూడా తన కృతజ్ఞతలు తెలియజేశారు.

# పథకాలే ప్రచార అస్త్రాలు



- ప్రజలలో విస్తృతంగా ప్రచారం
- మెజార్టీ సీట్లను గెలుచుకుందాం
- హై కమాండ్‌కు కానుకగా ఇద్దాం
- సమన్వయంతో ముందుకు సాగుతాం
- విపక్షాల కుట్రలను తిప్పికొడదాం
- జిల్లాల కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలలో విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఐదు జిల్లాల ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాల వారీగా ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల నేతలతో సమావేశం లో మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాను చాటాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని స్పష్టం చేశారు.నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని,త్వరలోనే ఇందిరమ్మ కమిటీలను నియమించి.. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తామని,

నియోజకవర్గాల్లో నిజాయితీ, నిబద్ధత ఉన్న అధికారులను నియమించుకోవాలన్నారు.అవినీతి అధికారులను ప్రోత్సహించేది లేదు. అధికారులు, పోలీసుల బదిలీల్లో పైరవీలకు తావు లేదు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే పనులు చేయొద్దు.ప్రతీ నియోజకవర్గానికి రూ.10 కోట్ల స్పెషల్ డెవలప్ మెంట్ నిధులు కేటాయిస్తున్నాం.ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ మంత్రులకు ఈ నిధుల బాధ్యత అప్పగిస్తున్నాం.ఇంచార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోవాలి... సమస్యలను పరిష్కరించుకోవాలి..పార్టీ , ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లాలి.పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి. పార్లమెంట్ ఎన్నికల్లో 12 స్థానాలకు తగ్గకుండా గెలిపించుకోవాలిఅంటూ ఐదు జిల్లాల నేతలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు .కాంగ్రెస్ పథకాలను ఆర్గారంటీలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రితో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం

## సర్పంచ్‌ల పదవీకాలం పొడిగించండి

### పెండింగ్ బిల్లులను విడుదల చేయండి అంటూ విన్నపం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ' సర్పంచుల రాష్ట్ర కమిటీ నుంచి మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది .గ్రామపంచాయతీలో సర్పంచులు పనిచేసిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, అదే విధంగా గ్రామాలలో గత ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ,గ్రామ లో లింకు రోడ్లు, బిటి రోడ్లను యధావిధిగా కొనసాగిస్తూ పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది.అదేవిధంగా కరోనా టైంలో గ్రామాలలో రెండు సంవత్సరాలు ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేక పోయినం , కావున జనవరి 31న సర్పంచుల కాలపరిమితి అయిపోతుంది కావున స్థానిక గ్రామపంచాయతీలో ఎన్నికలు జరిగే వరకూ గౌరవ సర్పంచ్ లకు అధికారాలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మెడబోయిన గణేష్ ముదిరాజ్, కవిత వెంకటేష్ గౌడ్ ,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తరహాలో ఎన్నికలు



- డిమాండ్ చేస్తున్న ప్రధాన పక్షాలు
- ఏపీలో అవకతవకల నేపథ్యంలో తెలంగాణ ఆ విషయం ప్రస్తావన
- ఎన్నికల అధికారుల దృష్టికి తెచ్చిన వైనం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :సార్వత్రిక ఎన్నికలు సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో మరో తెలుగు రాష్ట్రంలో తెలంగాణ అంశం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి ప్రక్రియను పర్యవేక్షించడానికి కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు ఏపీలో అడుగు పెట్టారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయెల్ విజయవాడకు చేరుకున్నారు. అయితే విచిత్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ తరహా ప్రయోగం చేయాలని ప్రధాన రాజకీయ పక్షాలు ఎన్నికల అధికారులను డిమాండ్ చేస్తుండడం మరో విశేషం.తెలుగుదేశం, జనసేన పార్టీ అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ఇప్పటికే ఎన్నికల అధికారులను కలిశారు. ఏపీలో ఓటర్ల జాబితాలో చోటు చేసుకుంటోన్న మార్పులు చేర్పులపై ఫిర్యాదు చేశారు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.

వారితో సమావేశం ముగిసిన అనంతరం చంద్రబాబు, పవన్ కల్యాణ్ విలేకరులతో మాట్లాడారు. వైఎస్ఆర్సీపీ పాలనలో ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు విజయవంతంగా జరిగాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పకడ్బందీగా వ్యవహరించడం వల్లనే ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఎన్నికల జరిగిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రతిపక్ష నేతలపై అనేక కేసులను పెట్టారని చంద్రబాబు ధ్వజమెత్తారు. వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.

ప్రజల్లో వ్యతిరేకత రావడం వల్ల ఇప్పుడు ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో వేలాది ఓట్లను తొలగించారని విమర్శించారు. ఆయా పరిణామాలన్నింటినీ తాము కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని వివరించారు.

టీడీపీ-జనసేన నేతలపై ఆరువేలకు పైగా కేసులు నమోదయ్యాయని చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో ఎవరినీ పని చేయనివ్వకుండా నిర్వీర్యం చేస్తోన్నారని ఆరోపించారు. తెలంగాణలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగిందని, అలాంటి వాతావరణంలో ఏపీలో ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ఎన్నికల పరిశీలకులు, ఇతర భద్రత బలగాలను ఏపీకి పంపించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఓ సెల్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒక్క దొంగ ఓటు ఉన్నా కూడా తాము ఈసీ దృష్టికి తీసుకెళ్తామని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుంటామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడే వారిపై అవసరమైతే కోర్టుకు వెళ్లి శిక్ష పడేలా చేస్తామని చంద్రబాబు హెచ్చరించారు. పొరుగు రాష్ట్రాల్లో నివసించే వారికి ఏపీలో ఓటు హక్కు కల్పించొద్దనడం సరికాదని వ్యాఖ్యానించారు. రెండు చోట్లా ఓటు ఉండటం నేరమే అయినప్పటికీ.. వేరే రాష్ట్రాల్లో ఓటు హక్కు లేకపోతే ఏపీలో కల్పించాల్సిందేనని డిమాండ్ చేశారు.

### వారి రాజీనామాలు ఆమోదించండి

## ఉద్యోగాల భర్తీ ఆలస్యమవుతోంది

### గవర్నర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ఛైర్మన్, సభ్యుల రాజీనామాలను వెంటనే ఆమోదించాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ను కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. ఈ మేరకు గవర్నర్కు లేఖ రాశారు.టీఎస్పీఎస్సీకి ఛైర్మన్ లేకపోవడంతో ఉద్యోగాల భర్తీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నాం. నెలరోజులుగా ఛైర్మన్, సభ్యుల రాజీనామాలు ఆమోదించలేదు. ఇలా అయితే ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో జాప్యం జరుగుతుంది. ఛైర్మన్ లేకపోవడం వల్ల పరీక్షల నిర్వహణపై ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితి. టీఎస్పీఎస్సీలో అవకతవకలు జరిగాయి. నియామకాల విషయంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. కమిషన్లో జరిగిన తప్పిదాలను గత ప్రభుత్వం కప్పిపుచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉంది అని లేఖలో పేర్కొన్నారు.

## గవర్నర్ తమిళిసైకి షర్మిల ఆహ్వానం



ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ను కలిసి తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించారు. ఈ నెల 18న షర్మిల తనయుడు రాజారెడ్డి, ప్రియల నిశ్చితార్థం, ఫిబ్రవరి 17వ తేదీన పెళ్లి జరగనున్నాయి. ఈ నేపథ్యంలో షర్మిల పలువురు ప్రముఖుల వద్దకు స్వయంగా వెళ్లి పెళ్లి పత్రికను అందిస్తున్నారు. ఇటీవల ఏపీ సీఎం జగన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలకు పత్రికను అందించారు. తాజాగా తెలంగాణ గవర్నర్ తమిళిసైని రాజ్ భవన్లో కలిసి కొడుకు పెళ్లి పత్రికను అందించి... ఆహ్వానించారు. తన కొడుకు పెళ్లికి తప్పకుండా రావాలని కోరారు. అనంతరం ఇరువురు కాసేపు కూర్చొని మాట్లాడుకున్నారు.

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దిగ్భ్రాంతి

## శ్రీరామ శ్రీనివాస్ లేని లోటు పూడ్చలేనిది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ప్రముఖ సంఘ సేవకుడు శ్రీరాంశ్రీనివాస్ ఆకస్మిక మరణం పట్ల రాష్ట్ర విద్యుత్ శాఖా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వ్యక్తిగతంగా తనకు ఆయన ఆత్మీయ మిత్రులని, సూర్యాపేట లో నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో ఆయన భాగస్వామ్యం ఉండేదని గుర్తు చేసుకున్నారు.ముఖ్యంగా సూర్యాపేట జిల్లా పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో సూర్యాపేటలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం తాలూకు జ్ఞాపకాలను ఆయన గుర్తు చెసుకున్నారు.సామాజిక సేవా కార్యక్రమంలో ఆయన పోషించిన పాత్ర వెల కట్టలేనిదని ఆయన కొనియాడారు. అంతకు మించి కరోన వంటి విపత్కర సమయంలో ఆయన తీసుకున్న సేవా కార్యక్రమాలు ఎప్పటికీ ప్రజల మదిలో నిలిచి పోతాయని ఆయన చెప్పారు.అటువంటి వ్యక్తి లేని లోటు పూడ్చ లేనిదన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ సంతాపం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :వరంగల్‌కు చెందిన రామా శ్రీనివాస్ మంగళవారం మృతి చెందడం జరిగింది. సోమాజిగూడ లోని నివాసంలో రామా శ్రీనివాస్ భౌతికకాయానికి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు లు ఘనంగా నివాళులర్పించారు. రామా శ్రీనివాస్ మృతి వార్త తెలియగానే తెలంగాణ భవన్ నుంచి హుటాహుటిన వారు సోమాజిగూడ కు బయలు దేరారు. మోక్షారామా ఫౌండేషన్ తో పలు సేవా కార్యక్రమాలు చేసిన రామా శ్రీనివాస్, అమ్మ ఒడి పేరుతో అనాథలు, వృద్ధులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఈ సంధర్భంగా కేటీఆర్, హరీష్ రావు స్మరించుకున్నారు. రామ శ్రీనివాస మృతి నేపథ్యంలో పలువురు అక్కడకు చేరుకున్నారు . ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



# వైఎస్సార్సీపీ రాజ్యసభ అభ్యర్థులు ఖరారు

● ముగ్గురు అభ్యర్థుల్ని ఖరారు చేసిన సీఎం జగన్
● ముగ్గురిలో ఒక ఎస్సీకి అవకాశం ఇవ్వాలని నిర్ణయం
● త్వరలో పేర్లను వెల్లడించనున్న వైఎస్సార్సీపీ

సూర్య, గుంటూరు బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ నుంచి ఖాళీ కానున్న మూడు రాజ్యసభ స్థానాలకు వైఎస్సార్సీపీ తమ అభ్యర్థులను ఖరారు చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరేళ్ల కింద రాజ్యసభకు ఎంపికైన వారిలో వైఎస్సార్సీపీ నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నుంచి సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్లు ఉన్నారు. వీరి పదవీ కాలం త్వరలో ముగియనుండడంతో మూడు స్థానాలకు ఎన్నిక జరగనుంది. ప్రస్తుత సమీకరణాల మేరకు మూడు స్థానాలను వైఎస్సార్సీపీ గెలిచే అవకాశం ఉంది. ఖాళీ అయ్యే వారి స్థానంలో ముగ్గురు అభ్యర్థులను ఎంపిక చేసిన సీఎం జగన్ వారిలో ఒక ఎస్సీ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. గతంలో రాజ్యసభ సభ్యుల ఎంపికలో బీసీలకు పెద్దపీట వేసిన వైఎస్సార్సీపీ ఈ సారి ముగ్గురు అభ్యర్థుల్లో ఒకరిని ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఎంపిక చేసినట్టు తెలిసింది. త్వరలో ముగ్గురు పేర్లను వైఎస్సార్సీపీ ప్రకటించనుంది.

# దొంగ ఓట్ల చేర్పుకు బాబు భారీ కుట్ర

## మై డ్యాష్ బోర్డు పేరుతో మాల్ ప్రాక్టీస్

● చంద్రబాబు, లోకేష్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి ● గుర్తింపులేని రాజకీయ పార్టీ జనసేన
● తెలుగు రాష్ట్రాల్లో ఒకే ఫేజ్లో ఒకే తేదీలో ఎన్నికలు నిర్వహించాలి
● కేంద్ర ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసిన ఎంపీలు విజయసాయిరెడ్డి, మార్గాని భరత్



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఒకే ఫేజ్లో ఒకే డేట్లో ఎన్నికలు నిర్వహించాలని వైయస్ఆర్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్ను కోరారు. రెండు రాష్ట్రాలకు ఒకే తేదీన ఎన్నికలు పెడితే డూప్లికెట్ ఓటర్లు ఓటు వేయానికి అవకాశం ఉండదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్కుమార్, కమిషనర్లు అనూప్చంద్ర పాండే, అరుణ్ గోయల్తో కూడిన ఉన్నతాధికారుల బృందం విజయవాడకు చేరుకుంది. మంగళవారం వైయస్ఆర్సీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, మార్గాని భరత్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఆరు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. గుర్తింపులేని పార్టీ జనసేనను ఎలా అనుమతించారని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. జనసేనకు ఉన్న గ్లాస్ గుర్తు జనరల్ సింబల్గా గుర్తించడం చట్టవిరుద్ధమని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. సీఈసీ అధికారులకు ఆరు అంశాలపై నివేదిక ఇచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సీఈవో బల్క్ కంప్లెట్స్ను యాక్సెప్ట్ చేయడం సరికాదని తప్పుపట్టారు. ఎన్ని ఓట్లు నిజమైనవని జిల్లా కలెక్టర్లు విచారణ చేయించి నివేదిక ఇచ్చారన్నారు. బోగస్ ఫిర్యాదులు స్వీకరించకుండా ఆదేశాలు ఇవ్వాలి : కర్నూలు జిల్లాలో టీడీపీ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం 67,370 బోగస్ ఓట్లు ఉన్నాయని చెప్పారు.

ఇందులో వీఆర్వోలు విచారణ చేపట్టిన తరువాత 87 శాతం ఓట్లు నిజమైనవని గుర్తించారు. మిగతా ఓట్లు కూడా ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి మారినట్లుగా ఉన్నాయని, కొందరు చనిపోయిన వారి ఓట్లు జాబితాలో ఉన్నాయని తేల్చారని, ఎక్కడా కూడా బోగస్ ఓట్లు లేవని వీఆర్వోల విచారణలో తేలిందన్నారు. విశాఖ జిల్లాలో టీడీపీ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం 67 శాతం నిజమైన ఓట్లుగా తేలిందన్నారు. టీడీపీ ఉద్దేశపూర్వకంగా వైయస్ఆర్సీపీ ఓటర్లను టార్గెట్ చేస్తుందని, ఇలాంటి ఫిర్యాదుదారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ను విజ్ఞప్తి చేశామన్నారు. ఎన్నికల కమిషన్ సీఈవోకు బోగస్ ఫిర్యాదులు స్వీకరించకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరామన్నారు. గతంలో 14, డిసెంబర్ 2023న ఎన్నికల కమిషన్ను కలిసి ఒక నివేదిక ఇచ్చామన్నారు. దీని ప్రకారం టీడీపీ ఇల్లీగల్ చర్యలకు పాల్పడుతుంది. టీడీపీ గ్రామీణ ప్రాంతాల్లో నీ కులం ఏంటి, నీ మతం ఏంటని వివరాలు సేకరిస్తోంది. మై పార్టీ వెబ్ సైట్ను విదేశాల నుంచి ఆపరేట్ చేస్తోంది. దీనిపై ఫిర్యాదు చేశామన్నారు.

లోకేష్, చంద్రబాబుపై తగిన చర్యలు తీసుకోవాలి : ప్రతి ఓటరును టీడీపీ ఆకట్టుకునేందుకు పాల్స్ ప్రామిస్లు ప్రచారం చేస్తోంది. 2024లో మేం అధికారంలోకి వస్తున్నాం. ఐదేళ్లలో ఇన్ని లక్షలు లబ్ధి ఉంటుందని ఆన్లైన్లో బాండ్ ఇస్తున్నారు. ఇది చట్ట విరుద్ధమని ఫిర్యాదు చేశాం. డూప్లికెట్ ఓట్లు ఉన్నాయని, తెలంగాణలో ఓటర్లు ఇక్కడ మళ్లీ నమోదు చేసుకున్నారు. అలాంటి ఓట్లు తొలగించాలని కోరాం. ఒక వ్యక్తి ఒక చోట మాత్రమే ఓటు హక్కు కలిగి ఉండాలని గుర్తు చేశాం. తెలంగాణలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టారు. ఏపీలో ఓటర్లుగా ఎన్రోల్చేసుకోవాలని కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇది చట్ట విరుద్ధం. తెలంగాణలో ఓట్లు తొలగించిన తరువాతే ఏపీలో నమోదు చేసుకోవాలని కోరాం. నారా చంద్రబాబు, నారా లోకేష్ మిగతా టీడీపీ లీడర్లు వైయస్ఆర్సీపీపైనా, సీఎం వైయస్ జగన్పైనా అసభ్యపదజాలం వాడుతున్న విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. వీరిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరాం.

నారా లోకేష్ ప్రతి చోట ఎర్రబుక్ చూపిస్తూ బెదిరిస్తున్నాడు. అధికారులు పొలిటికల్ పార్టీకి పని చేయరు. ఇలాంటి ఆరోపణలు చేస్తూ ఎర్రబుక్లో పేర్లు రాసుకుంటున్నానని హెచ్చరిస్తున్నాడు. అధికారులపై చర్యలు తీసుకుంటామని భయ భ్రాంతులకు గురి చేస్తున్నాడు. లోకేష్, చంద్రబాబుపై తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు, ఏపీలో ఎన్నికలు ఒకే దశలో పెట్టాలని ఎన్నికల కమిషన్ను కోరాం. టీడీపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కూడా మోసపూరితమే. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకు నకిలీ ఓటర్లను చేర్పించారు. ఒకే రోజు ఎన్నికలు నిర్వహించాలని మేం ఎన్నికల కమిషన్ను కోరామని ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు.

## ఏసీబీ కోర్టులో నారా లోకేశ్పై సీఐడీ పిటిషన్ : విచారణ వాయిదా



సూర్య, విజయవాడ బ్యూరో ప్రతినిధి : రెడ్ బుక్ అంశంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పై సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ పై విజయవాడ ఏసీబీ కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. నారా లోకేశ్ తన ప్రసంగాల్లో రెడ్ బుక్ అంశం ప్రస్తావనకు తెస్తుండడం పట్ల సీఐడీ గత నెలలో ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రెడ్ బుక్ పేరుతో లోకేశ్ బెదిరింపులకు పాల్పడుతున్నారని సీఐడీ వివరించింది. లోకేశ్ అరెస్టుకు ఆదేశాలు ఇవ్వాలని తన పిటిషన్ లో కోరింది. దీనిపై డిసెంబరు 28న విచారణ జరగ్గా, జనవరి 9కి వాయిదా పడింది. విచారణ సందర్భంగా. వాట్సాప్ ద్వారా లోకేశ్ కు నోటీసులు పంపినట్టు సీఐడీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పోస్ట్ ద్వారా పంపిస్తే అందుబాటులో లేరని, ఆ నోటీసులు రిటర్న్ అయినట్టు వివరించారు. దాంతో కోర్టు ద్వారా నోటీసులు పంపుతామని ఏసీబీ కోర్టు పేర్కొంది. అనంతరం కేసు విచారణను వాయిదా వేసింది.

## వైసీపీలోకి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి

### శాసనసభ స్పీకర్కు ఫిర్యాదు చేయాలని టీడీపీ నిర్ణయం



సూర్య, అమరావతి బ్యూరో ప్రతినిధి : టీడీపీ తరవున గెలుపొంది వైసీపీలోకి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని టీడీపీ ఫిర్యాదు చేయనుంది. ఈ వ్యవహారంపై బుధవారం శాసనసభ స్పీకర్కు ఫిర్యాదు అందించాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది. వల్లభనేని వంశీ, కరణం బలరాం, వాసుపల్లి గణేష్, మద్దాల గిరిపై టీడీపీ అనర్హత పిటిషన్ దాఖలు చేయనుంది. ఇప్పటికే వైసీపీలో సస్పెండ్ అయి టీడీపీలోకి వచ్చిన నలుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్కు వైసీపీ ఫిర్యాదు చేసింది. టీడీపీ కూడా ఫిర్యాదు చేస్తుండటంతో అనర్హత రాజకీయం రసవత్తరంగా మారింది.

## ఎన్టీఆర్ ప్రమాణస్వీకారం ఫొటో పంచుకున్న చంద్రబాబు

● 1983 ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనం ● ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఎన్టీఆర్ ● తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటారన్న చంద్రబాబు ● ఎన్టీఆర్ స్ఫూర్తిగా మహోదయం కోసం ఉద్యమిద్దాం అని పిలుపు



సూర్య, గుంటూరు బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక ప్రభంజనం. ఆ వెంటనే ఎన్నికల్లో నెగ్గడం ఒక చరిత్ర. ఈ ఘనతలను సాధ్యం చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు. చలనచిత్ర కథానాయకుడిగా విశ్వవిఖ్యాతి పొందిన ఆయన ఎన్టీఆర్ గా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో రాజకీయ రంగ ప్రవేశం చేయడమే కాదు, ఏకంగా ముఖ్యమంత్రి పీఠాన్ని కూడా అధిష్ఠించారు. దీనికి సంబంధించి టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు స్వర్గీయ ఎన్టీఆర్ కు సంబంధించిన ఆసక్తికర ఫొటో పంచుకున్నారు. 41 ఏళ్ల క్రితం 1983లో ఇదే రోజున నందమూరి తారక రామారావు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటారు. దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. ఆ చరిత్ర వునరావృతం కావాలి. విధ్వంసకర పాలకుల పీడ నుంచి తెలుగు జాతి విముక్తిని పొంది ప్రపంచంలోనే అత్యున్నత స్థానాన్ని అందుకోవాలి. ఎన్టీఆర్ స్ఫూర్తిగా ఆ మహోదయం కోసం ఉద్యమిద్దాం అని చంద్రబాబు పిలువునిచ్చారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటేఎన్టీఆర్ 1983లో టీడీపీని గెలిపించుకుని సీఎం అయ్యే సమయానికి చంద్రబాబు కాంగ్రెస్ లో ఉన్నారు. ఆ ఎన్నికల్లో చంద్రగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రబాబు టీడీపీ అభ్యర్థి చేతిలో ఓటమిపాలయ్యారు. అప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న చంద్రబాబు ఎన్టీఆర్ ప్రభంజనం కారణంగానే ఓ సామాన్య అభ్యర్థి చేతిలో పరాజయం చవిచూడాల్సి వచ్చింది.

## రజకుల అభివృద్ధి జగన్తోనే సాధ్యం

● రజకులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి వారిని జగన్ ప్రోత్సహిస్తున్నారు ● 18 లక్షల రజక కుటుంబాలకు డిబిటి, నాన్ డిబిటిల ద్వారా 17 వేల కోట్ల రూపాయల లబ్ధి ● బిసి,ఎస్సి,ఎస్టి,మైనారిటీలను ప్రోత్సహించేందుకు జగన్ కట్టుబడి ఉన్నారు ● రజకుల ఆత్మీయ సమావేశంలో వైయస్సార్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకష్ణారెడ్డి



గుంటూరు : బిసిలు అగ్రవర్ణాలతో పోటీ పడే విధంగా నాయకత్వ లక్షణాలను పెంపొందిం చుకోవాలని వైయస్సార్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డి అన్నారు. వైయస్ జగన్ అమలు చేస్తున్న పథకాల వల్ల అత్యధికంగా లబ్ధి పొందుతున్నది బిసి,ఎస్సి,ఎస్టి,మైనారిటీ వర్గాలేనని తెలియచేశారు.తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన రజకుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి రజక కార్పోరేషన్ ఛైర్మన్ మీసాల రంగయ్య అధ్యక్షత వహించారు. సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ పథకాలకు సంబంధించి చూసినట్లయితే గత నాలుగున్నరేళ్ల కాలంలో 18 లక్షల కుటుంబాలకు డిబీటి ద్వారా అంటే నేరుగా ఆయా కుటుంబాల అకౌంట్లలో 5,600 కోట్ల రూపాయలు వేయడం జరిగింది.అదే విధంగా నాన్ డిబిటి లను కూడా కలుపుకుంటే 17 వేల కోట్ల రూపాయలు రజక కుటుంబాలకు అందచేయడం జరిగిందన్నారు.ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త సగర్వంగా చెప్పుకోవచ్చని వివరించారు. ఈ విధంగా వైయస్ జగన్ ప్రభుత్వం చేసిన లబ్ధిని ఆయా రజక సంఘాలు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటుచేయడం ద్వారా వారి కుటుంబంలోని ప్రతి ఒక్కరికి తెలియచేయాలన్నారు. తద్వారా జగన్ తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం ద్వారా రజకులు మరింత అభివద్ధి పథంలో నడిచేందుకు వీలు కలుగుతుందనే విషయం గుర్తించాలన్నారు. దేశంలో బిసిలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాలలో కూడా 50 శాతం ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలకు నామినేటెడ్ పదవులు ఇవ్వలేదనే వాస్తవాన్ని గమనించాలన్నారు. గతంలో రాజకీయపార్టీలు ఆయా వర్గాలను కేవలం ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకులుగానే చూశాయన్నారు. జగన్ బిసిలను ఆర్ధికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, పారిశ్రామిక పరంగా అగ్రవర్ణాలతో పోటీ పడేవిధంగా చేయాలనే తపన జగన్ గారిదన్నారు. గతంలో రజకులకు చంద్రబాబు కేవలం ఇస్త్రీ పెట్టెలు ఇచ్చి ఆదరణతో ఆదరించానని మభ్యపుచ్చారన్నారు. బిసిల సమస్యల పరిష్కారం కోసం వెళ్తే చంద్రబాబు అవమానించి నేడు జయహో బిసి అంటూ సభలు పెట్టి ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు. బిసిలు ముమ్మాటికి చంద్రబాబును నమ్మేస్థితిలో లేరని అన్నారు. వైయస్ రాజశేఖరరెడ్డి గాని, నేడు జగన్ కాని రజకులు నేటి సమాజానికి అనుగుణంగా అభివద్ధి చెందాలనే దిశగా పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. రజక కార్పోరేషన్ ఛైర్మన్ మీసాల రంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రజకుల అభివృద్ధికి జగన్ చేస్తున్న కృషిని ప్రతి నియోజకవర్గానికి తీసుకువెళ్తానని తెలియచేశారు. పలు రజక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ రజకుల సమస్యలను సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

### ఆల్ తెలుగు ప్రజా పార్టీ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ కే శివ భాగ్య రావు



సూర్య, విజయవాడ బ్యూరో ప్రతినిధి : ఆంధ్ర రాష్ట్రంలో రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా సత్సంకల్పంతో ముందుకు వెళుతున్నామని తెలుగు ప్రజా పార్టీ నేషనల్ ప్రెసిడెంట్ కె శివ భాగ్య రావు అన్నారు. విజయవాడ గవర్నర్ పేట ఆల్ తెలుగు ప్రజా పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ కే శివ భాగ్య రావు మాట్లాడుతూ ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాబోవు ఎన్నికలలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో, 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో అభ్యర్థులను పోటీలో పెడుతున్నట్లు చెప్పారు. ఏటీపీ పార్టీ సంకల్పం బీసీ 'వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి' ని ముఖ్యమంత్రి చేయడం ,ప్రతి కుటుంబాన్ని లక్షాలాధికారులని చేయడం, అవినీతి రహిత పాలన అందించడం వంటి నినాదాలతో పాటు 12 గ్యారెంటీ హామీలతో ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి గడపను తాకడమే కాక ప్రజలలోనికి పార్టీ విధివిధానాలు, సంక్షేమ పథకాలు తీసుకు వెళ్లడం తద్వారా ఆంధ్ర రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాబోతుందన్నారు. వుట్టిన ప్రతి బిడ్డకు తక్షణమే లక్ష రూపాయలు డిఫాజిట్ చేయడం, భూమిలేని ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు భూమి కేటాయించడం, ప్రతి పేదవానికి వ్యవసాయం వ్యాపారం అభివృఎద్ధి కొరకు పదివేల నుండి 10 లక్షల వరకు పావలా వడ్డీకే రుణం, కేజీ నుండి పీజీ వరకు అందరికీ కార్పొరేట్ ఉచిత విద్య, ముఖ్య మంత్రి నుండి సామాన్య ప్రజల వరకు ఉచిత వైద్య పరీక్షలు మందులు అందించడం, రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రముగా తయారు చేయడం, నిరుద్యోగ నిర్మూలన చేయడం, అవినీతి నిర్మూలన, విడతల వారీగా మద్యం నిషేధం ,పేదలకు ఉచిత న్యాయ సహాయం, వాలంటీర్ వ్యవస్థను పూర్తి జీతంతో నియమించడం,కావులకు 15% రిజర్వేషన్స్, జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరు ఎంతో వారికి అంత అనే విధంగా రిజర్వేషన్లు కల్పించడం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ స్పోర్ట్స్ పర్సన్ డా. తమనం విజయ్ కుమార్, స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ కె రవికుమార్, చింతల కృఎష్ణ ద్రాక్షారం సూరిబాబు,రిక్కా గురుమూర్తి , ధనాలకోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రి కార్యాలయంలో ప్రజా సంకల్పయాత్ర సంబరాలు



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర కు ఐదేళ్లు పూర్తి కావడంతో కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరులో ఘనంగా సంబరాలు చేశారు. హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. హోంమంత్రి చేతుల మీదుగా కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ జగనన్న ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారంలోకి రాగానే అప్పుడు ఇచ్చిన హామీలను దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 99.9 శాతం అమలు చేయడం జరిగిందన్నారు. అలాంటి ప్రజాసేవకుడుని ప్రతి ఒక్కరు ఆదరించి వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు ముందుడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎల్లలు దాటినా తెలుగువారంతా ఒక్కటే

### ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా

సూర్య, విజయవాడ బ్యూరో ప్రతినిధి : దేశ ఎల్లలు దాటినప్పటికీ ప్రాంతాలతో సంబంధం లేకుండా తెలుగు వారంతా ఒక్కరేనని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి అంజద్ బాషా అన్నారు. ఉమ్రా చేసేందుకు ఆయన కుటుంబసమేతంగా సౌదీ అరేబియాకు వెళ్లారు. పర్యటన ముగిసిన అనంతరం స్వదేశానికి తిరిగి వెళ్తున్న సమయంలో జెద్దాలో సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) ప్రతినిధి బృందంతో ఆయన మాట్లాడారు. కుల,మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా తెలుగు వారందరూ ఒకటేనని వ్యాఖ్యానించారు. తద్వారా భారతీయ ప్రతిష్ఠను పెంపొందించాలని సూచించారు. దేశంలో ఆదర్శవంతంగా చెప్పే కేరళ రాష్ట్రం కన్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెరుగ్గా ఉందన్నారు.

# ప్రతీ పేద కుటుబానికి ప్రభుత్వం అండ

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



తణుకు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి లబ్ధి చేకూరిందంటే అది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అలోచనే అని రాష్ట్ర పౌరసరఫరాల, శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. మంగళవారం తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం నుంచి మంత్రి కారుమూరి చేపట్టిన ప్రజా దీవెన పాద యాత్ర 9వ రోజు పూర్తయింది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో అందించిన సంక్షేమ, అభివృఎద్ధి పథకాల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పాదయాత్రలో గ్రామస్తులు నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరికీ వారికి నేరుగా బ్యాంకు ఖాతాల్లోకే జమ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని పట్ల ప్రతి కుటుంబం తమ కుటుంబం సభ్యునిగా భావించి అండగా నిలవాలని మంత్రి కోరారు. సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన వారు ఆనందం వ్యక్తం చేస్తూ ఏ గడపకు వెళ్ళినా అపూర్వ స్వాగతం పలుకుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో కోట్ల రూపాయల విలువైన అభివృఎద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. గత టీడీపీ పాలనలో గ్రామంలో లక్షల్లో కూడా ఖర్చు చేయలేదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్సీపీ ఘన విజయం సాధిస్తుందని చెప్పారు. ప్రజలందరికీ మేలు జరగడంతోనే ప్రజలంతా అండగా ఉన్నారని చెప్పారు. మీకు, మీ కుటుంబానికి ఈ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాల వలన మేలు జరిగితేనే ఓటు వేయాలని ధైర్యంగా అడిగే నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు.

టీడీపీ హయాంలో దోచుకో, దాచుకో, పంచుకో అనే విధంగా వాళ్ల పాలన ఉండేదని, ఏమాత్రం అభివృఎద్ధి జరగలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో అర్హతే ప్రామాణికంగా పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మంగళవారం ఇరగవరం మండలం రేలంగి, ఎర్రయ్య చెరువు, గొల్లగుంట, వెంద్రవారి పాలెం, గుబ్బలవారి పాలెం, గొల్లమాల పల్లి, పిల్లివారి పాలెం, చిన రామునిలు చెరువు, హనుమాజి పాలెం గ్రామాల్లో పాదయాత్ర నేటికి ముగిసింది. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఇరగవరం మండలం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, ఇరగవరం ఎంపీటీసీ కొప్పిశెట్టి మంగతాయారు, అత్తిలి మండలనం పార్టీ అధ్యక్షులు పైబోయిన సత్యనారయణ, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు మంగెన సూర్య, అత్తిలి ఏఎంసీ చైర్మాన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ పెనుమత్స సుబ్బరాజు, శెట్టిబలిజ కార్పోరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, రేలంగి పార్టీ అధ్యక్షులు వులువు అనిల్ కుమార్, రేలంగి సొసైటీ అధ్యక్షులు నడింపల్లి శ్రీరామరాజు, తణుకు నియోజక వర్గ పరిశీలకులు జక్కంశెట్టి సత్య రాజేంద్రప్రసాద్, తణుకు, రేలంగి మహిళా అధ్యక్షులు నూకలు కనక దుర్గ, మెట్ల కిరణ్మయి, రేలంగి ఎంపీటీసీ డి మహాలక్ష్మి, రేలంగి 2వ వార్డు మెంబర్ వులువు సునీల్ కుమార్, వైసీపీ సెక్రటరీ ఎఎంసీ డైరెక్టర్ తాతిపూరి బోస్, రేలంగి ఎక్స్ సర్పంచ్ మైనం పాము, ఇరగవరం వైసీపీ నేతలు జవ్వాది సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీఆర్వోల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ధర్మాన ప్రసాదరావు



వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వీఆర్వోల రాష్ట్ర క్యాలెండర్ ను రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆవిష్కరించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో రెవెన్యూ మంత్రి చాంబర్లో రాష్ట్ర రెవిన్యూ మంత్రికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ప్రతినిధులు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విఆర్ఓల ఇతర సమస్యలపై చర్చించి వెంటనే వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లలో రేషియో, వన్ టైం సెటిల్మెంట్ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కామన్ డిడిఓ ఫైల్ విషయంలో చర్యలు తీసుకోవాలని, సర్వే ఎగ్జామ్స్ లో ఫెయిల్ అయిన గ్రేడ్ 2 వీఆర్వోల విషయంలో కూడా చర్యలు తీసుకుని అందరికీ ప్రొబిషన్ డిక్లేర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, వి. ప్రసన్న లక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ అనూష, చైతన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు,ప్రభాకర్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీరామ చంద్ర మూర్తి, పల్నాడు జిల్లా సత్తెనపల్లి డివిజన్ అధ్యక్షులు, రామ్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు, గురవయ్య పాల్గొన్నారు.

# ఇది ఎన్నికల నామ సంవత్సరం

## ప్రపంచంలో 40 దేశాలలో ఎన్నికలు
## అన్నింటా భారతీయుల తీర్పే కీలకం



**ఈ సంవత్సరం ఎన్నో దేశాలు, ఎంతోమంది ప్రపంచ నేతల భవితవ్యాన్ని నిర్ణయించబోతోంది. దాదావు 70కిపైగా దేశాల అధికార పీఠాలను అధిరోహించేది ఎవరనేది ఈ ఏడాదిలోనే తేలనుంది. మొత్తం మీద 15 ఆఫ్రికన్ దేశాలు, 9 అమెరికన్ దేశాలు, 11 ఆసియా దేశాలు, 22 యూరోపియన్ దేశాలు, ఓసీనియాలోని నాలుగు దేశాలు ఈ ఏడాది ఎన్నికలకు వెళ్లనున్నాయి. ప్రపంచ జనాభాలో సగానికిపైగా నెలవై ఉన్న ఈ దేశాల్లో జరగబోయే ఎన్నికల్లో వచ్చే తీర్పు అనేది అంతర్జాతీయ సమాజం పోకడలపై గణనీయ ప్రభావాన్ని చూపించనుంది. ఎందుకంటే.. ఆయా దేశాల్లో ఏర్పడే కొత్త ప్రభుత్వాల విధానాలు, వ్యూహాలు.. మునుపటి ప్రభుత్వాల కంటే భిన్నంగా ఉంటాయి. ఈ మార్పులకు అనుగుణంగా వాటి విదేశీ సంబంధాలు, వాణిజ్య ప్రణాళికలు, ఆర్థిక సంస్కరణలు, సైనిక వ్యూహాలు మారిపోతాయి. ఫలితంగా ఆ 70కిపైగా దేశాల ప్రజలతో పాటు వాటి ఇరుగు పొరుగు దేశాల ప్రజలు కూడా ఒక కొత్త మార్పును ఫీల్ అవుతారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**

మనదేశంతో పాటు 40కి పైగా దేశాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ప్రపంచ చరిత్ర లోనే అత్యంత ప్రజాస్వామిక సంవత్సరంగా నిలిచిపోనుంది. చరిత్రలో ఎప్పుడూ లేనట్టుగా మెజార్టీ ప్రపంచ జనాభా ఓటేసే ఏడాది 2024. జనవరి 13న తైవాన్ అధ్యక్ష ఎన్నికలతో ప్రజాస్వామ్యం పండుగ ప్రారంభమౌతుంది. తైవాన్ ఎన్నికల ఫలితాలు.. అమెరికా–చైనా సంబంధాల భవిష్యత్తు తేల్చనున్నాయి. తైవాన్ లో ఎన్నికలు ఉత్కంఠగా మారతాయని భావిస్తున్నారు. అమెరికా, ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్, యూకే, రష్యా, మెక్సికో, శ్రీలంక, తైవాన్, సౌతాఫ్రికాతో పాటు 27 సభ్య దేశాలున్నఈయూ ఎన్నికలు కూడా ఈ ఏడాదే. స్టాలిన్ తర్వాత సుదీర్ఘకాలం రష్యాలో అధికారంలో ఉన్న నేత పుతిన్.. మరోసారి అధికారంలోకి రావడం లాంఛనమే. బ్రిటన్ లో రిషి సునాక్.. లేబర్ పార్టీ నుంచి గట్టి ప్రతిఘటన ఎదుర్కుంటున్నారు. ఏకంగా 40 దేశాల్లో నాయకత్వ మార్పుకు ఎన్నికలు శ్రీకారం చుట్టనున్నాయి. అంటే ఓ రకంగా ప్రపంచ రాజకీయ నాయకత్వానికి కొత్త రక్తం ఎక్కించినట్టే.

### రెండు భీకర యుద్ధాలు మధ్య

రెండు భీకర యుద్ధాలు మధ్య 40కిపైగా దేశాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో, వివిధ స్థాయిల్లో ఉన్న దేశాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మన పొరుగుదేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్ లోనూ ఈ ఏడాది ప్రథమార్థంలోనే ఎన్నికలు జరగనున్నాయి. 2009లో అధికారంలోకి వచ్చిన షేక్ హసీనాపై బంగ్లాదేశ్ లో అసంతృప్తి ఉంది. పాక్, బంగ్లా ఎన్నికల ఫలితాలు ద్వైపాక్షిక సంబంధాలనే కాదు.. ఇండియా జాతీయ భద్రతకు కూడా కొత్త సవాళ్లు విసరొచ్చు. బ్రిటన్ లో రిషి సునాక్ గడ్డు పరిస్థితి ఎదుర్కుంటున్నారు. ఇప్పటికే అక్కడ మూడేళ్లలో ముగ్గురు ప్రధానులు మారారు. బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్ తర్వాత సునాక్ వచ్చారు. సునాక్ కు కష్టాలు తప్పడం లేదు. సొంత పార్టీలోనే ఆయన విధానాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. రైట్ వింగ్ కు, మధ్యేవాదులకు మధ్య ఘర్షణ జరుగుతోంది. ముఖ్యంగా వలసల విషయంలో సునాక్ నిర్ణయం తీసుకోవడం సంక్లిష్టంగా మారింది.

### నిరంకుశ దేశాలలోనూ

ధనిక దేశాలైన అమెరికా, యూకే, బలహీన దేశమైన సౌత్ సూడాన్, రష్యా, ఇరాన్ లాంటి నిరంకుశ దేశాలు, తైవాన్, ఉక్రెయిన్ లాంటి సంఘర్షిత



దేసాలు, ఇలా అన్నిచోట్లా ఎన్నికలైతే జ రుగుతున్నాయి. కాకపోతే కొన్నిచోట్ల ఎన్నికలు బాగా స్వేచ్ఛగా జరగొచ్చు. మరికొన్నిచోట్ల పరిమిత స్వేచ్ఛతో జరగొచ్చు. కానీ ఎన్నికలంటూ జరగటం కచ్చితంగా ప్రజాస్వామ్యానికి శుభ సంకేతమే. ఉదారవాద ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డ పరిస్థితుల్లో ఇన్ని దేశాల్లో ఎన్నికలు జరగనుండటం ఆసక్తికరంగా మారింది. ఉత్తర ధృవం నుంచి దక్షిణ ధృవం వరకు ఉన్న పలు దేశాలు ఎన్నికల క్రతువులో పాలుపంచుకుంటున్నాయి.

కొన్ని దేశాల్లో పేరుకే ఎన్నికలు జరుగుతున్నాయని, ప్రజాస్వామ్యంలోకి నియంతృత్వం చొరబడుతోందని ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చెందుతున్నారు. కానీ ప్రజాస్వామ్యానికి ఇంకా దీర్ఘాయువు ఉందనే ఊరట ఇస్తూ.. రికార్డు స్థాయిలో పలు దేశాల్లో ఎన్నికలు జరుగుతున్న ఏడాదిగా 2024 చరిత్ర కెక్కనుంది. ప్రపంచానికి అవసరమైనప్పుడల్లా కొత్త నాయకత్వం వచ్చి తీరుతుంది. ప్రజాస్వామ్యంలో మరింత వేగంగా నాయకత్వ మార్పు జరుగుతుంది. ప్రస్తుత నేతల పాలనా కాలంలో జరిగిన అన్ని ఘటనల్నీ బేరీజు వేసే జనం.. తమ అభిప్రాయాన్ని ఓటు రూపంలో నిర్మొహమాటంగా వెల్లడిస్తారు.

### దవ్యోల్బణం భయపెడుతోంది.

సాధారణంగా అయితే ఎన్నికలు జరిగే ఏడాదిని ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకోవాలి. కానీ ఇప్పుడు కష్ట సమయం నడుస్తోంది. జరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం భయపెడుతోంది. ఆర్థిక అనిశ్చితి కొనసాగుతోంది. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ఎన్నికల ఫలితాలు మరింత దుష్పరిణామాలకు దారితీస్తాయోమోననే భయాలు లేకపోలేదు. మార్చిలో రష్యా అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. పుతిన్ విజయం లాంఛనమే. ఇక్కడ ఫలితాలు ముందే ఫిక్స్ అవుతాయని, నకిలీ అధ్యక్ష అభ్యర్థుల ఉంటారనే ప్రచారం ఉంది. ఉక్రెయిన్ యుద్ధంలో పుతిన్ వెంట ఎంతమంది రష్యన్లు ఉన్నారన్నదే తేలుతుంది. ప్రపంచంలో 40కి పైగా దేశాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. 40కి పైగా దేశాల్లో జరిగే ఎన్నికలు కేవలం ఆయా దేశాల విధానాలనే కాదు. ప్రపంచ కూటములు, కీలక వేదికలు, ప్రభావిత నిర్ణయాలను మార్చేస్తాయా అనే కోణంలోనూ చర్చ జరుగుతోంది. కొన్ని దేశాల ఎన్నికల ఫలితాలు ప్రపంచం గతిని మార్చేస్తాయి.

### 5వ సారి అధికారంలోకి షేక్ హసీనా



బంగ్లాదేశ్ ప్రధాని తన పార్టీ పార్లమెంటు సీట్లలో సగానికి పైగా కైవసం చేసుకోవడంతో ప్రపంచంలోనే ఎక్కువ కాలం పనిచేసిన మహిళా ప్రభుత్వాధినేతగా తన బిరుదును నిలుపుకుంటారు.బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా తన ప్రత్యర్థులు మరియు ఓటర్లు బహిష్కరించిన ఎన్నికల్లో సగానికి పైగా పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకోవడంతో ప్రపంచంలోనే అత్యధిక కాలం పనిచేసిన మహిళా ప్రభుత్వాధినేతగా తన బిరుదును నిలుపుకున్నారు. హసీనా అవామీ లీగ్ పార్టీ సాధారణ పార్లమెంట్ మెజారిటీ కోసం 299 సీట్లలో కనీసం 157 స్థానాలను గెలుచుకుంది. ఒక స్థానానికి ఎన్నికలు వాయిదా పడ్డాయి. దాదాపు 40 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. 2018లో జరిగిన పోల్స్లో 80% భాగస్వామ్యానికి ఇది చాలా తగ్గుదల, ఎందుకంటే ఎన్నికలకు దూరంగా ఉండేలా ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చేసిన ప్రచారాన్ని ఓటర్లు గమనించారు మరియు ఎన్నికలకు ముందు ఆమె ప్రభుత్వం చేపట్టిన భారీ అణిచివేతపై దృష్టిని ఆకర్షించారు.

### ప్రవాస భారతీయులకు కీలకం

ఈ ఏడాది నవంబరులో అమెరికాలో ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే అంతకంటే ముందు 2024 జనవరి నుంచి రిపబ్లికన్, డెమొక్రాట్ పార్టీలు తమ అధ్యక్ష అభ్యర్థుల ఎంపికకు కసరత్తును మొదలుపెడతాయి. ఈ ప్రక్రియను ప్రైమరీ అని పిలుస్తారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే ఆయన పోటీకి అనర్హుడని ఇప్పటికే రెండు కోర్టులు తీర్పు ఇచ్చాయి. ఈ పరిణామాలు ట్రంప్ పోటీకి పెద్ద అడ్డుగోడగా నిలిచే అవకాశం ఉంది. వీటిపై జనవరిలో అమెరికా సుప్రీంకోర్టు ఇవ్వనున్న తీర్పుపై ట్రంప్ రాజకీయ భవితవ్యం డిసైడ్ అవుతుంది. ఒకవేళ ఆయనకు ఛాన్స్ గల్లంతైతే రిపబ్లికన్ పార్టీ తరఫున భారత సంతతి నేతలు వివేక్ రామస్వామి, నిక్కీ హేలీ అధ్యక్ష అభ్యర్థిత్వ బరిలో తలపడతారు. మరోవైపు ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు, డెమొక్రటిక్ పార్టీ నేత జో బైడెన్ మరోసారి ఎన్నికల్లో పోటీ చేస్తానని చెబుతున్నప్పటికీ.. ఆయన వయసు ఇప్పటికే 80 దాటడం పెద్ద మైనస్ పాయింట్గా మారే రిస్క్ ఉంది. ఇక్కడ ఏర్పడే కొత్త ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల ప్రభావం లక్షలాది మంది ప్రవాస భారతీయులపై పడుతుంది.

- 700కుపైగా సీట్లున్న యూరోపియన్ యూనియన్లో ఈ ఏడాది జూన్లోనే ఎన్నికలు జరుగుతాయి. 27 యూరోపియన్ దేశాలకు చెందిన 40 కోట్ల మంది ఓటుహక్కును వినియోగించుకుంటారు.మెక్సికో, దక్షిణాఫ్రికా, ఇరాన్, ఇండోనేషియా దేశాల పార్లమెంటరీ ఎన్నికలు కూడా ఈ ఏడాదే జరుగుతాయి. మొత్తం మీద 15 ఆఫ్రికన్ దేశాలు, 9 అమెరికన్ దేశాలు, 11 ఆసియా దేశాలు, 22 యూరోపియన్ దేశాలు, ఓసీనియాలోని నాలుగు దేశాలు ఈ ఏడాది ఎన్నికలకు వెళ్లనున్నాయి.

**సత్యగోపాల్- హైదరాబాద్**

### బ్రిటెన్‌లో ముందస్తు – అగ్రరాజ్యంలో ఏడాది ఆఖర్లో



**వచ్చే ఏడాది నవంబర్లో అమెరికా ఎన్నికలు జరుగనున్నాయి.అమెరికా ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ తరవున ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి అదృుఎష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అయితే ఆయనకు వయసు (81 ఏళ్లు) మైనస్ పాయింట్గా మారనుంది.రిపబ్లికన్ పార్టీ నుంచి అమెరికా ప్రెసిడెంట్ అభ్యర్థిత్వం కోసం 77 ఏండ్ల మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి, భారత సంతతి నాయకురాలు నిక్కీ హేలీ హోరాహోరీగా తలపడుతున్నారు.అమెరికాలో భారతీయులు అత్యధికంగా ఉంటారు. అక్కడ కొత్తగా ఏర్పడే సర్కారును బట్టి ప్రవాస భారతీయుల భవితవ్యం ఆధారపడి ఉంటుంది. వీసాల సంఖ్య పెంపు, గ్రీన్కార్డుల జారీ వంటి అంశాలపై నూతన ప్రభుత్వం నిర్ణయాలు కీలకంగా మారుతాయి.**

**బ్రిటన్లో ముందస్తు ఎన్నికల సూచనలు కనిపిస్తున్నాయి. జూన్లో మెక్సికో అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఆ దేశ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన వారిలో ఇద్దరు మహిళలు ముందంజలో ఉండటం గమనార్హం. దక్షిణాఫ్రికా ఎన్నికలు కూడా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.స్వతంత్రంగా ఉండేందుకు మొగ్గుచూపే డీపీపీ అభ్యర్థి చింగ్ తే.. తైవాన్ ఎన్నికల్లో గెలిచే సూచనలు కనిపిస్తుండటం చైనాకు మింగుడు పడని అంశం.హిమాలయ దేశం భూటాన్లో ఇప్పటికే మొదటి విడత ఎన్నికలు ముగిశాయి. జనవరి 9న రెండో విడత పోలింగ్ జరుగనుంది. అక్కడ జరిగిన మొదటి విడత ఎన్నికల్లో భారత్కు అనుకూలంగా వ్యవహరించే పీడీపీ ముందంజలో నిలిచింది.**

### ఇండియాలో


**భారత్ 2024 సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతోంది. వరుసగా మూడోసారి అధికారం చేపట్టడంపై ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మూడోసారి ప్రధాని తానేనని, ఆ ఐదేళ్ల కాలంలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని చెబుతున్నారు. మరోవైపు, భాజపాను ఓడించేందుకు విపక్షాలన్నీ కలిసి ఇండియా కూటమి పేరుతో బరిలో దిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఏప్రిల్ లేదా మేలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.**

**అధికార బీజేపీ, ఇండియా కూటమి మధ్య హోరాహోరీ పోటీ ఉంది. హిందీ బెల్టు రాష్ట్రాలు, హిందూ ఓటర్లపైనే బీజేపీ ఆశలు పెట్టుకుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసి చతికిలపడ్డ కాంగ్రెస్.. ఇండియా కూటమి సహకారంతో బీజేపీని ఎదుర్కొనేందుకు రెడీ అవుతోంది.**



### పుతిన్‌కు మళ్లీ పట్టం.. ?

రష్యాలోనూ 2024 మార్చిలో ఎన్నికలు జరగనున్నాయి. సుదీర్ఘ కాలంగా రష్యాలో అధికారంలో ఉన్న 71 ఏళ్ల పుతిన్ మరోసారి పోటీ చేయనున్నారు. 2036 వరకు అధ్యక్షుడిగా కొనసాగేందుకు అనుగుణంగా రష్యా రాజ్యాంగంలో ఇప్పటికే పుతిన్ సవరణ చేశారు. అప్పటివరకు అధికారంలో కొనసాగితే అత్యధిక కాలం రష్యాను పాలించిన జోసెఫ్ స్టాలిన్ను పుతిన్ అధిగమిస్తారు.ఉక్రెయిన్ యుద్ధాన్ని సాకుగా చూపించి పుతిన్ తన రాజకీయ ప్రత్యర్థులపై ఉక్కుపాదం మోపారు. చిరకాల ప్రత్యర్థి నావెల్నీ ఇప్పటికే జైలులో ఉన్నారు.



సూర్య
విజయవాడ
బుధవారం
10 జనవరి 2024




## భారత్‌పై గెలవాలంటే ఫస్ట్ అతడినే ఔట్ చేయాలి.. కోహ్లిని కాదు!

భారత్ మరో సమరానికి సిద్ధమైంది. జనవరి 11 నుంచి స్వదేశంలో అఫ్గానిస్థాన్తో టీ20 సిరీస్ ఆడనుంది. జూన్లో జరగనున్న టీ20 ప్రపంచకప్ ముందు భారత్ తలపడే ఆఖరి టీ20 సిరీస్ ఇదే. అయితే అఫ్గానిస్థాన్తో టీ20 సిరీస్ ముగిసిన అనంతరం స్వదేశంలో ఇంగ్లాండ్తో భారత్ అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. టెస్టు ఛాంపియన్ షిప్లో టాప్-2లో స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలంటే టీమిండియాకు ఇంగ్లాండ్తో జరిగే టెస్టు సిరీస్ ఎంతో కీలకం.అయితే భారత్ పర్యటనకు వస్తున్న ఇంగ్లాండ్కు ఆ జట్టు మాజీ స్పిన్నర్ పనేసర్ కొన్ని కీలక సూచనలు చేశాడు. భారత్లోని టర్నింగ్ పిచ్లపై టీమిండియా బ్యాటర్లు స్పిన్లో ప్రతిదాడికి దిగడానికి ప్రయత్నిస్తారని, రోహిత్ శర్మను వీలైనంత తొందరగా ఔట్ చేయాలని పనేసర్ అన్నాడు. అలాగే తన దృష్టిలో రవిచంద్రన్ అశ్విన్ మిస్టరీ స్పిన్నర్గా కొనియాడాడు.”టర్న్ అవుతున్న బంతుల్ని భారత్ బ్యాటర్లు దూకుడుగా ఎదుర్కొంటారు. నిర్భయంగా ఆడతారు. టీమిండియాలో కీలక ప్లేయర్ రోహిత్ శర్మ. టర్నింగ్ పిచ్లపై అతడు దిగ్గజ డాన్ బ్రాడ్మన్ వంటి ఆటగాడు. రోహిత్ రికార్డులు నమ్మశక్యంగా ఉండవు. రోహిత్ను త్వరగా ఔట్ చేస్తేనే ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ విజయం సాధించగలదు. రోహిత్ను తొందరగా ఔటైతే.. టీమిండియా ప్లాన్-కి వెళ్తుంది. ఆ సమయంలో యువ ఆటగాళ్లపై ఒత్తిడి తీసుకురావచ్చు. ఇది టెస్టు సిరీస్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది”” అశ్విన్ విభిన్న బంతుల్ని సంధించేలా సిద్ధంగా ఉంటాడు. అతడు బౌలింగ్లో అభివృద్ధి చెందుతూనే ఉన్నాడు. టర్నింగ్ పిచ్పై వికెట్లు సాధించడం అన్ని వేళల్లో అంత ఈజీ కాదు. కానీ అశ్విన్ పరిస్థితులకు తగ్గట్టుగా మారిపోతూ సత్తాచాటుతుంటాడు. అశ్విన్ ఒక యాప్ లాంటి వాడు. ప్రతి ఆరు నెలలకు అప్డేట్ అవుతూనే ఉన్నాడు. అందుకే అతడు తన కెరీర్లో రాణిస్తున్నాడు”
”అశ్విన్ బౌలింగ్ విషయంలో నేను ఓ విద్యార్థి. అతడి బౌలింగ్లో కొత్త విషయాన్ని తెలుసుకుంటూనే ఉన్నాను. అదే అతడి బలం. అతడు ఓ అద్భుతమైన బౌలర్” అని పనేసర్ అన్నాడు.

### రాష్ట్రపతి నుంచి అర్జున అవార్డు స్వీకరించిన

# టీమిండియా పేసర్ మహ్మద్ షమీ



భారత్ తరఫున అంతర్జాతీయంగా సత్తా చాటిన అత్యంత ప్రతిభావంతులైన పేసర్లలో మహ్మద్ షమీ ఒకడు. ఇటీవల ముగిసిన వరల్డ్ కప్ లో షమీ బౌలింగ్ ప్రదర్శన అతడి పేస్, స్వింగ్ నైపుణ్యాలకు అద్దం పడుతుంది. ఎప్పటినుంచో టీమిండియాకు షమీ ప్రధాన బౌలర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. కేంద్రం షమీకి అర్జున అవార్డు ప్రకటించిన సంగతి తెలిసిందే.
జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కొన్ని రోజులు ఆనందంగా జీవిస్తే మరికొన్ని రోజులు.. ప్రపంచంలో ఉన్న కష్టాలన్నీ మనకే ఉన్నాయా? అనిపిస్తోంది. అపర కుబేరుడి నుంచి సాధారణ కూలీ వరకు ప్రతీ ఒక్కరి జీవితం ఇలానే ఉంటుంది. ఊహించని పరిణామాలు..అనూహ్య పరిస్థితులు ప్రతీ ఒక్కరిని ఉక్కిరి బిక్కిరి చేస్తాయి.కష్టాలకు కుంగిపోకుండా.. సంతోషాలకు ఉప్పొంగిపోకుండా.. పరిస్థితులకు తగ్గట్లు నడుచుకుంటూ ముందుకు సాగడమే జీవితం. టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ జీవితం కూడా అంతే.! భారత క్రికెట్లోకి తార జువ్వలా దూసుకొచ్చిన షమీ.. వ్యక్తిగత జీవితంలో ఏ మనిషి ఎదుర్కోకూడని కష్టాలను అనుభవించాడు.
ఏ తండ్రి సహించని మానసిక వ్యధను భరించాడు. ఏ భర్త తట్టుకోలేని టార్చర్ను ఎదుర్కొన్నాడు. కట్టుకున్న భార్యే ఫిక్సర్, ఛీటర్, రేపిస్ట్ అంటూ నిందలు మోపడంతో తీవ్ర డిప్రెషన్లోకి వెళ్లిన అతను ఆత్మహత్యాయత్నం కూడా చేశాడు. ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. కానీ ఈ కష్టాలు ఏవీ షమీ సక్సెస్ను ఆపలేకపోయాయి.తండ్రిగా.. భర్తగా.. వ్యక్తిగత జీవితంలో మహమ్మద్ షమీ విఫలమైనా.. అంతర్జాతీయ క్రికెటర్గా మాత్రం సూపర్ సక్సెస్ సాధించాడు. వన్డే ప్రపంచకప్లో సంచలన ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించాడు. తద్వార భారత రెండో అత్యున్నత క్రీడా పురస్కారమైన అర్జున అవార్డును అందుకున్నాడు.
మంగళవారం జరిగిన జాతీయ క్రీడా పురస్కారాల కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మహమ్మద్ షమీ ఈ అవార్డు స్వీకరించాడు. అత్యున్నత క్రీడా పురస్కారాన్ని షమీ అందుకున్న సందర్భంగా అభిమానులు.. అతని కష్టాలను గుర్తు చేస్తూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.
కట్టుకున్న భార్య.. కన బిడ్డ దూరమైనా.. సతీమణి చేసిన ఆరోపణలకు షమీ తన ఆటతోనే బదులిచ్చాడు. విధిరాత పెట్టిన పరీక్షల్లో నెగ్గి ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు.పెళ్లాం దూరమైందని, టార్చర్ పెడుతుందని ఆత్మహత్యలు చేసుకునే ఈ రోజుల్లో ఓ అంతర్జాతీయ క్రికెటర్గా తన సమస్యలను అధిగమించి ప్రపంచకప్ 2023లో తన అవకాశం కోసం ఎదురు చూసి సత్తా చాటడం కాకుండా.. హయ్యెస్ట్ వికెట్ టేకర్గా నిలిచి అర్జున అవార్డును అందుకోవడం అద్భుతమని నెటిజన్లు కొనియాడుతున్నారు. పెళ్లాం టార్చర్ను తట్టుకొని నిలబడిన షమీ.. చాలా గొప్పోడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.మహమ్మద్ షమీ కష్టానికి దక్కిన ప్రతిఫలం అర్జున అవార్డ్ అని అభిప్రాయపడుతున్నారు. కన్న కూతురు ఐసీయూలో చికిత్స తీసుకుంటున్నా... భారత్ తరఫున టెస్ట్ మ్యాచ్ ఆడిన మహమ్మద్ షమీ డెడికేషన్కు వచ్చిన గుర్తింపు అని కొనియాడుతున్నారు.

## దక్షిణాఫ్రికాకు ఐసీసీ షాక్.. భారత్‌ను విమర్శించే దేశాలకు చెంపపెట్టు

న్యూలాండ్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టెస్టులో భారత్ విజయం సాధించి టెస్టుసిరీస్ను 1-1తో సమం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ పిచ్ విషయంలో విమర్శలు వెల్లువెత్తాయి. బ్యాటింగ్ చేయడానికి అనూకూలంగా లేదని, ప్రమాదకర పిచ్గా మాజీ క్రికెటర్లు విమర్శించారు. అంతేగాక చరిత్రలో నిలిచిపోయే పేలవమైన రికార్డులు నమోదయ్యాయి.అత్యంత తక్కువ బంతుల్లో ఫలితం వచ్చిన టెస్టుగా ఈ మ్యాచ్ రికార్డులకెక్కింది. కేవలం ఒకటిన్నర రోజుల పాటు సాగిన ఈ మ్యాచ్ ఫలితం 106.2 ఓవర్లలోనే తేలింది. అంతేగాక టెస్టులో తొలి రోజు 23 వికెట్లు పడటం 122 ఏళ్లలో ఇదే తొలిసారి. 1902లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్లో తొలి రోజు ఏకంగా 25 వికెట్లు పడ్డాయి. ఆ తర్వాత ఇదే అత్యుత్తమం.టీమిండియా తొలి ఇన్నింగ్స్లోనూ ఓ పేలవమైన రికార్డు నమోదైంది. 153/4తో ఉన్న భారత్.. అదే స్కోరుకు ఆలౌటై చెత్త రికార్డు నమోదు చేసింది. టెస్టు స్కోరులో ఒక్క పరుగు కూడా జత చేయకుండా ఆరు వికెట్లు కోల్పోయిన తొలి జట్టుగా నిలిచింది. అయితే విమర్శలకు కేరాఫ్ అడ్రస్గా నిలిచిన న్యూలాండ్స్ పిచ్కు ఐసీసీ రేటింగ్ ఇచ్చింది. 'అసంతృప్తికర పిచ్' గా పేర్కొంది. దాంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చింది.డీమెరిట్ పాయింట్లను అయిదేళ్ల వరకు ఐసీసీ పరిగణనలోకి తీసుకుంటుది. ఏదైనా వేదిక(స్టేడియం) ఆరు డీమెరిట్ పాయింట్లు పొందితే ఏడాది పాటు నిషేధాన్ని ఎదుర్కొంటుంది. అంటే 12 నెలల పాటు సదరు స్టేడియంలో అంతర్జాతీయ మ్యాచ్ను నిర్వహించలేరు. కాగా, పిచ్ గురించి ఇరు జట్ల కెప్టెన్లు రోహిత్ శర్మ, డీన్ ఎల్గర్తో పాటు మ్యాచ్ రిఫరీ క్రిస్ బాడ్ కూడా అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.
”న్యూలాండ్స్ పిచ్పై బ్యాటింగ్ చేయడం చాలా కష్టంగా ఉంది. మ్యాచ్ ఆద్యంతం బంతి వేగంగా, భయంకరంగా బౌన్స్ లభించింది. బ్యాటర్లు షాట్లు ఆడటం కష్టమైంది. విపరీతమైన బౌన్స్తో చాలా మంది బ్యాటర్లు బంతిని గ్లవ్స్కు తగిలించుకుని వికెట్లను చేజార్చుకున్నారు” అని మ్యాచ్ రిఫరీ బ్రాడ్ రిపోర్ట్లో పేర్కొన్నాడు. అయితే బౌన్సీ పిచ్లు గొప్పవని, భారత్ స్పిన్ పిచ్లు మ్యాచ్కు అనుకూలం కావని పేర్కొనే దేశాల మాజీలకు.. ఐసీసీ ఇచ్చిన రేటింగ్ చెంపపెట్టులాంటిదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.



## ఆర్సీబీకి ఆడకుంటే కెరీర్ నాశనం చేస్తానని బెదరించారు: ప్రవీణ్ కుమార్

ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ తనను బెదిరించారని టీమిండియా మాజీ పేసర్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఐపీఎల్ అరంగేట్ర సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)కి ఆడనని చెప్పినందుకు కెరీర్ నాశనం చేస్తానని బెదరించాడని ప్రవీణ్ కుమార్ గుర్తు చేసుకున్నాడు.
తాజాగా ఓ యూట్యూబ్ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్కు సంబంధించిన ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అరంగేట్ర ఐపీఎల్ సీజన్లో ఆర్సీబీకి బదులు ఢిల్లీ క్యాపిటల్స్కు ఆడుతానని చెప్పినందుకు లలిత్ మోడీ బెదిరించారని గుర్తు చేసుకున్నాడు.
ఐపీఎల్ ఆరంభ సీజన్లో నేను ఆర్సీబీ తరఫున ఆడాలని భావించలేదు. ఎందుకంటే నా స్వస్థలం మీరట్కు బెంగళూరు చాలా దూరం. పైగా నాకు ఇంగ్లీష్ కూడా వచ్చేది కాదు. అక్కడి ఫుడ్ కూడా నచ్చేది కాదు. దాంతో నా స్వస్థలానికి దగ్గరగా ఉన్న ఢిల్లీ డేర్ డేవిల్స్ ఫ్రాంచైజీకి ఆడాలని భావించా.
కానీ ఓ వ్యక్తి.. ఓ పేపర్ మీద నా సంతకం తీసుకున్నాడు. నిజానికి అది ఐపీఎల్ కాంట్రాక్టు సంబంధించిన పేపర్ అని నాకు తెలియదు. ఇదే విషయాన్ని నేను అప్పట్లోనే ఐపీఎల్ ఛైర్మెన్ లలిత్ మోడీకి చెప్పా. కానీ ఆయన నన్ను బెదిరించాడు. ఒప్పందం ప్రకారం ఆర్సీబీకి ఆడకపోతే.. కెరీర్ నాశనం చేస్తానని బెదిరించాడు.'అని ప్రవీణ్ కుమార్ గుర్తు చేసుకున్నాడు.



ఇక పాకిస్థాన్ బౌలర్లు బాల్ టాంపారింగ్ చేసేవాళ్లని ప్రవీణ్ కుమార్ ఆరోపించాడు. 'గతంలో బాల్ టాంపారింగ్ బాగా జరిగేది. పాకిస్థాన్ బౌలర్లే ఎక్కువగా బాల్ టాంపరింగ్ చేసేవారు. దాదాపు ప్రతీ బౌలర్ కూడా బంతి ఆకారాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసేవారు. పాకిస్థాన్ ప్లేయర్లు పైకి ఒకలా.. లోపల మరోలా ఉంటూ ఎక్కువగా అబద్దాలు ఆడేవారు.'అని ప్రవీణ్ కుమార్ చెప్పుకొచ్చాడు.
ఇక 2007లో అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్రం చేసిన ప్రవీణ్ కుమార్.. 2012లో చివరి మ్యాచ్ ఆడాడు. భారత్ తరఫున 6 టెస్టు, 68 వన్డేలు, 10 టీ20లు ఆడాడు. ఈ మూడు ఫార్మాట్లలో కలిపి 122 వికెట్లు తీసాడు. ఐపీఎల్లో 119 మ్యాచ్లు ఆడిన అతను 90 వికెట్లు పడగొట్టాడు. 2017లో చివరగా ఐపీఎల్ మ్యాచ్ ఆడాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ లయన్స్ ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించాడు.

### అవన్నీ నాకు తెలియదు...

## ఇండియానే ఫస్ట్: ధోనీ



లక్షద్వీప్ పరిసరాలపై మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు దీనిపై నిరసన వ్యక్తం చేశారు. భారత్ను అవమానపరిచేలా ఉన్నవాళ్ల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అంతేగాక మాల్దీవులకు వెళ్లకుండా మన దేశంలోని అందమైన బీచ్లకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.
ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కూడా టూరిజం గురించి మాట్లాడాడు. ఓ కార్యక్రమానికి హాజరైన ధోనీని ఓ మహిళ.. విహారయాత్రలకు ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నారని ప్రశ్నించింది. దీనికి ధోనీ ఇలా బదులిచ్చాడు. ” నేను ఎక్కువగా ప్రయాణాలు చేస్తాను. అయితే అవన్నీ విహారయాత్రల కోసం కాదు. క్రికెట్లో భాగంగా విదేశాలకు వెళ్లాను. కానీ అక్కడ ప్రదేశాలేమి చూడలేదు. క్రికెట్ ఆడి తిరిగి వచ్చేవాడిని. సరదాగా గడిపేవాడిని కాదు”
”కానీ నా భార్య ప్రయాణాలను ఎక్కువగా ఇష్టపడుతుంది. నాకు సమయం దొరికినప్పుడు మేం వెళ్లాలని భావిస్తున్నాం. అయితే మేం ఇండియా నుంచే మొదలుపెడతాం. మన దేశంలో ఎన్నో అందమైన ప్రాంతాలు ఉన్నాయి. ఇతర దేశాలకు వెళ్లే కంటే ముందే తొలుత భారత్లోని పర్యటిస్తాం” అని ధోనీ తెలిపాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది.
మాల్దీవుల వివాదం ఏంటి?
ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్షద్వీప్లో పర్యటించారు. సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సముద్ర తీరాన కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు ట్విటర్లో పోస్ట్ చేస్తూ.. ”లక్షద్వీప్ సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి సంభ్రమాశ్చర్యంలో మునిగిపోయా. అక్కడి ప్రకృతి అందాలు, ప్రశాంతమైన వాతావరణం మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సాహసాలు చేయాలనుకునేవారు లక్షద్వీప్ను కూడా వీక్షించండి” అని మోడీ ట్వీట్ చేశారు.
దీంతో తమ పర్యాటర రంగానికి ప్రభావం చూపిస్తుందని భావించిన మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. పర్యాటకంలో తమ దేశంతో భారత్ పోటీ పడలేదని నోరు జారారు. మాల్దీవులు అందించే సర్వీస్, పరిశుభ్రత అందించలేరని, ఇండియా గదుల్లో దుర్వాసన వస్తుందని అతిగా వ్యాఖ్యలు చేశారు. దీంతో భారత్లోని ప్రముఖ బీచ్లను ప్రస్తావిస్తూ సెలబ్రెటీలు, నెటిజన్లందరూ పోస్టు పెట్టారు. సచిన్ టెండూల్కర్, వీరేంద్ర సెహ్వాగ్, హార్దిక్ పాండ్య కూడా ట్వీట్ చేశారు.

### హనుమంతుడి భక్తుడిని..

## అందుకే అలా జరిగింది

దక్షిణాఫ్రికా ప్లేయర్



తాను శ్రీరాముడి, హనుమంతుడి భక్తుడిని అని దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహారాజ్ తెలిపాడు. ఇటీవల దక్షిణాఫ్రికా పర్యటనను భారత్ ఘనంగా ముగించిన సంగతి తెలిసిందే. అయితే వన్డే సిరీస్, టెస్టు సిరీస్లో కేశవ్ మహారాజ్ బ్యాటింగ్కు వచ్చిన ప్రతి సందర్భంలో స్టేడియంలో 'రామ్.. సియా రామ్' సాంగ్ ప్లే చేశారు. ప్రభాస్ నటించిన ఆదిపురుష్ సినిమాలోని 'రామ్.. సీతా రామ్' మెలోడియస్ హిందీ వెర్షన్ సాంగ్ అది.అయితే తాను బ్యాటింగ్కు వచ్చినప్పుడు ఆ సాంగ్ ప్లే చేయడానికి గల కారణాలను కేశవ్ మహారాజ్ వివరించాడు. ”అది నా ఎంట్రీ సాంగ్. రాముడి, హనుమంతుడి భక్తుడిని. కాబట్టి స్టేడియంలో అడుగుపెట్టే సమయంలో అదే నాకు సరైన పాటగా భావిస్తున్నా” అని కేశవ్ పేర్కొన్నాడు. భారత్-దక్షిణాఫ్రికా మూడో వన్డేలో కేశవ్ మహారాజ్తో కేఎల్ రాహుల్ సాంగ్ గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. 'కేశవ్ భాయ్.. నువ్వు బ్యాటింగ్కు వచ్చిన ప్రతిసారి ఇదే సాంగ్ ప్లే అవుతుంది' అని రాహుల్ అన్నాడు.కాగా, కేశవ్ మహరాజ్ భారత్ సంతతికి చెందినవాడు. అతడి పూర్వీకులు ఉత్తరప్రదేశ్లో నివసించేవారు. 19వ శతాబ్దంలోనే దక్షిణాఫ్రికాకు వలస వెళ్లారు. అయితే భారత్ ప్రపంచంలో భీకర ప్రత్యర్థిగా కేశవ్ అభిప్రాయపడ్డాడు. ”టీమిండియా ఎల్లప్పుడూ భీకర ప్రత్యర్థి. ప్రపంచంలో అత్యుత్తమంగా ఉండాలంటే, అత్యుత్తమ ఆటగాళ్లతోనే మనల్ని మనం పరీక్షించుకోవాలి. భారత్తో పోటీపడటం గొప్ప సవాలుగా ఉంటుంది. అది ఉత్తేజకరమైన సిరీస్ అని కేశవ్ మహారాజ్ పేర్కొన్నాడు.దక్షిణాఫ్రికా పర్యటనలో టీ20 సిరీస్ను 1-1తో సమం చేసిన టీమిండియా వన్డే సిరీస్ 2-1 తేడాతో నెగ్గింది. ఆసక్తికరంగా సాగిన టెస్టు సిరీస్ను 1-1తో సమం చేసింది. తొలి టెస్టులో ఘోరపరాజయం చవిచూసిన భారత్ రెండో టెస్టులో పుంజుకుని చరిత్రాత్మక విజయం సాధించింది. అయితే ఆఖరి టెస్టు అనంతరం కేశవ్ మహారాజ్కు విరాట్ కోహ్లి తన టెస్టు జెర్సీని అందించాడు. ఈ విషయాన్ని కేశవ్ ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నాడు.

# విజయ్ దేవరకొండ చేతుల మీదుగా కన్యాకుమారి టీజర్



ఆనంద్ దేవరకొండ హీరోగా పుష్పక విమానం సినిమా రూపొందించి ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు దామోదర. ఆయన ప్రస్తుతం రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై దర్శక నిర్మాతగా కన్యాకుమారి సినిమాను తెరకెక్కిస్తున్నారు. గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. కన్యాకుమారి టీజర్‌ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. టీజర్ చాలా బాగుందని ప్రశంసించిన విజయ్ దేవరకొండ, కన్యాకుమారి మూవీ టీమ్ కు తన బెస్ట్ విశెస్ తెలియజేశారు. తను అనుకున్న విషయాన్ని మొహం మీదే చెప్పేసే శ్రీకాకుళం అమ్మాయి కన్యాకుమారి. పెళ్లి చూపులకు వచ్చిన అబ్బాయిని 'నీది విగ్గు కదా..! అని అడిగే బెరుకులేని యువతి. కన్యాకుమారి అందానికి ఊర్లో అబ్బాయిలు వెంటపడితే చెంప చెళ్లుమనిపిస్తుంటుంది. ఈ పిల్లకు పొగరు అని అనుకున్నా పట్టించుకోదు. కన్యాకుమారి డిగ్రీ చదివినా.. .చీరల కొట్టులో పని చేయాల్సివస్తుంది. కన్యాకుమారి క్యారెక్టర్ లో గీత్ సైని పర్ ఫార్మెన్స్ ఎనర్జిటిక్ గా ఉంది. శ్రీచరణ్ రాచకొండకు కూడా మంచి డెబ్యూ మూవీ కానుంది. ఒక యూనిక్ కాన్సెప్ట్ తో పుష్పక విమానం సినిమాను రూపొందించిన దర్శకుడు దామోదర తన సెకండ్ ప్రాజెక్ట్ తో మంచి విలేజ్ బ్యాక్ డ్రాప్ ఎంటర్ టైనర్ ను తెరకెక్కించినట్లు టీజర్ తో తెలుస్తోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాక కన్యాకుమారి సినిమా రిలీజ్ డేట్ ను మూవీ టీమ్ అనౌన్స్ చేయనున్నారు.

# ఘనంగా షార్ట్‌కట్ షో రీల్, పోస్టర్

ప్రముఖ కొరియోగ్రాఫర్ ఆట సందీప్ హీరోగా షర్మిళ కంచి సమర్పణలో డి.ఎల్. ఎంటర్‌టెన్‌మెంట్స్, ఆర్.కె. క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై రామకృష్ణ కంచి రచన, దర్శకత్వంలో తోట రంగారావు, పున్నపు రజనీకాంత్ నిర్మించిన డార్క్ యాక్షన్ ఎంటర్‌టెనర్ షార్ట్‌కట్. విజయానికి అడ్డదారులు లేవు అనేది



ట్యాగ్‌లెన్. సోమవారం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఈ చిత్రం షో రీల్, పోస్టర్ విడుదల వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హీరో శివాజీ విచ్చేశారు. అలాగే బిగ్‌బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్‌తో పాటు, కంటెస్టెంట్లు, మల్కాజ్‌గిరి ఏసీపీ విచ్చేశారు. ఈ సందర్భంగా హీరో శివాజీ మాట్లాడుతూ... సందీప్ మంచి ఆటగాడు. బయట డాన్స్‌మాస్టర్‌గానే కాదు.. బిగ్‌బాస్‌లో కూడా బాగా ఆడాడు. మంచి వ్యక్తి. నాకు సందీప్ చిన్నతనం నుంచి తెలుసు. కష్టపడటం అంటే ఇష్టపడే వ్యక్తి. ఈ సినిమాలో అతను డాన్స్‌లే కాదు.. మంచి యాక్షన్ సీన్‌లు కూడా చేశాడు. హీరోగా కూడా తప్పకుండా సక్సెస్ అవుతాడనే నమ్మకం నాకు ఉంది. మంచి మెసేజ్ ఓరియెంటెడ్‌గా వస్తున్న ఈ చిత్రానికి పనిచేసిన యూనిట్ అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. హీరో సందీప్ మాట్లాడుతూ... ఇది నా రెండో సినిమా. మంచి మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ కావడంతో కథ విన్న వెంటనే ఒప్పేసుకున్నాను. రామకృష్ణగారు ప్యాషనేట్ డెరెక్టర్. దాదాపు 15 శాఖలపై పూర్తి అవగామన ఉన్న వ్యక్తి. నన్ను సపోర్ట్ చేయటానికి మా అన్నయ్య శివాజీ, మిగిలిన బిగ్‌బాస్ హౌస్‌మేట్స్ రావడం చాలా సంతోషంగా ఉంది. పేరుకే చిన్న సినిమాగా అనిపిస్తుందిగానీ, ఇది పక్కా కమర్షియల్ అంశాలతోకూడిన బడ్జెట్ మూవీ. అన్ని వర్గాల ప్రేక్షకులకు కావాల్సిన అంశాలు అన్నీ ఇందులో ఉన్నాయి. తప్పకుండా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది అన్నారు.

# కొత్త రంగుల ప్రపంచం ప్రీ రిలీజ్

కొత్త రంగుల ప్రపంచం ప్రీ రిలీజ్ 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్ డైరెక్షన్‌లో వస్తున్న సినిమా కొత్త రంగులు ప్రపంచం. క్రాంతి, శ్రీలు హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతున్న ఈ సినిమా ఈనెల 20న బ్రహ్మాండంగా విడుదల అవుతుంది. గతంలో రిలీజ్ అయిన టీజర్ సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్




వచ్చింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారిచే రిలీజ్ అయిన ట్రైలర్‌కి చాలా మంచి స్పందన లభించింది. ఈ మూవీకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. డైరెక్టర్ పృథ్వీరాజ్‌గారు మాట్లాడుతూ నన్ను ఇన్నాళ్లు ఆర్టిస్ట్ గా ఎంతో ఆదరించారు ఈ సినిమాతో దర్శకుడిగా మీ ముందుకు వస్తున్నాను. కొత్త రంగుల ప్రపంచం అంటే ముందే చెప్పా కొత్త వాళ్ళు కంప్లీట్‌గా కొత్త హీరో కొత్త హీరోయిన్ కొత్త డైరెక్టర్ ఇలా అందరం కలిపి ఒక మంచి ప్రోడక్ట్ తో మీ ముందుకు రాబోతున్నాము. ఖచ్చితంగా ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నాను. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ నాకు చాలా సపోర్ట్ ఇచ్చి కష్టపడి పని చేశారు. నాకు ఎంత సపోర్ట్ ఇచ్చినా నా టీం కి ఆర్టిస్టులకి కృఎతజ్ఞతలు. ఎంతో బిజీ షెడ్యూల్ ఉన్నా కూడా అడిగిన వెంటనే మా ట్రైలర్ లాంచ్ చేశారు పవన్ కళ్యాణ్‌గారు. ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ గారికి కృఎతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈనెల 20న సినిమా మీ ముందుకు తీసుకురాబోతున్నాము. ప్రేక్షకుల ఆదరణ ఆశీస్సులు ఎప్పుడూ మాపై ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

# సైంధవ్ వెంకటేష్ 75వ చిత్రానికి తగ్గట్టుగా వుంటుంది

విక్టరీ వెంకటేష్ 75 మైల్ స్టోన్, మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ సైంధవ్. వెరీ ట్యాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల వస్తోంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ శైలేష్ కొలను విలేకర్ల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. హిట్ 2 విడుదలైన తరువాత నిర్మాత వెంకట్ వెంకటేష్ ని కలవమని చెప్పారు. వెంకటేష్ గారిని కలిశాను. సినిమా బాగా తీశానని అభినందించారు. మొదట కలిసినప్పుడు అసలు సినిమా గురించి మాట్లాడలేదు. జనరల్ లైఫ్ గురించి సరదాగా మాట్లాడుకునే వాళ్ళం. రెండు మూడు మీటింగ్స్‌లో మా మధ్య మంచి బాండ్ ఏర్పడింది. తర్వాత కలసి ఒక సినిమా చేస్తే బాగుంటుంది కదా అని ఇద్దరికీ అనిపించింది. అప్పుడు నా దగ్గర వున్న కథల్లో సైంధవ్ ఐడియా చెప్పాను. ఆయనకి చాలా నచ్చింది. ఇది నా 75వ సినిమా అనిపిస్తోంది అని చెప్పారు. తరువాత ఐడియాని డెవలప్ చేసి పూర్తి స్థాయి స్క్రిప్ట్‌గా చెప్పాను. కథ మొత్తం విని ఓ హాగ్ ఇచ్చి.. ఇది చేస్తున్నాం అన్నారు. ఆయన అనుభవాన్ని, ఫీడ్ బ్యాక్ ని జోడించి స్క్రిప్ట్ ని ఇంకా బెటర్ చేసిన తర్వాత షూటింగ్ మొదలుపెట్టాం. నేను ఎప్పుడూ ఒత్తిడి తీసుకొను. నిజాయితీగా సినిమాలు తీసుకుంటూ వెళ్ళడమే పైనే నా ద్రుష్టి వుంటుంది. జయాపజయాలు గురించి కాకుండా జర్నీని ఆస్వాదించే తత్వం నాది. ఒక ప్రాసెస్ ఫాలో అవుతూ నిజాయితీగా సినిమా తీస్తే ఖచ్చితంగా సినిమా విజయం సాధిస్తుందని నమ్ముతాను. సైంధవ్ కూడా అదే అభిరుచితో చేశాను. మొదట లేదు. గత వారం రోజులుగా వుంది. ఈవెంట్స్‌లో వెంకటేష్ గారి ఏవీలు చూస్తున్నవుడు ఇంత అద్భుతమైన జర్నీ వున్న హీరోతో సినిమా చేశామా? అనే టెన్షన్ వస్తుంది. నిజానికి ఈ ఒత్తిడి వెంకటేష్ గారు మా వరకూ తీసుకురాలేదు. అంత చక్కగా మాతో కలిసిపోయారు. సినిమాపై చాలా నమ్మకంగా వున్నాం. వెంకటేష్ గారి 75వ చిత్రం ఎలా ఉండాలో ఆలా చేశాం. ఫ్యాన్స్, ఆడియన్స్ కి నచ్చేలా చిత్రాన్ని తీర్చిదిద్దాం.

ఇప్పటివరకూ నేను ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ చేశాను. ఇంత ఎమోషనల్ డెప్త్ వున్న కథ చేయడం ఇదే మొదటిసారి. వెంకటేష్ గారు ఎమోషనల్ సీన్స్ లో చాలా అద్భుతమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎమోషనల్ సీన్స్ డీల్ చేయడంలో ఆయన ఇచ్చిన సలహాలు చాలా ఉపయోగపడ్డాయి. ఈ కథ దాదావు డెబ్బై శాతం నైట్ జరుగుతుంది. వెంకటేష్‌గారికి ఇది ముందే చెప్పాను. మొదట.. వెంకటేష్ గారు, పాప, శ్రద్దా శ్రీనాథ్ పాత్రలు ఆసక్తికరంగా పరిచయమౌతూ కథ చాలా హాయిగా మొదలౌతుంది. పదిహేను నిమిషాల తర్వాత ప్రేక్షకులు తల తిప్పుకోలేరు. అంత ఉత్కంఠభరితంగా సాగుతుంది.




# నా సామిరంగలో నా పాత్రని అందరూ ఇష్టపడతారు...

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ. ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నా సామిరంగ సంక్రాంతి కానుకగా జనవరి14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్



విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ ఆషిక రంగనాథ్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. చాలా సర్ ప్రైజ్ అయ్యాను. నాలాంటి న్యూ కమ్మర్ కి నాగార్జున గారు లాంటి బిగ్ స్టార్‌తో నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఇందులో వరాలు అనే పాత్రలో కనిపిస్తాను. నా పాత్రకు చాలా మంచి ప్రాధాన్యత వుంది. రెండు వేరియేషన్స్ లో నా పాత్ర కనిపిస్తుంది. పాత్రపై చాలా నమ్మకంగా వున్నాను. తప్పకుండా వరాలు పాత్ర అందరినీ అలరిస్తుందనే నమ్మకం వుంది. వరాలు చాలా స్వతంత్ర భావాలు కలిగిన అమ్మాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో కథానాయికల పాత్రలు కొంచెం సున్నితంగా వుంటాయి. కానీ వరాలు పాత్ర మాత్రం రెబల్. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయి అంటే ఇలా వుండాలనే భావన కలిగించే పాత్ర ఇది. అలాంటి పాత్ర చేయడం చాలా ఎక్సయిటింగా అనిపించింది. నా సామిరంగ తెలుగుదనం ఉట్టిపడే పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్. తప్పకుండా అందరినీ అలరిస్తుంది. నాగార్జునతో వర్క్ చేయడం అద్భుతమైన అనుభూతి. నాగార్జున ఛార్మింగ్, అమేజింగ్ పెర్ఫార్మర్. అలాంటి పెద్ద స్టార్ తో పని చేయడం నిజంగా నా అదృష్టం. నాగార్జున చాలా స్వీట్ పర్సన్. అంత పెద్ద స్టార్ వున్న ఈ చిత్రంలో వరాలు లాంటి అద్భుతమైన పాత్ర దక్కడం చాలా లక్కీగా ఫీలౌతున్నాను. నాగార్జున గారు రొమాంటిక్ హీరో. ఈ చిత్రంలో కూడా కథకు అనుగుణంగా మా పాత్రల మధ్య మంచి రొమాంటిక్ సీన్స్ వున్నాయి. అలాగే ఇందులో అల్లరి నరేష్ గారు, రాజ్ తరుణ్ పాత్రలకు కూడా ప్రత్యేకమైన రొమాంటిక్ స్టోరీస్ వున్నాయి. పాత్రలన్నీ చాలా అందంగా తీర్చిదిద్దారు. ఇందులో నరేష్, రాజ్ తరుణ్ తో చాలా మంచి కాంబినేషన్ సీన్స్ వున్నాయి.

# ఫిబ్రవరి9న లాల్ సలామ్

సూపర్ స్టార్ రజినీకాంత్ కీలక పాత్రలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్ర ధారులుగా నటించిన చిత్రం లాల్ సలామ్. భారీ చిత్రాలతో పాటు డిఫరెంట్ చిత్రాలను రూపొందిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాను ఫిబ్రవరి 9న తెలుగు, తమిళ, హిం దీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. విడుదల తేదీని ప్రకటిస్తూ చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పోస్టర్ను విడుదల చేసింది. జైలర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రజినీకాంత్ నటిస్తోన్న సినిమా కావటంతో లాల్ సలామ్‌పై మంచి బజ్ క్రియేట్ అయ్యింది. అదీ కాకుండా ఆయన బాషా చిత్రం తర్వాత ముంబై బ్యాక్ డ్రాప్లో చేసిన సినిమా ఇది.



# హన్సిక హీరోయిన్‌గా 105 మినిట్స్ నుంచి లిరికల్

హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో రుద్రన్ష్ సెల్యులాయిడ్స్ మరియు మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంగా బొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా 105 మినిట్స్. గతంలో విడుదలైన మోషన్ పోస్టర్ ఆకట్టుకోగా ఈ సినిమాకి సంబం ధించిన ఫస్ట్ లిరికల్ సాంగ్ విడుదలైంది. మునుపెన్నడు లేని విధంగా మొట్టమొ దటిసారిగా సింగిల్ షాట్, సింగిల్ క్యారెక్టర్ మూవీ గా ఈ సినిమా మన ముందుకు వస్తోంది. ఇప్పుడు రిలీజ్ అయిన లిరికల్ సాంగ్ సినిమా పైన ఇంకా ఆసక్తిని పెంచు తోంది. ఈ లిరికల్ సాంగ్ ని మొత్తం ఇంగ్లీష్ లిరిక్స్‌తో ఒక డిఫరెంట్ ఫీల్‌తో మన ముందుకు తీసుకొచ్చారు. సాంగ్ లో హన్సిక లుక్స్ చాలా కొత్తగా ఉన్నాయి. నువ్వు నా కలవి, నా కోరిక వి, నువ్వు నాకు ఎవరు, ఏమవుతావు, నేను ఇక్కడ లేను, అక్కడ లేను మొత్తం అంతా నేనే అంటూ ఒక డిఫరెంట్ లిరిక్స్ తో ఈ పాట కచ్చితంగా శ్రోతలను అందిస్తుంది. మోషన్ పోస్టర్ అండ్ లిరికల్ సాంగ్ సినిమా పైన ఆసక్తిని ఇంకా పెంచేస్తున్నాయి. కాగా ఈ సినిమాకి సంబంధించి టీజర్, ట్రైలర్ మరియు రిలీజ్ ఈవెంట్‌ని మేకర్స్ గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాని జనవరి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.



# శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ పెద్ద విజయం సాధిస్తుంది

ప్రముఖ హాస్య నటుడు వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో రైటర్ మోహన్ దర్శకత్వంలో ఓ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ రూపొందుతోంది. శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్ పై లాస్య రెడ్డి సమర్పణలో వెన్నపూస రమణ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' అనే ఆసక్తికరమైన టైటిల్ ని పెట్టారు. ప్రముఖ



నిర్మాత దిల్ రాజు ముఖ్య అతిథిగా హాజరైన ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ..ఈ వేడుకకు రావడం చాలా అనందంగా వుంది. శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' టైటిల్ చాలా ఆసక్తికరంగా వుంది. 24 మంది డైరెక్టర్స్‌తో ఒక టైటిల్ ని లాంచ్ చేయడం చాలా అరుదు. సినిమాలో సరికొత్త వైబ్ కనిపిస్తోంది. మంచి వినోదం వుంటుందని నమ్మకం కలుగుతోంది. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శకుడు రైటర్ మోహన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా 24 మంది దర్శకులకు కృఎతజ్ఞతలు. ఈ వేడుకు విచ్చేసి మమల్ని బ్లెస్ చేసిన దిల్ రాజు గారికి ధన్యవాదాలు. ఇందులో వెన్నల కిశోర్‌గారు షెర్లాక్ హోమ్స్ ప్రధాన పాత్ర పోషించారు. షెర్లాక్ హోమ్స్‌లో మూడు పాత్రలు వున్నాయి. షెర్ అంటే శర్మిలమ్మ (అమ్మ).. లోక్ అంటే లోకనాథం(నాన్న) హోం అంటే ఓం ప్రకాష్. రూరల్, 91 రెట బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా చేశాం. ఫన్నీగా థ్రిల్లింగా వుంటుంది. నిర్మాత రమణ రెడ్డిగారి ధన్యవాదాలు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ రామ్ బాల ఎంతగానో సపోర్ట్ చేశారు. వెన్నెల కిశోర్ గారు చాలా వోన్ చేసుకొని ఈ పాత్ర చేశారు.

# బూటుకట్ బాల్‌రాజు పాట విడుదల

బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్ లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిల్మ్స్ కథ వేరుంటాది బ్యానర్స్ పై ఎం.డీ పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోష నల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో అందించిన ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమా పై క్యూరియాసిటీ పెం చింది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి చిన్ని చిన్ని అనే పాట ని విడుదల చేశారు. హీరో హీరోయిన్ చైల్డ్ వుడ్ స్వీట్ మెమరిస్ ని గుర్తు చేస్తూ సాగిన పాటని లవ్లీ మెలోడీగా స్వరపరిచారు. సాయి వేద వాగ్దేవి తన మెస్మరైజ్ వాయిస్ అందంగా అలపించిన ఈ పాటకు రంజిత్ కుమార్ రికీ రాసిన సాహిత్యం మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. ప్రముఖ సాంకే తిక నిపు ణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు.



# తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి మరోసారి ఇస్తున్న వివరణ

తెలుగు చలనచిత్ర పరిశ్రమ

సంక్రాంతి బరిలో ఉన్న సినిమాలు థియేటర్ల వివాదాల పైన తెలుగు చిత్రాలకి సంబంధించి మా మూడు సంస్థలు 15 రోజుల క్రితం ఒక మీటింగ్ పెట్టి సంక్రాంతి బరిలో ఉన్న ఐదుగురు ప్రొడ్యూసర్లను పిలిచి గ్రౌండ్ రియాలిటీ వివరించి సహకరించమని కోరడం జరిగింది. సంక్రాంతి బరిలో ప్రతి ఏటా సినిమాల పోటీ ఉంటుంది. అదేవిధంగా ఈ ఏడాది కూడా ఐదు సినిమాలు పోటీకి సిద్ధమయ్యాయి. హనుమాన్, ఈగల్, సైంధవ్, గుంటూరు కారం మరియు నా సామి రంగ. ఛాంబర్ వినతిని మన్నించి సంక్రాంతి బరి నుంచి ఈగల్ సినిమా శ్రీ టీ. విశ్వ ప్రసాద్ గారు, వివేక్ గారు, కథానాయకులు శ్రీ రవి తేజ గారు సహకరించి ఫిబ్రవరి 9కి మార్చడం జరిగింది. ఒక మాస్ హీరో డేట్ ఫిక్స్ చేసి మళ్ళీ వెనక్కి తగ్గడం అనేది ఆషామాషీ విషయం కాదు. ఈ రోజుల్లో వ్యాపార పరంగా కూడా అంత సులువైన విషయం కాదు. అలా ఒక మాస్ హీరో ఇండస్ట్రీ బాగు కోసం ముందుకు వచ్చి సినిమా రిలీజ్ డేట్ మార్చుకోవడం తద్వారా మిగతా మిగతా నలుగురికి సహకరించడం ఇండస్ట్రీకి ఆహ్వానించదగ్గ శుభపరిణామం. అదేవిధంగా సంక్రాంతి బరిలో హీరో శ్రీ రజనీకాంత్ గారు, శ్రీ ధనుష్ గారు సహకరించి వాయిదా వేయడం జరిగింది. శ్రీ శివ కార్తికేయన్ తమిళ్ సినిమా కూడ రిలీజ్ కి ఉండగా ఆ ప్రొడ్యూసర్స్ తో మాట్లాడి సినిమాని 19కి వాయిదా వేయించడం జరిగింది. సంక్రాంతి అంటే ఒక మంచి పోటీ సినిమాల మధ్య హెల్తీ వాతావరణంలో ఉంటుంది. తెలుగు సినిమాకి సంబంధించి మా మూడు సంస్థలు కలిపి ఏ హీరోకి ప్రొడ్యూసర్ కి దర్శకుడుకి ఇబ్బంది కలగకుండా నిర్ణయాలు తీసుకుంటూ ముందుండి నడిపిస్తున్నాం. కానీ కొన్ని సోషల్ మీడియా వెబ్సైట్స్ మరియు ఇతర మీడియా కావాలనే సంక్రాంతి టైంలో వాళ్ల రేటింగ్లు, టిఆర్పిల కోసం ఇష్టమైన రాతలు, ఆర్టికల్స్ రాస్తూ సినీ ఇండస్ట్రీలో ఫ్యాన్స్ మధ్య హీరోల మధ్య ప్రొడ్యూసర్ల మధ్య దర్శకుల మధ్య ఇబ్బందికర వాతావరణాన్ని సృఎష్టిస్తున్నారు. అలా ఇబ్బందికర వ్యాఖ్యలు చేసే వెబ్సైట్స్, సోషల్ మీడియా, మరి ఏ మీడియా అయినను ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసే వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాము. సోషల్ మీడియా, వెబ్సైట్స్ మరియు ఇతర మీడియా ఏదైనా ఆర్టికల్స్ రాసే ముందు మా మూడు ఆర్గనైజేషన్స్ ని సంప్రదించి నిజాన్ని తెలుసుకుని వార్తలని ప్రచురించాల్సిందిగా తెలియజేయడమైనది.

# పోరాటాల చిత్రీకరణలో పోలీస్ వారి హెచ్చరిక

దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్నపోలీస్ వారి హెచ్చరిక చిత్రం ప్రస్తుతం పోరాట సన్నివేశాల చిత్రీకరణ జరుపుకుంటుంది. పాన్ ఇండియా నటుడు రవి కాలె, అజయ్ ఘోష్, సంజయ్ నాయర్, అఖిల్



సన్నీ లతో పాటు హీరో హీరోయిన్‌ల బృందం పై టాలీవుడ్ స్టూడియో, చిత్రమందిర్ స్టూడియో, చందానగర్, బీరంగూడా, ఘణ పూర్, షామీర్ పేట లలో భారీగా వేసిన సెట్స్‌లో ప్రముఖ ఫైట్ మాస్టర్ సింధూరం సతీష్ నేతృత్వంలో ఫైట్ సన్నివేశాలను చిత్రీకరించామని. అక్టోబర్ 3న ప్రారంభమైన సినిమా చిత్రీకరణను సింగిల్ షెడ్యూల్‌లో పూర్తి చేస్తున్నామని, ఇప్పటివరకు జరిగిన షూటింగ్‌లో 80 శాతం టాకీ పార్ట్‌తో పాటు ఫైట్స్ సన్నివేశాల చిత్రీకరణను పూర్తి చేశామని, జనవరి నెలాఖరు నాటికి మిగతా సన్నివేశాలతో పాటు పాటల చిత్రీకరణను కూడా పూర్తి చేసి షూటింగ్ కార్యక్రమాన్ని ముగిస్తామని బాబ్జీ పేర్కొన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044